ఎ. సి. సి. సిమెంటు
సప్లయి చేయుటకు సిద్ధముగా ఉన్నాము.
స్టాకిస్టు:
బొమ్మిశెటి అండ్ సన్స్ కంపెనీ
వత్తివారిబజారు — ఒంగోలు, ఫోన్ : 630

VISALAANDHRA Phone No. 75301 ఉదయం ★★★ Regd. No. H/VJ41

విశాలాంధ్ర

సంపుటి 26 సంచిక 131 | విజయవాడ 5—9—76 ఆదివారం | 8 పేజీలు 25 పైసలు

సిమ్స్ PECSO 72502
పెక్సో మిర్రర్ ఇండస్ట్రీస్
సన్‌గ్లాసెస్ అద్దాలు ఫ్లయింగ్ గ్లాస్
బస్టాండ్ ఎదుట - బందరు రోడ్ - విజయవాడ-2.

సంక్షిప్తవార్తలు

బ్రెజ్నేవ్‌కు శ్రీమతి గాంధీ బహుమతి

మాస్కో, సెప్టెంబరు 4

భారతదేశంలో ప్రత్యేకంగా తయారు చేయబడిన చేతిగడియారాన్ని ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ, సోవియట్ కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి లియోనిడ్ బ్రెజ్నేవ్‌కు వ్యక్తిగతబహుమతిగా పంపారు. ఈ గడియారాన్ని భారత విదేశాంగ మంత్రి శ్రీ వై. బి. చావన్ నిన్న సోవియట్ విదేశాంగ మంత్రి గ్రోమికోకు అంద జేశారు.

గడియారంలో పాటు ప్రధాని శ్రీమతి గాంధీ బ్రెజ్నేవ్‌కు పంపిన సందేశాన్ని కూడా శ్రీ చావన్ అందజేశారు.

బార్బడోస్ డెమొక్రటిక్ లేబర్ పార్టీ ఓటమి

బార్జిటౌన్ (గయానా): మొన్న జరిగిన సార్వత్రిక ఎన్నికలలో బార్బడోస్‌లో ప్రధాన మంత్రి ఎరల్ బారో నాయకత్వాన గల డెమొక్రాటిక్ లేబర్ పార్టీ ఓడిపోయట్లు ఇక్కడికి అందిన వార్తాద్వారా తెలుస్తున్నది. ఎరెస్ బారో గత 15 సంవత్సరాలుగా ప్రధానిగా వున్నారు. మొత్తం 24 మంది సభ్యులు గల అసెంబ్లీలో 17 స్థానాలను ప్రతిపక్ష పార్టీ అయిన బార్బడోస్ లేబర్ పార్టీ గెలుచుకున్నది. 1971 లో జరిగిన ఎన్నికలలో డెమొక్రటిక్ లేబర్ పార్టీ 18 స్థానాలు గెలుచుకున్నది.

అంతర్జాతీయ పుస్తక ప్రదర్శన

కేంద్ర మంత్రి వెల్లడి

విశాఖపట్నం, సెప్టెంబరు 3

దేశంలో ఎరువుల విక్రయం బాగా పెరిగిందంచేత ఈ సంవత్సరం ఏ మాత్రం ఎరువులను దిగుమతి చేసుకోనేది లేదని కేంద్ర రసాయనాలు, ఎరువులశాఖ డిప్యూటీ మంత్రి శ్రీ వి. వి. మాక్షీ తెలియజేశారు.

ప్రస్తుత సంవత్సరంలో దేశంలో నైట్రోజెనస్, ఫాస్ఫటిక్ ఎరువులు రెండు 13.5 లక్షల టన్నులు ఉత్పత్తి కాగలవని సమాచార విలేకరికి తెలియజేశారు.

కేంద్ర వ్యవసాయ మంత్రి ఈ సంవత్సరం 28 లక్షల టన్నుల ఎరువులు అవసరముంటాయని తెలిపినప్పటికీ, ఎరువుల విక్రయం ఎక్కువగా వుండటంచేత ఎలాంటి దిగుమతులు లేకుండా అవ్యయాన్ని భర్తీచేయవచ్చునని ఆయన తెలిపారు.

హోదీ కమిటీ సిఫార్సులపై వచ్చేనెలలో నిర్ణయం

కేంద్ర రసాయనాలశాఖ డిప్యూటీమంత్రి శ్రీ మారిపి వెల్లడి

విశాఖపట్నం, సెప్టెంబరు 4

వచ్చే నెలలో కేంద్ర ప్రభుత్వం హోదీ కమిటీ సిఫార్సులపై తుది నిర్ణయం తీసుకొంటుందని కేంద్ర రసాయనాలు, ఎరువులశాఖ డిప్యూటిమంత్రి శ్రీ సి. పి. మాకపిన్ను తెలియజేశారు.

కోరాపుట్ పెట్రోకెమికల్స్ ఇక్కడ జరిగిన సందర్శనంలో సమాచార విలేకరితో మాట్లాడుతూ ఆ సిఫార్సుల పరిశీలన ప్రస్తుతం తుది దశలో వుందని వచ్చే పార్లమెంటు సమావేశం జరిగేలోపల తుది నిర్ణయం తీసుకోవచ్చునని అన్నారు.

ఆ నివేదికపై తుది నిర్ణయం తీసుకొనకపోయే ముందుగానే కొన్ని సిఫార్సులను ప్రభుత్వం ఇప్పటికే అమలు జరిపిందని ఆయన తెలిపారు.

అయితే హోదీకమిటీ సూచించినవిధంగా ఒక మండలసంస్థ ఏర్పాటుకు ప్రభుత్వం అనుకూలంగా లేదని ఆయన మాటమాత్రప్రాయంగా తెలిపారు.

దేశంలోని మండల పరిశ్రమకు సంబంధించి ఇంచుమించు హోదీకమిటీ సూచించిన వద్దతిలోనే లైసెన్సులు, కంట్రోలు వ్యవహారాలు చూచేందుకు ఏకో ఒక యంత్రాంగం ఏర్పాటు గావచ్చు.

ప్రభుత్వరంగంలోని మండల పరిశ్రమ కీలకమైన పాత్ర నిర్వహించేటట్లు చూడటం, దేశంలోని ప్రయివేటు రంగంలోని మండల పరిశ్రమ విషయంలో ఎక్కువ శ్రద్ధచూపడం ఇకముందు జరుగుతుందని ఆయన అన్నారు.

దేశంలోని మండల పరిశ్రమ ప్రస్తుతం రు. 450 కోట్ల విలువైన మండలను ఉత్పత్తి చేస్తున్నదనీ, ఈ ప్రణాళికాంతానికి దానిని రు. 600 కోట్లకు పెంచడం జరుగుతుందని అన్నారు.

ఈ సంవత్సరం అక్టోబరులో భారత మండల పరిశ్రమ కంపెనీ (బి. డి. ఎ. ఎల్.) రు. 2 లక్షల వ్యయంతో బీహార్‌లోని కోటివద్ద కర్మాగారం ఏర్పాటు చేయుటకు ప్రభుత్వం అనుమతి ఇచ్చిందని తెలిపారు.

రు. 5 కోట్ల పెట్టుబడితో గార్గాన్‌లో మండల హార్డ్‌వేర్స్, సిరప్స్, విటమిన్ నిల్వలు ఉత్పత్తిచేసే కర్మాగారం నెలకొల్పుటకు బి. డి. ఎ. ఎల్. కు ప్రణాళికా సంఘం అనుమతి అభిలషించిందని తెలియజేశారు.

దీనికితోడు హైదరాబాదులోని మరొక బి. డి. ఎ. ఎల్. కర్మాగారం విస్తరణ కార్యక్రమానికి ఆర్థిక సదుపాయం కలగచేయబడిందని కూడా ఆయన తెలిపారు.

వాల్తేరు - కిరండల్ మధ్య రైలు సర్వీస్ ప్రారంభం

విశాఖపట్నం, సెప్టెంబరు 4

వాల్తేరు-కిరండల్ మధ్య ఈ నెల ఒకటో తేదీన మొదటి ప్యాసింజరు రైలు నడపడం ప్రారంభమయ్యింది. ఈ రెండు స్టేషన్ల మధ్య దూరం 471 కిలోమీటర్లు.

విశాఖపట్నంనుండి బయలుదేరిన మొదటి ప్యాసింజరు రైలుకు అగ్నేయ రైల్వే డివిజనల్ మేనేజరు పి. డి. బాహ ప్రారంభోత్సవం జరిపారు.

ఈ లైనుపై రైళ్ళ రాకపోకలు ప్రారంభం కావడంతో ఆదివాసీ ప్రజలు తమ ప్రాంతం తాతీయ జీవన ప్రవాహంలో అంతర్భాగమయ్యారు. ఈ రైళ్ళ రాకపోకలవల్ల వివిధ వస్తువుల సత్వర సరఫరాకు కూడా అవకాశం ఏర్పడుతుంది.

విశాఖపట్నంనుండి ప్యాసింజర్ రైలు ఉదయం 8 గంటలకు బయలుదేరి మధ్యాహ్నం ఉదయం 5.30 గంటలకు కిరండల్‌కు చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో కిరండల్‌నుండి ఉదయం 8 గంటలకు బయలుదేరి మధ్యాహ్నం ఉదయం 8.40 గంటలకు ఆ రైలు విశాఖపట్నం చేరుకొంటుంది.

రాష్ట్రాల అధికారాలను కుదించడం రాజ్యాంగ సవరణల లక్ష్యంకాదు

మద్రాసులో శ్రీ స్వరణ్‌సింగ్ స్పష్టీకరణ

మద్రాసు, సెప్టెంబరు 4

రాష్ట్రాల అధికారాలను కుదించటానికి ప్రస్తుతం రాజ్యాంగ సవరణలు పుద్దేశించబడలేదని రాజ్యాంగ సవరణలపై కాంగ్రెసుపార్టీ ఏర్పాటు చేసిన కమిటీ అధ్యక్షులు శ్రీ స్వరణ్‌సింగ్ నేడిక్కడ స్పష్టం చేశారు.

లోక్‌సభ ముందుంచిన రాజ్యాంగ సవరణలపై జాతీయ స్థాయిలో తర్కం ప్రారంభించే విమిత్తము యిక్కడికి వచ్చిన శ్రీ స్వరణ్‌సింగ్ విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రాలకు ప్రస్తుతం వున్న అధికారాలను కేంద్రం చేపట్టాలన్న ఉద్దేశ్యం లేదనిఅన్నారు.

రాజ్యాంగ మౌలిక స్వరూపానికి సంబంధించి ఫెడరల్ వ్యవస్థను కొనసాగించడం జరుగుతుందని అన్నారు. ఫెడరల్ భావానికి సంబంధించి రాజ్యాంగ విద్యేతలు ఎలాంటి మొండి సిద్ధాంతాన్ని అనుసరించలేదన్న విషయాన్ని గుర్తించాలని అన్నారు. కేంద్రం, రాష్ట్రాలు, ఉమ్మడి జాబితాలను కొనసాగించడం జరుగుతుందని చెప్పారు.

విద్యను ఉమ్మడి జాబితాలో చేర్చాలన్న ప్రతిపాదనను ప్రస్తావిస్తూ, రాష్ట్రాల విద్యాశాఖల వ్యవహారాలలో జోక్యం చేసుకోవాలని గాని, లేదా స్వాధీనం చేసుకోవాలని గాదని ఉద్దేశ్యం కాదని అన్నారు. అలాగే స్వయంగా కేంద్ర మే విద్యాసంస్థలను నిర్వహించాలన్న వుద్దేశ్యంకూడా లేదన్నారు. వెనుకబడిన రాష్ట్రాలకు సమం కలగకుండా తరిగి ప్రమాణాలు నెలకొనే విధంగా చూడటమే ప్రధాన లక్ష్యమని చెప్పారు.

దేశ ఐక్యతను, సమగ్రతను కాపాడే విషయంలో విద్యకు ఎంతో ప్రాధాన్యత వుందని, తమలాంటి దృష్టిలో వుంచుకొని విద్యను ఉమ్మడి జాబితాలో చేర్చాలన్న ప్రతిపాదన చేయబడిందని అన్నారు.

రాజ్యాంగ సవరణలద్వారా రాష్ట్రపతికి దక్కబోతున్న ప్రత్యేక అధికారాలను ప్రస్తావిస్తూ ఇవి పరిస్థితులవరకు మాత్రమే పరిమితమైన శాశ్వతిక స్వభావం కలవని అన్నారు. నూతన విధానంవల్ల తమ ఎత్తే చిక్కులను ఎదుర్కొనేందుకు వీలుగా ఈ అధికారాలు కల్పించబడ్డాయని అన్నారు. ఇటువంటి స్వభావంగల మార్పులు చేస్తున్నప్పుడు, జాబితా పద్ధతిగా అమలుచేయటానికి ఎవరికోఒకరికి బాధ్యతఅప్పగించటం సహజమని ఆయన అన్నారు.

న్యాయ సాధనాల విచారణాధికారాన్ని పూర్తిగా తొలగించలేదనివిపిస్తారు. రాజ్యాంగానికి, ప్రాథమిక హక్కులకు భంగం చేస్తే అధికారం, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేసిన చట్టాల రాజ్యాంగ చెల్లుబడిని నిర్ణయించే అధికారం ఇప్పటికి న్యాయస్థానాలకు వుందని చెప్పారు.

పెరుగుతున్న గోదావరి నీటిమట్టం

భద్రాచలం, సెప్టెంబర్ 4

ఇప్పటికే ఉప్పొంగుగా వరదతో నిండి వున్న గోదావరి వరద గంటకు ఒక అంగుళం చొప్పున యింకా పెరుగుతూ వుంది. ఈ రోజు ఉదయం 6 గంటలకు 58.8 అడుగుల నీటిమట్టం వుంది. ఇది ప్రమాద స్థాయికి మించి ఒక అడుగు ఎక్కువ.

అయితే నదికి ఎగువ భాగాన 8 మైళ్ళ దూరాన గల పెరేడువద్ద వరద తక్కువగా వున్నట్లు తెలుస్తుంది.

అమ్మంజిల్లా మేజిస్ట్రేట్ శ్రీ సి. వి. ఆర్. కె ప్రసాద్, పోలీసు సూపరింటెండెంట్ శ్రీ సుదర్శనరావు నేడు ప్రత్యేక మోటారు లాంచీలో కూనవరంవెళ్ళి పరిహార కార్యక్రమాలు, మునిగిపోయిన గ్రామాలకు ఆహారం సరఫరా చేయడాన్ని పర్యవేక్షిస్తున్నారు. కూనవరం గ్రామం పాక్షికంగా నీట మునిగి వున్నట్లు తెలియవచ్చింది.

ధవళేశ్వరం వద్ద

ధవళేశ్వరం వద్ద నేటి మధ్యాహ్నం ఒంటి గంటకు గోదావరి నీటి మట్టం 14.6 అడుగులు వుంది. గోదావరి వంతెన వద్ద 61 అడుగులు వుంది.

బి. ఎల్. డి తో పీతాంబరదాస్ తెగతెంపులు

న్యూఢిల్లీ, సెప్టెంబరు

భారతీయ లోక్‌దళ్‌తో తనకున్న సంబంధాలను తెగతెంపులు చేసుకొన్నట్లు మాజీ పార్లమెంటు సభ్యులు శ్రీ పీతాంబరదాస్ నేడిక్కడ ప్రకటించారు.

భారతీయ లోక్‌దళ్ జాతీయ ప్రధానకార్యాలయంకార్య నిర్వాహక కార్యదర్శిగా ఆయన నేడు చేస్తున్నారు.

భారత్‌లో మార్పులను సూచిసున్న రాజ్యాంగ సవరణలు

ప్రావ్దా పరిశీలన

మాస్కో, సెప్టెంబరు 3

లోక్‌సభలో బుధవారం ప్రతిపాదించిన రాజ్యాంగ సవరణలను సోవియట్ కమ్యూనిస్టుపార్టీ పత్రిక ప్రావ్దా నిన్న పొడుగాంగా పరిశీలించింది.

భారత రాజకీయార్థిక సామాజిక జీవనంలో వచ్చిన మార్పులను ఈ సవరణలు ప్రతిబింబిస్తున్నాయని ఢిల్లీనిలేకరిపేర్కొన్న కథనాన్ని ఆ పత్రిక ప్రచురించింది. తద్వారా పట్టణ పౌరుల బాధ్యత పెంచడం, దేశప్రయోజనాల రక్షణ, జాతీయ ప్రయోజనాలకు నిన్నంగా ప్రజాతంత్ర వ్యవస్థను దుర్వినియోగాన్ని భవిష్యత్‌లో నిరోధించడం వీటి లక్ష్యమని తెలిపింది.

"దేశ జీవనంలో కేంద్ర ప్రభుత్వం, పార్లమెంటు, రాష్ట్రాల లెజిస్లేటివ్ అసెంబ్లీ పాత్ర పెంచి, న్యాయ సంస్థల నని తీరును స్వతంత్రంగా క్రమబద్ధం చేసేందుకు అనేక సవరణలు ఉద్దేశించబడ్డాయి" అని తెలిపింది.

భారత రాజ్యాంగం ఉల్లంఘనలో "సర్వసత్తాక సోషలిస్టు, సెక్యులర్ ప్రజాతంత్రరిపబ్లిక్" అని చేర్చే విషయాన్నికూడా ప్రావ్దా గుర్తించింది.

వైకింగ్ ప్రయోగాల్లో భారతీయులపాత్ర

న్యూఢిల్లీ, సెప్టెంబరు 4

అమెరికా ప్రయోగించిన వైకింగ్ అంతరిక్ష నౌకలు నిర్దేశించిన మార్గంలో అచ్చంగా ప్రయాణం చేయటానికి రూపొందించిన అత్యంత ప్రధానమైన ప్రయోగాలలో పాల్గొన్న ముగ్గురు భారతీయులో ఢిల్లీ ఐ. ఐ. టి. లో పట్టా పొందిన విద్యార్థికూడా వున్నారని అమెరికా సమాచారశాఖ విడుదల చేసిన పత్రికా ప్రకటన తెలిపింది.

ఢిల్లీ ఐ. ఐ. టి లో మెకానికల్ ఇంజనీరింగ్‌లో పట్టభద్రుడైన డాక్టర్ నవీన్ జైన్ ఆప్టికల్ టెక్నిక్‌ల ద్వారా అంతరిక్ష నౌకలు వైకింగ్‌లను నడిపే ప్రధాన బాధ్యతను నిర్వహిస్తున్నారు. అంతరిక్ష ప్రయోగాలలో గతంలో ఇటువంటి పద్ధతిని వుపయోగించలేదు. ఆప్టికల్ పద్ధతిని రూపొందించటానికి డాక్టర్ నవీన్ జైన్ ఎంతో తోడ్పడ్డారు. 1971 లో ఈ పద్ధతిని ప్రత్యేకమంగా మారినరి అంతరిక్ష నౌకలో పరీక్షించారు.

ముంబయి పూర్ సాంకేతిక శిక్షణా సంస్థలో చదివిన డాక్టర్ నరేంద్ర ద్వివేది, ప్రేమకుమార్ లు కూడా వైకింగ్ అంతరిక్ష నౌకల ప్రయోగాలలో పాల్గొంటున్నారు. డాక్టర్ ద్వివేది అపోలో మారినర్ ప్రయోగాలలో కూడా పాల్గొన్నారు.

అంగారకునిపై వైకింగ్ - 2 అవతరణ

వసదెనా, సెప్టెంబరు 4

అమెరికా ప్రయోగించిన అంతరిక్షనౌక వైకింగ్-2 నిన్న అంగారక గ్రహంపై సురక్షితంగా దిగింది.

అయితే కమ్యూనికేషన్ల అంతరాయం వల్ల అంగారక గ్రహంపై దిగటానికి పంపించిన ఫోటోలను అది పంపలేక పోయింది

సహేతుకమైనస్థాయిలో నిత్యావసర వస్తువుల ధరల కొనసాగింపు

వాణిజ్య ప్రతినిధుల అంగీకారం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 4

వచ్చే పండుగల సీజన్‌లో నిత్యావసర వస్తువుల లభ్యమయ్యేందుకు, వాటి ధరలను స్థిరంగా వుంచేందుకు కేంద్ర పౌరసరఫరాల మంత్రిత్వశాఖ ఏర్పాటుచేసిన వాణిజ్య, పరిశ్రమల ఉన్నత స్థాయి సమావేశంలో పై నిర్ణయం తీసుకోబడింది.

స్వేచ్ఛా మార్కెట్‌లో చక్కెర చిల్లర ధర రు 4.98 మాత్రం వుంటుందని భారత చక్కెర మిల్లుల అసోసియేషన్ హామీ యిచ్చింది.

సమావేశానికి వివిధ మంత్రిత్వశాఖల ప్రతినిధులు, భారత ఆహారసంస్థ, భారత స్టేట్ ట్రేడింగ్ కార్పొరేషన్, ప్రముఖ జాతీయ స్థాయి వర్తకార సంఘాలు, భారత ఛాంబర్ ఆఫ్‌కామర్స్ పరిశ్రమల ఫెడరేషన్, భారత చక్కెర మిల్లుల అసోసియేషన్, భారత కాటన్ మిల్లుల అసోసియేషన్ ప్రతినిధులు, వనస్పతి వాణిజ్యం, టెక్స్‌టైల్స్ కమిషనర్‌లు హాజరయ్యారు.

సమావేశానికి అధ్యక్షత వహించిన కేంద్ర పౌరసరఫరాలు, సహకార మంత్రి శ్రీ సయ్యద్ మీర్‌ఖాసిం ప్రసంగిస్తూ ధరల స్థిరత్వాన్ని కాపాడేందుకు, నిత్యావసర వస్తువులు సులభంగా లభ్యమయ్యేటట్లు చూడడానికి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యతనిస్తుందని చెప్పారు.

ప్రభుత్వ ఆదేశాలనే వాణిజ్య పరిశ్రమలు పూర్తిగా భాగం వందకోవడంలేదనీ యిటీవల పెరిగిన ధరలు తెలియజేస్తున్నాయన్నారు.

అత్యవసర పరిస్థితి ప్రకటించిన అనంతరం ధరల విషయంలో ఒక పెద్ద విజయం సాధించామన్నారు.

అత్యవసర పరిస్థితి ప్రకటించడానికి కొద్దిరోజుల ముందు 1975 జూన్ 21 న ముగిసిన వారంలో లోకు ధరల సూచి 312.9 1976 మార్చి చివరి వారములో ఈ ధరల సూచి 283.1 కి తగ్గింది. మొత్తంమీద ధరలలో 9 శాతం తగ్గుదల కనిపించిందని శ్రీ మీర్‌ఖాసిం చెప్పారు.

ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ప్రారంభం నుండి ధరలు పెరుగుతున్నాయి. పెరుగుదల రేటు 8.9 శాతం వరకూ వుంది. ఈ పెరుగుదల ఎక్కువగా 13 వస్తువుల వల్ల కలిగింది.

ఏప్రిల్ నుండి పెరుగుతున్న లోకు ధరలు మే చివరి జులై 17 న ముగిసిన వారంలో మొదటిసారి తగ్గింది. అయితే తిరిగి ఆగస్టులో ధరలనూది పెరగడం ప్రారంభించిందని ఆయన చెప్పారు.

ఈసంవత్సరం ఎరువుల దిగుమతి వుండదు

కేంద్ర మంత్రి వెల్లడి

రాష్ట్ర అభివృద్ధి మహాసభలో విస్తృతంగా పాల్గొనండి

ప్రదేశ్ శాంతిసంఘ అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు శ్రీనివాస్‌రెడ్డి, శివాగేశ్వరరావులవిజ్ఞప్తి

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాదు, సెప్టెంబరు 4

20 సూత్రాల ఆర్థిక పథకం అమలును త్వరితం చేసి రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి సూచనలు రూపొందించడానికి వీలుగా నిర్వహిస్తున్న రాష్ట్రాభివృద్ధి మహాసభలో పార్టీలకతీతంగా లేకుండా, దేశభక్తియుత ప్రజాతంత్ర శక్తులన్నింటా వ్యక్తులంతా పాల్గొనవలసిందిగా ఆంధ్రప్రదేశ్ శాంతి సంఘీభావ సమితి అధ్యక్షులు, రెవిన్యూమంత్రి శ్రీ పి. నరసారెడ్డి నేడిక్కడ విజ్ఞప్తి చేశారు.

మేధావులు, విద్యార్థులు వుద్యోగులు, వివిధ రంగాలకు చెందిన ప్రముఖులతో సహా దాదాపు 2 వేల మంది ప్రతినిధులు ఈ నెల 11, 12 తేదీలలో ఇక్కడ జరుగుతున్న మహాసభకు హాజరు కానున్నట్లు శ్రీ నరసారెడ్డి పత్రికా విలేకరుల సమావేశంలో వెల్లడించారు.

ప్రభుత్వ వివిధ సంస్థలలోనే ఆర్థిక పథకాన్ని పూర్తిగా అమలు పర్చలేము ఈ కార్యక్రమంపై సమ్మతంగల వివిధ వర్గాల ప్రజల సహకారం ఇందుకు అవసరమని భావిస్తున్నట్లు ఆయన తెలియజేశారు.

20 అంశాల ఆర్థిక పథకం అమలులో జరుగుతున్న అడ్డంకులు, ఇతర అవరోధాలు దాటికి పరిష్కారమార్గాలను ఈ మహాసభలో చర్చిస్తారని మంత్రి వివరించారు.

ఇప్పటివరకు జరిగిన వివిధ జిల్లాల అభివృద్ధి మహాసభలను వివరిస్తూ మేధావులు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని అభివృద్ధికి సంబంధించిన పలు వుపయోగకరమైన విషయాలను, సూచనలను వెల్లడిస్తున్నట్లు చెప్పారు.

మహాసభను 12 వ తేదీన ముఖ్యమంత్రి ప్రారంభిస్తారు. 11 వ తేదీన కమిటీల సభ్యుల విభజన జరుగుతుందని శ్రీ నరసారెడ్డి తెలిపారు.

వ్యవసాయరంగం, పరిశ్రమలు, మానవ వనరుల అభివృద్ధి 20 అంశాల ఆర్థిక పథకంపై మహాసభలో చర్చలను సమర్పించడం జరుగుతుందని సమితి ప్రధాన కార్యదర్శి శ్రీ గూడవల్లి వాగేశ్వరరావు వెల్లడించారు.

రాష్ట్ర మహిళా విద్యామండలి పునర్వ్యవస్థీకరణ

హైదరాబాద్, సెప్టెంబరు 4

రాష్ట్ర మహిళా వారికల విద్యా మండలి కార్యనిర్వాహక అధ్యక్షురాలు శ్రీమతి జె. ఈశ్వరీబాయి అధ్యక్షురాలుగా ప్రభుత్వం పునర్వ్యవస్థీకరించింది.

ఈ కమిటీలో మరి 22 మంది సభ్యులు కాగా ప్రతినిధులు, మహిళా, బాలికల విద్యా రంగంలో ఆసక్తి కలిగిన విద్యావేత్తలు, ఎన్.ఆర్.ఐ.లు సభ్యులు వుంటారు.

(వి. వి.)

కేరళలో ప్రధాని పర్యటన

తిరువనంతపురం, సెప్టెంబరు 4

ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ సెప్టెంబరు 13న కేరళలో పర్యటిస్తారు.

బ్రద్ధలైన అగ్నిపర్వతం

మనీలా సెప్టెంబరు 4

మనీలా ప్రక్కన 980 అడుగుల ఎత్తుగల పినాటుబో అగ్నిపర్వతం దాదాపు అరు సంవత్సరాల అనంతరం నిన్న బద్దలైంది

లావాను (శిలాద్రవం) 500 అడుగుల ఎత్తువరకు ఎగజిమ్మింది. కాని ఏవిధమైన నష్టం జరుగలేదు.

కేరళలో 50 శాతం మిగులు భూమి స్వాధీనం

తిరువనంతపురం, సెప్టెంబరు 4

ఈ సంస్కరణల చట్టం క్రింద లభ్యమవుతుందని అంచనా వేసిన 0.6 లక్షల హెక్టార్ల మిగులు భూమిలో 50 శాతం భూమిని కేరళ ప్రభుత్వం ఇంతవరకు స్వాధీనం చేసుకున్నట్లు అధికార ప్రకటనలో పేర్కొన్నారు.

1980 నాటికి బీబీనగర్ - నడికూడి రైలు మార్గ నిర్మాణం పూర్తి

లోక్‌సభలో శ్రీ ఈశ్వరరెడ్డి ప్రశ్నకు సమాధానంగా మంత్రి వెల్లడి

న్యూఢిల్లీ, సెప్టెంబరు 4

ఆంధ్రప్రదేశ్‌లోని బీబీనగర్ - నడికూడి రైలుమార్గం నిర్మాణం ప్రాజెక్టు 1980 నాటికి పూర్తి అవుతుందని కమ్యూనిస్టు సభ్యులు శ్రీ ఈశ్వరరెడ్డి అడిగిన ప్రశ్నకు సమాధానంగా రైల్వేశాఖ డిప్యూటీ మంత్రి శ్రీ బూబాసింగ్ గతనెల 31న లోక్‌సభలో తెలియజేశారు.

ఈ ప్రాజెక్టులో భాగంగా బీబీనగర్ - నల్గొండల మధ్య 74 కిలోమీటర్ల రైలు మార్గం నిర్మాణాన్ని యిప్పటికే చేపట్టడం జరుగుతుందని అన్నారు. అయితే నిధుల లభ్యం కావడాన్నిబట్టి ఈ ప్రాజెక్టు పూర్తి అయ్యే విషయం ఆధారపడి వుంటుందని అన్నారు.

జాతీయ ప్రాధాన్యతల ప్రాతిపదికగా ఆంధ్రప్రదేశ్ లోని వివిధ ప్రాజెక్టులకు నిధులను కేటాయించామని అన్నారు.

బ్రహ్మానందరెడ్డి శ్రీశైలం పర్యటన రద్దు

హైదరాబాద్ సెప్టెంబర్ 3

రేపు శ్రీశైలం వెళ్ళాలనుకున్న ఇక్కడి రాష్ట్ర హోంమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి తాత్కాలికంగా తన పర్యటనను రద్దు చేసుకొన్నారు

మరో రెండు రోజులు అయిన ఇక్కడికి తిరిగి రావడం

శ్రీ చావన్ మంగోలియా చేరిక

ఉలాన్ బటార్, సెప్టెంబరు 4

మంగోలియాలో ఆధికార పర్యటన జరిపే విమిత్తం భారత విదేశ వ్యవహారాల మంత్రి శ్రీ వై. బి. చావన్ నేడిక్కడకు చేరుకున్నారు

అయిదవ పంచవర్ష ప్రణాళికకు తుది రూపం

న్యూఢిల్లీ సెప్టెంబరు 4

అయిదవ పంచవర్ష ప్రణాళికకు నేడు యిక్కడ జరిగిన ప్రణాళికా సంఘం సమావేశంలో తుదిరూపం యిచ్చినట్లు తెలుస్తున్నది.

సమావేశానికి ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ అధ్యక్షత వహించారు.

ప్రణాళిక పత్రానికి ఆమోదం తెలియజేయడానికి జాతీయ అభివృద్ధి మండలి సమావేశాన్ని ఈ నెల చివరి వారంలో ఏర్పాటు చేశారు.

మలావికి ప్రొఫెసర్ మజుందార్

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాదు, సెప్టెంబరు 4

ఇక్కడి భారత ఆర్థికసంస్థ రైతుశాస్త్రపు ప్రొఫెసరు యం. కె మజుందారు మలావీలో కొంతకాలంపాటు యునెస్కో ఆర్థిక ప్రొఫెసర్‌గా వ్యవహరించేందుకు విన్నపం రావడంతో బొంబాయి బయలుదేరివెళ్ళారు

ముందుగా పాటనీలోని యునెస్కో ప్రధాన కార్యాలయంలో దాదాపు రెండు వారాలు గడిపిన అనంతరం శ్రీ మజుందారు మాలావీకి బయలుదేరి వెళతారు.

14 లక్షల పోస్టు మెట్రిక్ విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు

నేపాల్‌లో ఉచితంగా సంస్కృత విద్య

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 4

ఐదవ ప్రణాళికా కాలంలో 14 లక్షల మంది విద్యార్థులకు పోస్టు మెట్రిక్ స్కాలర్‌షిప్‌లు అభించగలవని ప్రణాళికాశాఖ స్టేట్ మంత్రి శ్రీ శంకరఘోష్ తెలియచేశారు.

గ్రామీణ కార్మికుల సమస్యలపై జరిగిన జాతీయ సదస్సులో మాట్లాడుతూ, దేశంలో విద్యా విషయంగా వెనుకబడిన తనాన్ని తొలగించుటకు ప్రభుత్వం స్త్రీలు వెంట్రు, పేదలు, పుస్తకాలు గ్రాంట్లు, మధ్యాహ్నం భోజనాలు వ్యయం క్రింద రు. 255 కోట్లు కేటాయించిందని తెలియచేశారు.

నేపాల్‌లో సంస్కృత విద్య

నేపాల్‌లో సంస్కృత విద్య ఉచితంగా గౌరవపడుతుందని నేపాల్ ప్రభుత్వం అధికార వార్తా పత్రిక రైజింగ్ నేపాల్ తెలియచేసింది.

సంస్కృత విద్యార్థులకు లోజన వసతి సౌకర్యాలు యథాతథంగా కల్పించబడతాయి.

జాతీయ విద్యా కమిటీ సంస్కృత విద్య ఆదరణాత్మకం గానూ, మంచి పరిణామం చేయడిగా రూపొందించుటకు పాఠ్య గ్రంథాలలో మార్పులు చేయడానికి ప్రయత్నిస్తున్నది.



విశాలాంధ్ర

1976 సెప్టెంబరు 5 ఆదివారం

పశుగణాభివృద్ధి : సంరక్షణ

వ్యవసాయమే ప్రధాన జీవికగా వుంటోన్న మనదేశ

ఆర్థిక వ్యవస్థలో పశుగణాభివృద్ధి, సంరక్షణల కత్యంతప్రాధాన్యం వుందనడంలో ఎట్టి సందేహం లేదు. హరిత విప్లవానికీ, "శ్వేత" విప్లవానికీ పట్టుగొమ్మలైన పశుసంతతి నష్టం కాకుండా చర్యలు తీసుకోవాలనడంలోనూ ఎవరికీ వివాదం లేదు. ఈ విషయం యింత ప్రాధాన్యం కలదికాబట్టే భారత రాజ్యాంగంలో పొందుపరచిన ఆదేశ సూత్రాల్లో యిందుకు సంబంధించి ప్రత్యేకించి ఒకటి చేర్చబడింది.

వ్యవసాయం, పశుగణాభివృద్ధిని ఆధునిక శాస్త్రీయ పద్ధతులపై వ్యవస్థీకరించవలసి వుంటుందనీ, యిందుకై గో, వృషభాలతో బాటు పాడి పంటల కుపయోగకరమైన యితర పశుసంతతి పరిరక్షణకు, అభివృద్ధికి, అలాగే వాటి వధపై నిషేధానికి ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని ఆర్టికల్ 48 నిర్దేశిస్తున్నది. వ్యవసాయానికీ, పశుగణాభివృద్ధికీ వున్న అవిభాజ్యమైన సంబంధాన్నీ, పరస్పరాధారిత స్వభావాన్నీ రాజ్యాంగంలో ప్రత్యేకించి పేర్కొనడం గమనార్హం. ఆ రెండింటినీ ఆధునిక శాస్త్రీయ పద్ధతులపై పునర్వ్యవస్థీకరించడమన్నది ఈ ఆదేశంమేరకు తీసుకొనే చర్యల లక్ష్యమై వుండాలన్నది కూడా అంతే గమనార్హమైన కీలకాంశం.

గోవులు కానీ, మరేయితర జంతువులకు సంబంధించి కానీ వధపై నిషేధాలు విధించడం అన్నది యిందులో ఒక అంశం. అందులోనూ అది "యిది కూడదు" అన్న స్వభావంకల ఆదేశం. కాగా అంతకన్నా ముఖ్యమైనదీ, అంత తరచుగానూ విస్మరించబడుతున్న నిర్మాణాత్మకమైన మరో అంశంకూడా అదే ఆదేశ సూత్రంలో పొందుపరచబడివుంది. పశుగణాభివృద్ధికీ, పరిరక్షణకూ ఫలానా ఫలానా చేయవలసి వుందనేదే అది. దేనికదే విడి విడిగా అన్వయించుకొంటే రాజ్యాంగం నిర్దేశిస్తున్న ఈ ఆదేశ సూత్రపు సమగ్ర లక్ష్యం ఏమిటో అన్న విషయమై అనవసరమైన, తరచు ప్రమాదకర పరిణామాలకు దారితీసే గందరగోళం, అస్పష్టతలకు అవకాశం ఏర్పడుతుంది.

గోవధ నిషేధంపై మన దేశంలో చాలాకాలంగా జరుగుతున్న తర్జన భర్జనలు సరిగా యిలాంటివే. రాజ్యాంగ ఆదేశ సూత్రంలో పొందుపరచబడిన పై సమన్వయ పూర్వక, లౌకిక భావనాపరమైన సమగ్ర ధోరణికి భారతీయులు- వారి వారి మత విశ్వాసాలు, ఆచారాలు ఏవైనా- కట్టుబడి వుండాలి; వున్నారు కూడా. కాని ఈ అవకాశాన్ని దుర్వినియోగం చేసి తమ స్వార్థపర రాజకీయ దుష్ప్రయోజనాలకై చెలగాటమాడే మత తత్వ, ఛాందస, అభివృద్ధినిరోధక శక్తుల ఎత్తుగడల పట్ల అప్రమత్తతతో వ్యవహరించడం అవసరం. దురదృష్టవశాత్తు ఇలాంటి శక్తులకు మనదేశంలో ఎలాంటి కరువూ లేదు.

విభిన్న మతాలు, విశ్వాసాల్కు కల మన సమాజంలో శాస్త్రవిజ్ఞానపు రోచిస్సులు చూడని అంధకారయుగపు అవశేషాలుగా నేటికీ కొనసాగుతున్న మూఢవిశ్వాసాలూ, ఛాందస భావాలూ అనేకం వున్నాయి. ముక్కోటి 'మొదటి' వేలుపులు, ముమ్మరంగా పుట్టుకొస్తున్న నేటి నాటు బాబాలకు తోడు యిబ్బడి ముబ్బడిగా అనేక పశుపక్ష్యాదులు మనకు ఆరాధ్యదైవాలై వెలుస్తున్నాయి. నందులూ, పందులూ, కోతులూ, కూర్మాలు- యిలా ఎన్నైనా ఏకరువు పెట్టొచ్చు. ఈ గంపెడంత గత యితిహాసాల ఔచిత్యానౌచిత్యాల వివాదం అలా వుంచి ఈ భావనలు, విశ్వాసాలు ప్రస్తుతం కొన్ని స్వార్థపరవర్గాల పన్నాగాలకు మాత్రం బాగా పనికివస్తున్నాయి. ఇందులో భాగంగానే 'గోమాత' తరచు నేటి కుత్సిత రాజకీయాలరచ్చకీడ్చబడుతోంది.

రాజ్యాంగ ఆదేశ సూత్రాల మేరకు గో, వృషభగణాలతో సహా యితర పశు సంతతిని పరిరక్షించి, అభివృద్ధి చేసేందుకు తగు ఆధునిక శాస్త్రీయ పద్ధతులను యితోధికంగా చేబట్టవలసి వుంది. ఇందులో భాగంగా గతంలో సుప్రీంకోర్టు యిచ్చిన తీర్పు మేరకు చట్టాలు చేయడమూ అవసరమే. తాజాగా పార్లమెంట్‌లో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి శ్రీ ఓం మెహతా ప్రకటనను బట్టి యిప్పటికే అనేక రాష్ట్రాలు యిలాంటి శాసనాలను చేశాయి. ఆంధ్రప్రదేశ్, తమిళనాడుతో సహా మరికొన్ని తేనున్నట్లు ప్రకటించాయి. ఈ చట్టాలతో బాటు పశుగణాభివృద్ధికి చర్యలను తీసుకొంటూనే ఈ సమస్యను రాజకీయ ఆయుధంగాచేయ కుట్రలు పన్నుతోన్న శక్తులపట్ల అప్రమత్తంగా వ్యవహరించడం ప్రభుత్వాల లౌకిక ప్రజాతంత్ర శక్తుల, ప్రజల కర్తవ్యం.

సెప్టెంబరు 6 న "జిగ ధర్మ" అప్పగింత

విశాఖపట్నం, సెప్టెంబరు 4

విశాఖపట్నం హిందూస్థాన్ నౌకానిర్మాణ కేంద్రంలో నిర్మించిన బహుళార్థ ప్రయోజన నౌక ఎం వి జిగ్మా ను ఈ నెల 6 వ తేదీ బొంబాయిలో గ్రేట్ ఈస్టర్న్ షిప్పింగ్ కంపెనికి అందజేస్తారు. ఈ సందర్భంగా జరిగే ఉత్సవానికి కేంద్ర నౌకా రవాణాశాఖ మంత్రి శ్రీ హెచ్. ఎం. పటేల్ అధ్యక్షత వహిస్తారు.

21 వేల 800 టన్నుల బరువు (డెడ్ వెయిట్) గల ఈ నౌక లాంగ్ కోర్స్ నిర్మించిన అతిపెద్ద నౌకలో ఒకటి. 1975 జూన్ 24 న కేంద్ర నౌకా రవాణాశాఖ మంత్రి శ్రీ హెచ్. ఎం. పటేల్ సతీమణి శ్రీమతి జ్యోతి పటేల్ ఈ నౌకకు పారంభోత్సవం చేశారు. గ్రేట్ ఈస్టర్న్ షిప్పింగ్ కంపెనికిగాను విశాఖ హిందుస్థాన్ నౌకా నిర్మాణ కేంద్రం నిర్మించిన నౌకలలో ఇది మూడవది. 1974 జూన్ 24 న ఈ నౌక నిర్మాణాన్ని ప్రారంభించారు.

"జిగధర్మ" నౌక ఉన్న తస్థాయిలో యాంత్రీకరణ చేయబడింది. హిందుస్థాన్ నౌకా నిర్మాణ కేంద్రం నిర్మించిన ఇటువంటి నౌకలలో ఇది నాల్గవది.

డైరెక్టరీతో నిమిత్తంలేకుండా, తక్కువ మంది సిబ్బందితో ఈ నౌకను నడిపివచ్చు. పూర్తి లోడ్‌తో వున్నప్పుడుకూడా ఈ నౌక గంటకు 16 నాటికల్ మైళ్ళ వేగంతో ప్రయాణం చేయగలదు.

హిందుస్థాన్ నౌకా నిర్మాణ కేంద్రంలో ఇంతవరకు మొత్తం 70 నౌకలను (చిన్నవి పెద్దవి) నిర్మించారు.

అస్పృశ్యత పాటిస్తే కఠిన శిక్షలు

చట్టం సవరణకు పార్లమెంటు ఆమోదం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 3

అస్పృశ్యత నేరాల) చట్టాన్ని సవరించి, దాని అమలులో లోసుగులు తొలగించి, శిక్షలను మరింత కట్టుదిట్టం చేసేందుకు ఉద్దేశించిన బిల్లును రాజ్యసభ నేడు ఆమోదించడంతో పార్లమెంటు ఆమోదం పూర్తయింది.

లోక్‌సభలో నిన్న పాసైన ఈ బిల్లుకు రాజ్యసభలో ఏకగ్రీవ తోడ్పాటు లభించింది. సర్వత్రా కోడ్పాటు పొందిన ఈ బిల్లు అస్పృశ్యత నివారణలో పెద్ద విజయమని నేడు బిల్లు ప్రతిపాదించిన హోంశాఖ డిప్టీ మంత్రి శ్రీ ఓం మెహతా అన్నారు.

అస్పృశ్యతను పాటించే వారిపై కఠిన శిక్షలు తీసుకోవడానికి వీలయిం అనన్న మయిందని సర్వత్రా సమాధానమిస్తూ ఆయన చెప్పారు.

షెడ్యూలు కులాలు, జాతులు, ఇతర మైనారిటీ వర్గాలు వరిశీలనకు ముఖ్యమంత్రులు తమ వ్యక్తిగత పర్యవేక్షణలో ప్రత్యేక విభాగాలు ఏర్పరచాలని రాష్ట్రాలకు ప్రధాన మంత్రి లేఖలు రాసిన విషయాన్ని ఆయన పేర్కొన్నారు.

అనేక రాష్ట్రాల్లో అలాంటి విభాగాలు ఏర్పడ్డాయని తెలిపారు.

"అట్టడుగున పడిన ఈ పీడిత వర్గాలలో కొన్నింటిని వరిశీలించవలసిందిగా హోంశాఖ కూడా రాష్ట్రాలకు ఎప్పటికప్పుడు అదేశాలిస్తుందన్నారు. హరిజనులకు సంబంధించిన పనులకు సంబంధించి . అవి ఎలాగే జరిగి నప్పటికీ అవసరాలు. అన్ని రాష్ట్రాల జిల్లా అధికారులు పేరకుండాలని తాము ఆదేశాలిస్తూ వున్నాము.

షెడ్యూలు కులాలు జాతులవారికి ఉద్యోగాలలో ప్రాతినిధ్యంతో పాటు వారి వ్యవసాయాలలో పురోగతి సమీక్షకై ప్రధాని అధ్యక్షతన ఉన్న కాబినెట్ కమిటీ ఎప్పటికప్పుడు సమావేశ మవుతుందన్నారు.

హరిజనుల్లో చైతన్యం, విద్య మరింతగా విస్తరించడంతో వారిపై అత్యాచారాల గురించి వెల్లడించడం కూడా పెరిగిందన్నారు. రాజకీయంగా కూడా వారు చైతన్యవంతులయ్యారని చెప్పారు.

స్వాతంత్ర్యయోధులకు పింఛను పెంచడం సాధ్యంకాదు

రాజ్యసభలో మంత్రి వెల్లడి

న్యూఢిల్లీ, సెప్టెంబరు 3

స్వాతంత్ర్య పోరాటయోధులకు పింఛను పెంచడం న్యాయమే అయినప్పటికి ప్రస్తుత ఆర్థిక పరిస్థితులు అందుకు అనుమతించడంలేదని హోంశాఖ డిప్యూటీ మంత్రి శ్రీ ఎస్. హెచ్. మొహసిన్ నేడు రాజ్యసభలో చెప్పారు.

ఇతర ఉద్యమాలలోపాల్గొన్నవారికేసులు పరిగణించగలమన్నారు.

పింఛను పెంచాలని డిమాండ్ చేస్తూ కమ్యూనిస్టుపక్ష నాయకులు శ్రీ టి. పి. గుప్తా లేవనెత్తిన అరగంట చర్చకు ఆయన సమాధానం మిచ్చారు.

ప్రస్తుతం 1 లక్ష 11 వేల 993 మంది స్వాతంత్ర్యయోధులకు పింఛను పైప్రభుత్వం రు. 25 కోట్లు వెచ్చిస్తోంది.

1972లో పథకం రూపొందించినపుడు ఈ మొత్తం ఉన్న ఒనరుల పరిమితిలోనే ఉందని మంత్రి చెప్పారు.

మంచి తీపకం గడపడానికి నెలకు రు 200 మొత్తం సరిపడదని ఆయన ఒప్పుకున్నారు.

పింఛను మొత్తాన్ని రు. 300 కు పెంచాలన్రీ టి. పి. గుప్తా డిమాండ్ చేశారు అదాయపుపన్నుమినహాయింపు పరిమితిని రు. 8 వేలకు పెంచిన దృష్ట్యా పింఛను రావాలంటే సంవత్సరాదాయం రు. 5 వేలకు మించరాదన్న పరిమితిని పెంచాలని ఆయన కోరారు.

తెలంగాణా సాయుధ పోరాటం, తదితర ఉద్యమాలలో పాల్గొన్న వారికి పింఛను ఇవ్వాలని శ్రీ టి. పి. డిమాండ్ చేశారు.

మాస్కోలో చావన్ గ్రోమికో చర్చలు

మాస్కో, సెప్టెంబరు 3

మంగోలియా పైన్రు మార్గ మధ్యంలో మాస్కోవద్ద నాలుగు గంటల సేపు ఆగిన భారత విదేశాంగ మంత్రి శ్రీ వై. బి. చవాన్ నేడు సోవియట్ విదేశాంగ మంత్రి ఆండ్రీ గ్రోమికోతో 75 నిముషాలపాటు చర్చించారు.

కొంతలో అరినవళ, రామన్న బి రా. వ. జనవరి అసెంబ్లీ చర్చ నీయాంశాలు ప్రస్తావనకు వచ్చాయి.

కొంతలో పక్ష ఫలితాలు. ముఖ్యంగా భారత ప్రతినిధి వర్గం పాత్ర పట్ల సోవియట్ నాయకత్వం పూర్తి సంతృప్తిని గ్రోమికో వెల్లడించారు. "ఉద్యమ ప్రధాన లక్ష్యాన్ని వలసవాదం, వయోవలస వాదం, సామ్రాజ్య వాదాలకు వ్యతిరేకంగా ఎక్కువ పెట్టి ఉండడంలో జయప్రదమయ్యారు"పీ భారత్ పాత్ర దీనికి దోహదం చేసిందనీ చెప్పారు. విచ్ఛిన్నాన్ని తెచ్చిపెట్టే సమస్యలను పక్షకు దూరంగా ఉంచడంలో భారతీ. తదితర దేశాల కృషిని హర్షించారు.

బహిరంగ ముందుకు రామన్న సమస్యల్లో నిరాయుధీకరణ, నైతికసమస్యం, అంతర్జాతీయ సంబంధాల పటిష్ఠం, క్రమాన్ని కొనసాగించి అభివృద్ధి చేయడం సామరస్యం దోరణులు ఇబ్బందులు పడకుండా విస్తరించడం, మొదలైనవి వున్నాయి.

శ్రీమతి గాంధీకో గత జూన్‌లో ఇక్కడికి శ్రీచవన్ వచ్చిన సందర్భంగా జరిగినపర్యటల్లో ఉత్పన్నమయిన అంశాలపై చర్చ నేడు కొనసాగింది.

గ్రోమికోకు ఆహ్వానం

భారత్‌లో పర్యటించవలసిందిగా గ్రోమికోకు చవన్ ఆహ్వానం అందించారు. అవకాశం లభించిన వెంటనే ముందుగా భారత దేశానికే రాగలనని గ్రోమికో హామీ యిచ్చారు.

బహిరంగ సమావేశానికై తిరిగి కలిసినపుడు న్యూయార్క్‌లో జర్పలు తిరిగి కొనసాగించాలని ఇరువురూ భావించారు.

చర్చల్లో సోవియట్ పక్షాన ఉప విదేశాంగమంత్రి నికోలాయ్ పీర్యుబిన్, దక్షిణాసియా విభాగం అధిపతి ఎన్. జి. సుదారికోవ్ తదితరులు సోవియట్ రాయబారులు గుర్జాల్, మాల్సేవ్ మంగోలియా పర్యటనకై చవాన్ వెంట వెళుతున్న విదేశాంగకార్యదర్శి శ్రీ ఎమ్ ఎ వెల్లోడి ఉన్నారు.

అలెగ్జాండర్ స్టాయ్ పీరిలోవ్ విదేశాంగశాఖ అతిథి భవనంలో చవాన్‌కు గ్రోమికో విందు చేశారు. మాస్కోలో పీర్యుబిన్ ఆయనకు స్వాగతం పలికారు. మంగోలియా వెళ్ళే ఉపకు వీడ్కోలిచ్చారు.

ప్రజలను చైతన్యం చెయ్యటంలో పత్రికల పాత్ర

శ్రీ భండారీ విజ్ఞప్తి

హైదరాబాద్, సెప్టెంబరు 3

దేశ సామాజిక పరివర్తనకు పాదనానికి రాజ్యాంగంలో నిర్దేశించిన ఆదేశిక సూత్రాలను ప్రజాపక్షానికి తెలియ జెప్పేందుకు, వారిలో చైతన్యం కలిగించేందుకు పత్రికలు కృషి చెయ్యాలని రాష్ట్రగవర్నర్ శ్రీ భండారీ నేడు విజ్ఞప్తి చేశారు.

హిందూ దిన పత్రిక పాసిమైర్ ఎడిషన్‌కు హైదరాబాదులో ప్రారంభోత్సవం చేస్తూ ఆయన పై విధంగా కోరారు.

దేశపౌరుల హక్కులతోపాటు వీరి విధులను కూడా చెప్పాలని, పత్రికలు ప్రేక్షకులతో పాటు విధులను కూడా పాటించాలని ఆయన అన్నారు.

దాదాపు వంద సంవత్సరాలుగా హిందూ పత్రిక కృషిని ఆయన ప్రస్తావించి, స్వాతంత్ర్య పోరాట కాలంలో ఆ పత్రిక పాత్రను ప్రశంసించారు శ్రీ సుబ్రహ్మణ్యం అయ్యర్, శ్రీ రంగయ్యంగార్ వంటి పత్రికా సంపాదకుల నాయకత్వాన పత్రిక స్థానీయమయిన పాత్రను నిర్వర్తించిందన్నారు. సభకు ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు అధ్యక్షత వహిస్తూ ఈ పత్రిక ఆంధ్రప్రదేశ్ రాజధానినుండి వెలువడటంపట్ల హర్షం ప్రకటించారు.

రాష్ట్రప్రభుత్వ మాజీ ప్రధాన కార్యదర్శి శ్రీ ఒ. పుల్లారెడ్డి, ఉస్మానియా యూనివర్సిటీ వైస్‌ఛాన్సలర్ శ్రీ పి. జనార్దన్‌రెడ్డి కూడా ప్రసంగించారు.

హిందూ పత్రిక చీఫ్ నెట్‌వర్క్ డైరెక్టర్ శ్రీ నరసింహన్ స్వాగతంచెప్పగా పాసిమైర్ ఎడిషన్ విధానం అసియాలో మొదటిసారిగా హిందూ పత్రిక ప్రవేశపెట్టినట్లు తెలిపారు.

హిందూ హైదరాబాదు బ్యూరో చీఫ్ శ్రీ రాజేంద్రప్రసాద్ వందన సమర్పణ చేశారు పలువురు రాష్ట్రమంత్రులు, రాజకీయ నాయకులు, పురప్రముఖులు హాజరయ్యారు.

అనేక రాష్ట్రాల్లో గోవధ నిషేధం : శ్రీ ఓం మెహతా వెల్లడి

న్యూఢిల్లీ, సెప్టెంబరు 3

రాజ్యాంగంలోని ఆర్టికల్ 48 కి అనుగుణంగా గోవధ విషయంలో కోర్టు తీర్పుకు తగిన చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్, తమిళనాడు నిర్ణయించాయని హోంశాఖ సహాయ మంత్రి శ్రీ ఓం మెహతా నేడు రాజ్యసభలో చెప్పారు.

ఉత్తర ప్రదేశ్, మిజోరాం, జమ్మూ కాశ్మీర్ రాష్ట్రాలు తప్ప అస్సాం అంతటా ఇలాటి చర్యలే తీసుకోవాలని రాష్ట్రప్రభుత్వం నిర్ణయించిందన్నారు.

మహారాష్ట్రలో విదర్భప్రాంత మంతటా గోవధపై పూర్తి నిషేధం ఉంది. ఇతర ప్రాంతాలకు కూడా నిషేధాన్ని విస్తరించేందుకు రాష్ట్ర ప్రభుత్వము చర్యలు తీసుకుంటుంది.

ఈ విషయమై కేరళలో ఎలాంటి చట్టం లేదు. కాని ప్రయోజనకరమైన జంతువులను చంపడాన్ని నిషేధించాలని ఎందరో కోరుతూ తెలుపుతున్నారు. ఇప్పుడు ముసిసిపాలిటీ ఎరియాలలో గూడా ఉపయోగకరమైన జంతువుల వధ నిషేధించే ప్రభుత్వ ఉత్తర్వును విడుదల చేయనున్నామని కేంద్రానికి కేరళ తెలిపింది

పశ్చిమ బెంగాల్లో జంతువుల వధపై పాక్షిక నిషేధం వుంది. ప్రస్తుత చట్టాన్ని సమగ్రంగా అమలుచేసి, పశుగణాభివృద్ధిని మెరుగు చేయాలనుకు కేంద్రానికి విన్నవించినట్లు తెలిపింది.

అనేక రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు గోవధను పూర్తిగా నిషేధించాయని శ్రీ ఓం మెహతా చెప్పారు. అవి జమ్మూ హర్యానా, పంజాబ్, రాజస్థాన్, గుజరాత్, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్, బీహార్, మహారాష్ట్ర (విదర్భ ప్రాంతం) కర్నాటక, ఒరిస్సా. కేంద్రపాలిత ప్రాంతాలైన చండీఘర్, ఢిల్లీ, నాదర్ నార్ హవేలీ, పుదుచ్చేరి, అండమాన్ నికోబార్ దీవులు.

హిమాచల్ ప్రదేశ్, త్రిపుర, మణిపూర్ లోయల్లో సాంప్రదాయకంగా, లేదా ప్రభుత్వ ఉత్తర్వుల రీత్యా పూర్తి నిషేధం ఉంది.

సౌరశక్తితో నడిచే చిన్న సమూనా కారు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 2

సౌరశక్తి సౌకర్యాన్ని ప్రదర్శించుటకు సౌరశక్తితో నడిచే ఒక చిన్న సమూనా కారును ఆస్ట్రేలియా శాస్త్రజ్ఞులు రూపొందించారని ఆస్ట్రేలియా "సైన్స్ న్యూస్ లెటర్" తెలియ చేసింది.

ఆస్ట్రేలియా కామన్వెల్త్ శాస్త్రీయ, పరిశ్రమల పరిశోధనసంస్థ (సి. ఎస్. ఐ. ఆర్. ఒ) కు చెందిన శాస్త్రజ్ఞులు 200 మిల్లీ మీటర్ల (8 అంగుళాలు) పొడవుగల కారును పై భాగాన అమర్చిన 12 చిన్న సిలికాన్ సెల్స్ సౌరశక్తిని విద్యుత్‌శక్తిగా మార్చి కారు నడపడానికి ఉపయోగ పడుతుంది.

ఈ కారును సి. ఎస్. ఐ. ఆర్. ఒ. వాతావరణ శాస్త్రానికి చెందిన టెక్నికల్ ఆఫీసరు రెపేయూర్ రూపొందించారు.

అయితే సౌరశక్తి పెద్దుతో నడిచేపూర్తి స్థాయి కారును రూపొందించడం సాధ్యపడకపోవచ్చునని ఆయన అన్నారు. పెద్ద సైజు కారుమీద గరిష్ఠ సంఖ్యలో సెల్స్ అమర్చి నడపడానికి అవసరమయిన అశ్వశక్తిని ఇవ్వలేవని ఆయన అన్నారు.

ఒరిస్సా కాంగ్రెస్‌లో విభేదాల సృష్టికి యత్నాలు

తిరుపతి, సెప్టెంబర్ 2

రాష్ట్రంలో కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీలోనూ, కాంగ్రెస్ పార్టీలోనూ విభేదాలను సృష్టించేందుకు కొందరు చేస్తున్న యత్నాలను గతంలోలాగే ఇక్కడి సమావేశాలైన ఒరిస్సా కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ తీవ్రంగా ఖండించింది.

సమావేశానంతరం లెజిస్లేచర్ పార్టీ కార్యదర్శి శ్రీ వాసుదేవ మహాపాత్ర పై పేరకు ఒక ప్రకటన చేశారు. అయితే ఈ ప్రయత్నాలు చేస్తున్నది ఎవరైనదే ఆ ప్రకటనలో పేర్కొనలేదు.

శ్రీమతి నందినీ శతపథి నాయకత్వాన గల ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమం విజయవంతం కావటంతో అసూయ చెందిన వీరు విభేదాలను సృష్టించేందుకు యత్నిస్తున్నారని ఆయన చెప్పారు.

ఈ ప్రయత్నాలను తీవ్రంగా ప్రతిఘటించాలన్న అభిప్రాయాన్ని ఏకగ్రీవంగా సమావేశం వ్యక్త పరచిందని ఆ ప్రకటన తెలిపింది.

లెజిస్లేచర్ పార్టీ నాయకురాలయిన ముఖ్యమంత్రి శ్రీమతి నందినీ శతపథి సమావేశానికి అధ్యక్షత వహించారు. లెజిస్లేచర్ పార్టీలోని మొత్తం 83మంది సభ్యులలో 70మంది సమావేశానికి హాజరయ్యారు.

పార్టీ నిర్మాణ విషయాలను చర్చించేందుకు ఢిల్లీకి రావలసిందిగా కాంగ్రెస్ అధ్యక్షురాలి ఆహ్వానం మేరకు ముఖ్యమంత్రి శ్రీమతి నందినీ శతపథి, ఇతర ఏ. ఐ. సి. సి ఆఫీసు బేరర్లు నేడు ఢిల్లీ వెళ్ళనున్నారు.

గుంటూరు మంచినీటి పథకానికి ప్రభుత్వసహాయం:

పౌరసన్మానసభలో మంత్రి శ్రీ హనుమయ్య హామీ

[విశాలాంధ్ర విలేకరి]

గుంటూరు, సెప్టెంబరు 3

గుంటూరులో రు. 210 లక్షల ఖర్చుతో నిర్మించనున్న మంచి నీటి పథకానికి సగం డబ్బును ప్రభుత్వంచే యిప్పించేందుకు కృషి చేస్తానని వచ్చే ఆర్థికసం మొదటి రెండు నెలల్లో ఈ పథకానికి శంకుస్థాపన జరుగునట్లు కృషి చేస్తానని రాష్ట్ర రవాణా శాఖమంత్రి శ్రీ చేబ్రోలు హనుమయ్య నేడు యిక్కడ జరిగిన పౌర సన్మాన సభలో అన్నారు.

శ్రీ హనుమయ్యకు నేటి రాత్రి 9 గంటలకు మున్సిపల్ టౌన్‌హాలు వద్దగల అతిథిగృహంలో పౌరసన్మాన సభ జరిగింది. ఆ సభకు అధ్యక్షత వహించిన మున్సిపల్ కమిషనర్ శ్రీ జి. నారయ్య సన్మాన పత్రంలో మంచినీటి పథకానికి సగం డబ్బును ప్రభుత్వంనుండి అప్పు యిప్పించాలని కోరారు.

జిల్లా కలెక్టర్ శ్రీ జి. కృష్ణారావు తమ ప్రసంగంలో శ్రీ హనుమయ్యపట్ల ప్రజలకు గల ప్రేమాదరాభిమానాలు ఈ స్వాగతం తెలియ జేస్తున్నాయని అన్నారు.

గుంటూరు ప్రజలను నిరాశలోవున్నా లేక పోయినా ఎన్నడూ మరచిపోనని శ్రీ హనుమయ్య కృతజ్ఞతలు తెలియజేశారు.

గుంటూరు పురపాలక సంఘ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు శ్రీ హనుమయ్యకు సన్మానాలు చేశారు. పురపాలక సంఘం ఉద్యోగులు, పురప్రముఖులు పూలదండలు వేశారు.

పురపాలకసంఘం సమర్పించిన పండితులు వేదపండితులు శ్రీ యస్ వి. యస్. నరసింహారావు సంతులకు మంత్రి కన్నీ గౌరవించారు.

పట్టణ మురుగునీటి పారుదల పథకాన్ని కూడా మున్సిపల్ కమిషనర్ చేపట్టాలని సూచించారు. ఆర్. టి. సి. బస్సులలో కండెక్టర్లు, యితర సిబ్బంది ప్రజలపట్ల మర్యాదగా ప్రవర్తించే ఏర్పాట్లు చేస్తానని హామీ యిచ్చారు.

గుంటూరుకు హైకోర్టు బెంచిని తిరిగి తెచ్చే విషయంలో కృషి చేస్తానని ఈ విషయం ముఖ్యమంత్రి శ్రీ జె. వెంగళరావుకు, కేంద్ర మంత్రి శ్రీ కె. రఘుమారయ్యకు వివరిస్తానని అన్నారు.

సభకు అధ్యక్షత వహించిన శ్రీ ఎన్. వి. ఎల్. నరసింహారావు సంతులు తమ ప్రసంగంలో గుంటూరుమండి తరలించిన హైకోర్టు బెంచిని తిరిగి రప్పించాలన్నారు.

మున్సిపల్ కమిషనర్ శ్రీ జి నారయ్య సన్మాన పత్రంలో మంచినీటి పథకానికి సగం డబ్బును ప్రభుత్వంనుండి అప్పు యిప్పించాలని కోరారు.

జిల్లా కలెక్టర్ శ్రీ జి. కృష్ణారావు తమ ప్రసంగంలో శ్రీ హనుమయ్యపట్ల ప్రజలకు గల ప్రేమాదరాభిమానాలు ఈ స్వాగతం తెలియ జేస్తున్నాయని అన్నారు.

గుంటూరు ప్రజలను నిరాశలోవున్నా లేక పోయినా ఎన్నడూ మరచిపోనని శ్రీ హనుమయ్య కృతజ్ఞతలు తెలియజేశారు.

గుంటూరు పురపాలక సంఘ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు శ్రీ హనుమయ్యకు సన్మానాలు చేశారు. పురపాలక సంఘం ఉద్యోగులు, పురప్రముఖులు పూలదండలు వేశారు.

పురపాలకసంఘం సమర్పించిన పండితులు వేదపండితులు శ్రీ యస్ వి. యస్. నరసింహారావు సంతులకు మంత్రి కన్నీ గౌరవించారు.

కృష్ణాజిల్లా పరిషత్ కార్యదర్శి బర్తరఫ్

హైదరాబాదు, సెప్టెంబరు 3

కృష్ణా జిల్లా పరిషత్ మాజీ కార్యదర్శి శ్రీ యం. ప్రేమరాజును ప్రభుత్వం సస్పెండు చేసింది.

జిల్లాలో కోయిరూ నుండి హంసలదీవి వరకు ఐదుమైళ్ళ రోడ్డును నిర్మించడంలో ఆయన, మరికొందరు ఇంజనీరింగ్ అధికారులు కలిసి కాంట్రాక్టరుతో లాలూచి పడినందువల్ల పైచర్య తీసుకున్నారు. ఈ రోడ్డు నిర్మాణానికి రు. 97 వేలరూపాయలు ఖర్చుచేశారు. సంవత్సరం కాకుండానే అది పూర్తిగా పాడయిపోయింది.

తేను రాష్ట్ర అవినీతి నిరోధక శాఖవారు దీనిని విచారణ జరిపింది. క్రమశిక్షణాయుత చర్యలు తీసుకునే ట్రిబ్యునల్ విచారణ జరిపింది.

రాజ్యసభ నిరవధిక వాయిదా

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 3

రాజ్యసభ నేడు నిరవధికంగా వాయిదా పడింది.

ఉత్తర ఐర్లండులో బ్రిటిష్ సేనల చిత్రహింసలు

లండన్, సెప్టెంబర్ 3

ఉత్తర ఐర్లండ్ విముక్తి పోరాట సంస్థ "ఐరిష్ రిపబ్లికన్ ఆర్మీ" నిర్వహణలో 1971 అక్టోబరు నెలలో బ్రిటిష్ సైనికులు, పోలీసులు చిత్రహింసలు పెట్టారనీ అమానవీయ పద్ధతులు అవలంబించారనీ యూరప్ మానవ హక్కుల కమిషన్ వెల్లడించింది.

ఈ విషయాలను బ్రిటిష్ ప్రభుత్వం నిరాకరించ లేకపోయింది. అయితే అలాంటి చర్యలను నిలిపివేశామని చెప్తోంది.

ఇరవైమంది వ్యక్తిగత అర్జీలు రచించిరాలు మానవ హక్కుల ఉల్లంఘన కాదని కమిషన్ నిన్న నిర్ణయించింది. 600 పేజీల నివేదిక పేర్కొంది. అత్యాచారాలకు గురైన వారికి నష్టపరిహారం ఇస్తామన్నట్లు తెలిపింది.

కనిగిరి తాలూకాలో ప్రారంభించిన ప్రాజెక్టుల సత్వర నిర్మాణం

తాలూకా 20 అంశాల అమలు మహాసభ డిమాండ్

కనిగిరి, సెప్టెంబరు 3

ప్రకాశంజిల్లా కనిగిరి తాలూకాలో మొదలు పెట్టిన నరనమాంబాపురం, గొల్లపల్లి, నాగిరెడ్డిపల్లి, కంతంవారిపల్లి, కలగొట్ల, మారెడు, సి యస్. పురం తదితరం ప్రాజెక్టులను వెంటనే పూర్తి చేయాలని, వేరెడువలి, వగ్గంపల్లి, పెదఉర్లపాడు కనిగిరి చెరువు అభివృద్ధి, హనుమంతు ప్రాజెక్టు అభివృద్ధికి వెంటనే చర్యతీసుకోవాలని ముప్పాడు ప్రాజెక్టును వెంటనే మంజూరు చేయాలనీ తాలూకా 20 అంశాల అమలు మహాసభ ప్రభుత్వాన్ని కోరింది.

ఈ మహాసభ కనిగిరిలో ఆగస్టు 29వ తేదీన 3 వేలమంది ప్రతినిధులతో జరిగింది. శ్రీయుతులు కోటపాటి గురుస్వామి రెడ్డి (జిల్లా కమ్యూనిస్టు నాయకులు), వన్నా వెంకయ్య నాయుడు (మాజీ సమితి ప్రెసిడెంటు), బి రామ సుబ్బారెడ్డి (మాజీ సహకార బ్యాంకు అధ్యక్షులు) అధ్యక్షవర్గంగా వ్యవహరించారు.

శ్రీ కోటపాటి గురుస్వామిరెడ్డి మాట్లాడుతూ సంక్షోభంలో కూరుకుపోయిన పెట్టుబడిదారీ దేశాలు అభివృద్ధి చెందుతున్న దేశాలపై పెత్తనానికై ఎలా ఆరాటపడుతున్నదీ వివరించుతూ, ప్రజాస్వామిక, దేశభక్తియుత శక్తులన్నీ ఏకం కావాలని అన్నారు.

జిల్లా కాంగ్రెసు కమిటీ కార్యదర్శి శ్రీ వి. వెంకటేశ్వరరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ యంత్రాంగం కదిలి 20 అంశాల కార్యక్రమంగా అమలు జరిపేలా ప్రజలు అంతా బక్కంగా ముందుకు రావాలని అన్నారు.

శ్రీ వన్నా వెంకయ్యనాయుడు, శ్రీ వి. రామసుబ్బారెడ్డి, రాష్ట్ర ప్రాథమికోపాధ్యాయ ఫెడరేషన్ కోశాధికారి శ్రీ వై పురుషోత్తం, జిల్లా మెయిన్ కూలీల సర్వీస్ సహకార సొసైటీ డైరెక్టరు శ్రీ కె పాపయ్య ప్రసంగించారు.

తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్

మహాపురుషులను అప్రతిష్టపాజేసి చరిత్రను వక్రీకరించడం (2)

గురజాడపై వెలువడిన 'సంచలనాత్మక' వ్యాసాల అంతరార్థం

తన జీవిత కాలంలో గురజాడ ఆంధ్ర దేశ ప్రజలను, అప్పటి మద్రాసు రాష్ట్రం లోను పెద్దగా మన్ననలు పొందిన ప్రసిద్ధుడు 'కన్యాశుల్కం' చూసిన వారికీ చదివిన వారికి వశీకరణ మంత్రమైపోయింది. ఆ తరువాత వచ్చిన 'ముత్యాల సరాలు' తదితర పద్య, గద్య రచనలూ, ఏటికి పేటికీ తక్కువ కాకుండా వ్యవహారిక భాషకోసం గిడుగు రామమూర్తి గారితో కలసి కట్టుగా ఆయన జరిపిన ప్రయత్నాలు నవ్య సాహిత్య చరిత్రలో ముఖ్యాతిముఖ్యమైన అధ్యాయాలు

ఎంతోమంది విద్యార్థులు, సాహితీ వేత్తలు ఆయన్ని ఆరాధించడమైతే చేసేవారు కాని గురజాడ దివిపోయాక ముప్పయ్యేళ్ళ వరకూ ఆయన జీవితాన్ని సాహిత్య వ్యాసంగాన్ని తెలిపే ఒక్క పుస్తకమయినా వెలువడలేదు

తన్నుల తడికలాగా "కన్యాశుల్కం" అన్నదిప్పుడు అల్పపుతూ వుండేదిగాని, గురజాడ తక్కిన రచనలు ప్రచురణ జరగడం బహు అరుదు అయన కుమారుడు గురజాడ రామదాసుగారు "ముత్యాల సరాలు, చిన్నకథలు" 1930-36 ప్రాంతాలలో వేసినట్టున్నాడు. ఆ తర్వాత కొన్ని ళ్ళకు కిలాంబి రంగాదారావు రామానుజాచార్య విద్యాసమితి (విజయనగరం) కొన్ని రచనలు ప్రచురించింది. నవ్య సాహిత్యోద్యమకారుడు 'వైతాళికులు'లో గురజాడను సాహిత్యానికి 'సూత్రకర్త' విచ్చిన మహనీయుడని వర్ణన విర్వచనం చేశారు. అంతకుమించిన వివరణలేదు.

ఆయన వంశవృక్షాల తరవాత ప్రాణం కన్న డైరీలు, అనేక విషయాలపైని రాసి పెట్టుకున్న కాగితాలు చేతులు దాటిపోవడమూ, చేతులు మారిపోవడమూ జరిగింది, కొంత రూపుమాసిపోయింది. మిగిలినది పూజా పునస్కారాలు లేకుండా ప్రజలకు పెట్టెలో ముక్కుతూ మూలుగుతూ పడివుంది.

గురజాడ పునర్జన్మ

ఇదివంటి పరిస్థితిలో - కాదు దుస్థితిలో అభ్యుదయ రచయితల సంఘం 1944 ప్రాంతాలలో ఆంధ్ర పునరుజ్జీవనానికి మూల పురుషులైన వీరేశలింగం, గురజాడ, గిడుగు, కొమర్రాజు లక్ష్మణరావు కాకినాడని నాగేశ్వరరావు, జయంతి ఉత్సవాలు ఆంధ్ర దేశమంతటా జరిపి, వారి కృషినీ, రచనలనూ ప్రాముఖ్యానికి తీసుకరావడం మొదలు పెట్టింది వారి సాహిత్యమూ, వారిపైని రాసిన సాహిత్యమూ ముద్రణ జరిగింది ఆ కాలంలోనే గురజాడ జీవితం, కృషి గురించి పుస్తకం ఒకటి - ఆయన మరణించిన ముప్పయ్యేళ్ళకు అభ్యుదయ రచయితల సంఘం ప్రచురించింది.

ప్రజాశక్తి ప్రచురణాలయం గురజాడ రచనల కాపీరైట్ తీసుకొన్నది ఆ కాలంలోనే. ఆ సందర్భంగా వారికి అభించిన వాటిలో గురజాడ పత్రాలు, డైరీలు, మొదలైనవి అన్నీ లేవు. వరహస్త గతమైనవి పోగా, మిగిలినవి ప్రజాశక్తి ప్రచురణాలయం అధీనంలోకి వచ్చాయి.

వాటిని ఒక పద్ధతికితెచ్చి అచ్చువేసేవని తేలికైనవి కాదు ఇతరుల ఉపయోగానికనికాక గురజాడ వాటిని తన తృప్తికోసమో, జ్ఞాపకానికనో, ముందు ముందుకు ఉపయోగించుకోడానికనో రాసుకున్నవి కావడంవల్ల. ఆ కాలంకా గిరికి పట్టుగా వుండడంవల్లా, చాలచోట్ల రాత కనిపించకుండా వుండడంవల్లా వాటిని తడవడం, శోధనచ్చుకోవడమూ బహుకష్ట సాధ్యమైన పని కలిగించే పర్యాయం పంపించిన వోట్సు పోవశేశర శర్మగారికే అంతుతెలియనంత చిక్కుగా వున్నది పైగా కాగితాల రంగుమారి వయసుమీరి ముక్కలవుతూ వున్న దశలో వున్నాయని పైగా ఆ ప్రచురణాలయాని కన్నదు వాటి ప్రచురణ తన పరమయిన పారన సంపత్తి కూడా లేదు.

దమనకాండ కల్పించిన అడ్డంకి

వాటిని ఉపయోగపెట్టేందుకు ఆలోచనలు ఒకవేపు జరుగుతూ వుండగా యింకోవేపు రాజకీయ పరిస్థితులు వివమిస్తూ వచ్చాయి ప్రభుత్వం కమ్యూనిస్టు పార్టీపై విధించిన దానిని దారుణమైన దమనకాండకు గురి చేసింది దాని పిడ్కుల్ని, నాయకుల్ని జైళ్ళలో పెట్టడమే కాకుండా వారిని కాల్చి చెమ్యడం కూడా సాగించింది. ఈ పరిస్థితిలో దాని సంస్థలన్నిటితోబాటుగా, ప్రజాశక్తి ప్రచురణాలయము మూత పడింది. దాని వస్తు సామగ్రి జప్తు చేయబడి ది.

అయితే అదృష్టవశాత్తూ గురజాడ పత్రాలున్న పెట్టెమాత్రం దమనకాండకు అందుబాటులో వుండకపోవడంవల్ల. అది నాశనం కాకుండా మిగిలింది ఈ పరిస్థితి కొన్నేళ్ళు పాటు సాగాక, కమ్యూనిస్టుపార్టీపైన దమనకాండ ఆగి, నిషేధం తొలగింపబడింది. పూర్వపు ప్రజాశక్తి ప్రచురణాలయం, విశాలాంధ్ర ప్రచురణాలయంగా పునర్జన్మించింది అది కొంత విలదొక్కుకున్నాక, గురజాడ ప్రాత పత్రాలను ముద్రించే పనికి పూనుకుని కాటిని సంస్కరించి ముద్రణకు సిద్ధం చేసే బాధ్యతను అవసరాలకు అప్పగించి ది. ఈ విషయాన్ని గురించి వ్యాసకర్త ఈ విధంగా రాశారు :

"చెల్లాచెదరై శిథిలావస్థలో వున్న శ్రీ గురజాడ అప్పారావు సంతులు స్వహస్త లిఖితమయిన ప్రాతప్రతులను ఒకచోటకు చేర్చిన పనిన విశాలాంధ్ర ప్రచురణాలయం వారిదే...ఒక ఉద్యమంగా వారు గురజాడ మహోన్నత రూపాన్ని తెలుగు వారి కళ్ళకు కట్టేటట్టు గ్రంథ ప్రచురణ సాగించి, సాహిత్య లోకానికి ఎనలేని సేవచేశారు."

గురజాడ ప్రాతలున్న కాగితాలను ఆ సంస్థ 1968-69లో "పరిశీలించడానికి మాకు అవకాశ మిచ్చింది... ఈ వ్యాసాల వరమోద్దేశం విశాలాంధ్ర ప్రచురణాలయ సంస్థ పడుద్దేశంతో చేసిన మహత్తర కృషిని దిగజార్చాలని ఎంతమాత్రమూకాదు ఆ సంస్థ కృషిని పరిశ్వంధ్యంగా ప్రకటిస్తూ, మామ్య పిక్కర్ట్ పరిశీలనకు అవకాశం కల్పించినందుకు వారికి హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాము."

దురాక్రమణం

'పత్యవిరూపణ' కొనసాగుతూ ఈవ్యాసకర్త చేసిన విరూపణలూ, ఆరోపణలూ అంగీకరింపవలసిన వనికాని. అంగీకరింపదగినవని కాని ఒక్కమాటలో చెప్పివేయడం దుస్సాహస మవుతుంది, గురజాడ మూర్తిని యథాతథంగా ప్రకటించాలన్న తపనకంటె ఆయన రచనం సంకలన కర్తమీద దూర్గ్రహంతో రెచ్చిపోయి, పెనబొబ్బలు, గావుకేకలవంటి శీర్షికలతో, పఠనోధకానికి వుండవలసిన విగ్రహం రవ్వంతయినా లేకుండా యీ వ్యాసకర్త వ్యవహరించడి మేయిందుకు కారణం.

తెలుగు సారస్వతానికి అవసరమైనది తన మూల విరాట్టులో ముఖ్యుడైన గురజాడ యథార్థ చిత్రం అవసరాలకు ఈవ్యాసకర్త అపాదిస్తున్న పాపాలూ, వాటిని రుజువుండ కెక్కించి ఈ వ్యాసకర్త సంపాదించిన "పుణ్యాలూ" సాహిత్యంలో శాశ్వతంగా వుండేదికావు, శాశ్వతత్వం వున్నది గురజాడ రచనలకే

ప్రాతలో వున్న వాటికి శుద్ధ ప్రతులు తయారుచేయడమూ, పాఠ నిర్ణయం చేయడమూ, వాటిని విషయ క్రమానుసారంగా విభాగించడమూ అవసరమయిన చోట వివరణలు ఇవ్వడమూ బ్రహ్మాండమైన పని సమర్థత, శాస్త్రీయమయిన పరిశోధనా భవమూ దక్కత వున్నవారే ఈ పనిని నిర్వహించగలుగుతారు. దురూహలవల్ల భవక వారు ప్రయోజనాలు నెరవేర్చుకోవాలని, సాహిత్యానికి విఘాతమైన లాభం కలగదు.

అటువంటి కృషి జరిగిన తరువాత, గురజాడను యథాతథ గా తెలుసుకోవడమూ అవసరాలు దోషాలే కాకుండా, ఆ దోషారోపణ చేసిన వారి దోషాలు కూడా, పూర్తిగా తెలుసుకోవడం వీలవుతుంది.

వ్యాసకర్తకు మందలింపులు

ఈ వ్యాసకర్త తన మిత్ర బృందమూ ఎంతోకాలం, ఎంతో శ్రమపడి శోధించామని చెపుతున్నారు. తాను చేసిన నిర్ధారణలను, ప్రకటించిన ఆవేశాన్ని చాలా మంది హర్షించినట్టుగా కూడా తెలిపారు. "చాలామంది వ్యాసావళి ప్రాంభంలో అవసరాల సూర్యారావుపై సాగుతూ తితో మా ప్రయత్నాన్ని తీవ్రంగా విరసించారు"

పరిశీలకుడు

అని చెప్పి. శ్రీ అరుద్ర తనను ఈ విధంగా 'మందలించి'నారని చెపుతున్నారు :

" .. అవసరాల మీద ద్వేషం మిమ్మల్నిలా అపోహల పాలు చేస్తుంది. మనం విమర్శించే వారిపై మనకు ద్వేషమే వుండాలా? ఔదార్యం వుండకూడదా?"

పాత నిర్ణయం చెయడంలో తాను చేసిన పొరపాటుకు "అరుద్ర యీ వ్యాసకర్త అజ్ఞానాన్ని విమర్శించాడు ... యీ పొరపాటుకు నాక్షమాపణ' అని కర్మగారు తన పొరపాటును అంగీకరించడం హర్షించదగినది విషయం. తన పొరపాట్లను అంగీకరించడానికి అవకాశంలేని అవసరాల కృషి వల్ల తాను అవలంబించిన వైఖరిని కూడా దిద్దుకోవలసి వుందని చెప్పక తప్పదు నిర్మలమైన మనస్సుతో, నిగ్రహతో చేయవలసిన పని కార్యం — గురజాడ మూర్తిని యథాతథంగా పాఠకుల్కరించ చేయడం దురుద్దేశంవల్ల, అరుద్ర చెప్పిన 'ద్వేషం'వల్ల అవసరాలమీద దురూహగా తయారయ్యింది.

ఇదేవిధంగా తాను చేసిన యింకో పొరపాటును కూడా అరుద్ర తెలియచేశారని తెలిపాడు (18 వ వ్యాసం).

తనకు వచ్చిన యింకో మందలింపును కూడా వ్యాసకర్త తెలిపాడు. ఇది గురజాడ వనకాలీనుడు, శిష్యుడూ అయిన బురా శేషగిరిరావు పైని దూషణ పద్య కర్తృత్వానికి సంబంధించినది దీనిని గురించి ఇంద్రకంటి హనుమచ్ఛాస్త్రిగారు" గతించినవాళ్ళ మీదకొంచెం కనికరంతో మాటు తగ్గించడం మన ఔదార్యం తెలుపుతుంది"అని మెత్తగా మందలించారు (అదే వ్యాసం.)

గురజాడ ప్రాత ప్రతులను, అవసరాల సంకలనాలతో పోల్చిచూసిన తన మిత్ర బృందంలోని శ్రీ కిరి రమణారెడ్డి (శ్రీ గురజాడపైని 'మహోపయం' అన్న బృహద్గ్రంథకర్త)మహా పురాణం కర్మగారి తీసుకెళ్ళలను గురించి 'అవసరాల కీర్తి నిశ్శేషమయ్యేటట్టుగా మీరు పాగిస్తున్న విమర్శ"ను హర్షించక, "శ్రీపాద ఫోన్టురిలా" అని వుండడం అన్యాయం Misreading వల్ల అవసరాల చాలా పొరపాట్లు చేశాడు... Crime క్రింద జమకట్టడం కూడా న్యాయం కాదు. విజయనగరం దురభిమానం వల్ల కొన్ని విషయాలను విడిచిపెట్టడం అందికి (జరాలు చెప్పుకోలేని స్థితిలో వున్నవాడికి) Motives అపాదించడమే" అని రాసి, యీ వ్యాసంలో తనగురించి మన్న ప్రస్తావనల విషయాన్ని, తన కు "మీరు పూర్తిన్యాయం చేశారా? అవసరాలమీద తొలిన మీబందే తన వెగటికి కారణాలు!" తనమీదకు జరిగిందా అంటూ అనమ్మకతని ధ్వనించే ప్రశ్నను రమణారెడ్డిగారు వేశారు. (అదే వ్యాసం.)

"గురజాడ అంటే వల్లమాలిన గౌరవం, అభిమానం" వుండిన అవసరాలమీద (రమణారెడ్డిగారి మాటలో) అంత వేగంగా బండిపై తొలిన వ్యాసకర్తను, సాహిత్య రంగంలో సుప్రసిద్ధులైన ఆయన మిత్రులే మందలించడం సద్విమర్శకు దోహదకరంగా వుందని ప్రశంసించ వలసివుంటుంది.

ఒకరిగా అవసరాల చేసిన కృషిలో అమితోత్సాహం వల్లనో, అసమర్థతవల్లనో, దౌర్బల్యం వల్లనో పొరపాటు చిన్నవో, పెద్దవో జరిగివుండ వచ్చును, మన పూర్వ గ్రంథాలను సంస్కరించే దప్పుడు జరిగిన తప్పులూ తదుపరిని దిద్దుకోవడం జరిగింది, ప్రక్షిప్తాల గురించి కూడా చెప్పనక్కరలేదు వీటిని ఎవ్వరూ సమర్థించ నక్కరలేదు. గాని, ఉపన్న వచ్చినట్టుగా యింటిపై కప్పు మీద కెక్కి గుక్క తప్పుకోకుండా అరవ వలసిన పనిలేదు, విధానంగా సరిదిద్ది కావ్య స్వరూపాన్ని కాపాడడం ముఖ్యం, తప్పులు చేశారని తాననుకున్న వారిని శిక్షవేస్తే, సాహిత్యానికి సేవ జరుగుతుందను కోవడం ఆత్మవంచన.

అవసరాలకు యోగ్యతా పత్రం

"...ఎన్ని పొరపాట్లు చేసినా, ఎన్ని అవకతవకలు జరిగినా, ఏది ఏమయినా గురజాడ పేరు తెలుగువారు స్మరించినంతకాలం అవసరాలను మందికో, చెడుకో వ్యవహరించక తప్పదు" (చూ 18వ వ్యాసంలో పాటుగా వున్న సూర్యారావు జీవిత విశేషాలు") అంటూ అయిష్టంగానే వ్యాసకర్త మందిని అవసరాలకు ఒక యోగ్యతా పత్రం లభించింది అంటేకాదు, "విశదంగా యీ వ్యాసాలను పుస్తక రూపంలో ప్రచురిస్తే అంకితం పుచ్చుకోవడానికి అవసరాల సూర్యారావే అర్హుడు" (అదేసంచికలో) అన్నది ఇంకొక అర్హతా పత్రం.

పరిపోయిన అవసరాలను శిలువవేసి నంతవని చేసి గిరి కోంపాడిన వరవలో యోగ్యతాపత్రాలిస్తున్నారు. తన మహత్తరమన భావి ప్రచురణకు ఆయనకు అంకితం యిసానంటున్నారు అవసరాల వల్ల చాలా మంది రచనలు "దమ్మిడీకి కొరగాకుండా పోతున్నా"యనీ, వాటు "అందరూ బుదలకూడుకపోయా"రనీ, "వారి కృషి అంతా బూడిద అయిపోంద"నీ చెప్పుతున్నారు అయినా అంకితోల్పవాటికి వరా స్వేషణ జరుపుతున్నారు, ఎంత గొప్ప దమత్కారం!

సుబ్రహ్మణ్యశర్మగారికి తన ఆరోపణలు తన అభిప్రాయాలు తనకే పరంలో వున్నట్టుగా లేవు. ఆయనను మందలించిన అరుద్ర మాటల్లో యీ దొక కన్ఫ్యూషన్ ముద్రడి"

గందరగోళం సృష్టించడం ద్వారా పాఠకులను ఆకర్షించే పద్ధతి కింపే ఉత్తమ పద్ధతులున్నాయని వ్యాసకర్తకు తెలియకపోవచ్చునేమో కాని, అనుభవజ్ఞుడైన ఆ పత్రికా సంపాదకునికి అది తెలియని విగూఢ పద్యమేమీకాదు. కాని ఆయన మొదటిదానికి ఎందుకున్నట్టుగా వుంది.

పత్రికా రచనలను గురించిదారుణ ప్రచారాలు ఇందిగా ధీ ఇటీవల చెప్పిన మాటలు, సందర్భోచితంగా వుంటాయి గాబట్టి యిక్కడ ఉదహరిస్తున్నాము:

"పత్రికా ప్రపంచాన్ని నేడు ద్వేషభావం ఆవరించుకొని వుంది... ఇప్పటి పత్రికలలోని యింకో తప్పు, ఎక్కువ డబ్బు చేసుకుందా మన్న తహ తహ ..అప్పుడప్పుడు వార్తా పత్రికలలో వెలువరే చెత్తా చెదారం, అబద్ధాలు, అని కలిగించే వాదు, అని చేసే చెడు నాకు దిగ్భ్రాంతి కలిగిస్తాయి. యివన్నీ జరిగేది ఎక్కువ సర్క్యులేషన్ సంపాదించేందుకు, ఎక్కువ అడ్వర్టైజ్ మెంట్లు ఆదాయం సంపాదించేందుకూ...ఈవృత్తిలోని విజాయితీ వున్న పురుషులు, స్త్రీలు పత్రికలలోనూ, దాటికి సంబంధించిన వార్తా ప్రసార సాధనాలలోనూ వుండే హైన్యాన్ని అరికట్టడానికి ఏదేశ ప్రయత్నం చేయవలసిన తరుణం కాదా యిది ?...

(నేషనల్ హెరాల్డు సంపాదకుడు ఎం. చలపతిరావు వర్మానసభలో)

(వ శేషం)

గింజలనుండి గూళ్ళు

విన్నారొక పుట్టగింజ నాటారను కొండి అందులో మంచి ఏమి ఉత్పత్తి అవుతుంది పుట్ట చెట్టు.

మీరొక మామూలు గింజ నాటారను కొండి అందులో మంచి ఏమి ఉత్పత్తి అవుతుంది ?

పెట్టా నాటితే గుమ్మడి మొక్కమొలుస్తుంది అయితే యిక్కడ అందుకు భిన్నం గుమ్మడి గింజనుండి ఉత్పత్తి అయ్యేది అదంగా పక్షి గూళ్ళే అవును నిజంగా పక్షిగూళే అనినిజంగా చెట్లపైని పక్షిగూళ్ళ కమట్లే వుంటాయి.

ప్రతి కూగగయా తోటలోనూ కొన్ని

మళ్ళు పక్షిగూళ్ళు పెంపకానికి తేటాయిస్తాయి వసంత రుతు ప్రారంభంలో, మంచు కరిగిపోగానే నేల తడుపుచేసి గుమ్మడిగింజ నాటుతారు త్వరలో గింజ అంకురిస్తుంది యువకులు మళ్ళకు బాగా నీళ్ళు పెట్టి కలుపు మొక్కల్ని ఏరివేస్తారు. కొంచెం విస్తారగా పెరుగుతుంది ఆకులు, కొమ్మలు చివరికి పువ్వులు వికసిస్తాయి. పువ్వులు రాలిపోగానే పక్షి గూళ్ళు కన్నా పక్షిగూళ్ళు అగ్గిపెట్టె ప్రమాణంలో - దాటి స్థానం ఆలంకరిస్తాయి.

వాటికి మార్యరశ్మి ప్రసరిస్తుంది వర్షాలు ప్రాణాలకి నీరిస్తాయి. పక్షిగూళ్ళు దినదినాభివృద్ధి చెందుతూ పూర్తిగా పరిపక్వమై, పెద్దవిగా, దృఢంగా తక్కువ అశ్రమతో తయారవుతాయి. వాటిని పేకరించుకోవడమే మిగిలినవని

ప్రతి చెట్టుమీద పక్షిగూళ్ళు వుండటం వహాణమేకదా! ఇందువల్ల కావలసినన్ని పక్షులు చేరతాయి, ఎంతంకు పక్షం కలిగించే కీటకాలు పెద్దగా చేరవు.

భస్మం చేసే పుష్పం గూర్చి

భారతదేశంలో ఒకసారి భయంకర మయిన వాతావరణం సంభవించిన తదుపరి దోషిని పట్టుకోడానికి జరిగిన ప్రయత్నాలన్నీ విఫలమయినాయి చివరకు తేరిందేమిటయ్యా అంటే, ఒక పుష్పం ఈ మంటను లేపిందని.

అవును. నిజంగా ఒక పువ్వే ఇంత పని చేసింది పొడికాలంలో ఆ పువ్వు కాండము, ఆకులు అణ్యకారకమైన మానెను పంతరించుకుంటాయి. ఉష్ణోగ్రత పెరగ్గానే మండుతుంది.

పోలియట్ యూనియన్‌లో తీవ్రషాన్ వర్షాలాల్లా మండేపొద" అని పిలవబడే మొక్క పంతతి వుంది దాని ఆకుల్లో ఉత్తరి ఎంత హెచ్చుగా వుంటుంటే ఉష్ణంలోనూ పొడి వాతావరణంలోనూ మంట అధికంగా వచ్చు ప్రమాదకరమైన దాతానలాలకి ఇదికారణంకావచ్చు

—రా వ.

మీరు వరిగాని జొన్నగాని పండిస్తున్నారా? అయితే

విజయ్ 24-24-0

ఎరువు వాడండి



మీ పంటలకు కావలసిన విధంగా నత్రజని, భాస్వరం పోషకపదార్థాలు విజయ్ 24-24-0 లో వున్నాయి.

విజయ్ 24-24-0 లో నత్రజని పరిపంటకు అనువైన విధంగా యూరియా అమ్మోనియాల రూపంలోవుంది. భాస్వరం పూర్తిగా నీటిలో కరిగిపోయేలావుంది గనుక మొక్కలకు వెంటనే లభ్యం అవుతుంది. అంతేకాకుండా విజయ్ 24-24-0, వ్యవసాయ శాఖవారి సిఫార్సుల కనుగుణంగావుంది.

మీ వరి, జొన్న పైర్లకు ఎకరానికి ఎంతెంత ఎరువు వేయాలో గమనించండి:

ప్రాంతం	(ఎకరాకు కిలోలు) విజయ్ 24-24-0 (దుక్కిలో)	విజయ్ యూరియా (పైరుమీద)
వరి:		
కోస్తా జిల్లాలు	50 (గుంటూరు జిల్లాకు మాత్రం 100)	20 నుండి 60 (పైరు పెరుగుదలను బట్టి మోతాదు మారుతుంది)
మిగతా అన్ని జిల్లాలు	100	35
జొన్న:		
కోస్తా జిల్లాలు	50 (గుంటూరు జిల్లాకు మాత్రం 100)	60
మిగతా అన్ని జిల్లాలు	100	35

మీ పిల్లలకు అవసరం పుష్టికరమైన ఆహారం
మీ పైర్లకు అవసరం విజయ్

మద్రాస్ ఫర్టిలైజర్స్ లిమిటెడ్
ఏరియా ఆఫీసు
44, శాంతినగర్, హైదరాబాద్ - 500 028.

VIJAY MADRAS FERTILIZERS

MFL-1294

అలీన రాజ్యాల 5 వ శిఖరాగ్ర మహాసభ

ఆర్థిక నిర్ణయాల సారాంశం - కార్యాచరణకు యిదే అదను

కొలంబోలో జరిగిన అలీన దేశాల దారి త్రాత్మక శిఖరాగ్ర మహాసభకు 86 దేశాల అధ్యక్షులు, ప్రధాన మంత్రులు, విదేశాంగ మంత్రులు హాజరయ్యారు.

100 కి పైగా దేశాలనుండి ప్రతినిధులు, ప్రేక్షకులు, అతిథులు ఆ మహాసభకు హాజరయ్యారు.

ఇంతకు ముందెన్నడూ జరగనంతటి యీ పెద్ద మహాసభ ప్రపంచ జనాభాలో సగానికిపైగా జనాభాకు ప్రాతినిధ్యం వహించింది. అలీనఉద్యమ బలమును, కృత నిశ్చయాన్ని దీక్షను యీ మహాసభ ప్రతిబింబించింది. సామ్రాజ్యవాదంపైన, నయావలసవాదంపైన, జాతి వెలి విధానంపైన పోరాటం జరపాలన్న దృఢ సంకల్పం ఆ మహాసభలో వ్యక్తమైంది.

అంతర్జాతీయ వ్యవహారాల్లో అలీనోద్యమానికి అత్యంత ప్రముఖస్థానం వున్నదన్న విషయాన్ని ఈ మహాసభ మరోమారు విరూపించింది. సామ్రాజ్యవాదానికీ, నయావలసవాదానికీ, జాతి వెలి విధానానికీ, శ్వేత జాత్యహంకారానికీ, యూదు జాత్యహంకారానికీ వ్యతిరేకంగా ఆసియా, ఆఫ్రికా, లాటిన్ అమెరికాదేశాల ప్రజలు జరిపే పోరాటాలకు మహాసభ విస్పష్టంగా మద్దతు తన తోడ్పాటును ప్రకటించింది. తాను కోల్పోయిన స్థానాలను తిరిగి సంపాదించుకోవడానికి, తన పెత్తనాన్ని నిలబెట్టుకోవడానికి ప్రపంచ సామ్రాజ్యవాదం పన్నుతున్న కుట్రలను శరించీ, తీవ్ర ప్రయత్నాల గురించీ అలీన దేశాలను మహాసభ హెచ్చరించింది. ఈ దేశాల స్వేచ్ఛా స్వాతంత్ర్యాలకే ఎసరుపెట్టే పరిణామాలు, ఒత్తిడి, పెత్తనం, ప్రలుబ్ధాలను అస్థిరం చేసే ప్రమాదకర రాజకీయాలను అది విరసించింది.

ఏదేమైనా సరే, ఆర్థిక విముక్తికోసం పోరాటానికి దాదాపు అన్ని రాజ్యాలు అతి వేగలా కృతనిశ్చయం ప్రకటించాయి.

ఐక్యతనూ, కార్యాచరణనూ ప్రతిబింబించే ప్రకటన

ఐక్యతనూ, కార్యాచరణనూ ప్రతిబింబించే ప్రకటన యిది. సింహళ ప్రధాని శ్రీమతి సిరిమావో బండారునాయకే, నిర్మాణాత్మకమైన తన ప్రారంభోపన్యాసంలో, అలీనోద్యమ కారణంగా, వర్తమాన దేశాల దోపిడీని కొనసాగిస్తున్న పాత అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థను సవరణ చెయ్యాల కొత్త అంతర్జాతీయ ప్రపంచ దేశాలకు చేకూరిందని చెప్పి, కలకాలం తరబడిగా కార్యాచరణ పథకాన్ని అమలుజరపడానికి పాగుతున్న వరాధీనతనూ, దోపిడీని పక్కనే పక్కగా ఎదుర్కొన్నదని పిలుపిచ్చింది.

ప్రపంచ ఆర్థికాభివృద్ధిలో వ్యత్యాసం పెరగడం వర్తమాన దేశాల పరిస్థితి క్షీణించడం, ప్రపంచంలో ఉద్రిక్తతలకు మిక్కిలి ప్రమాదకర కారణాలని ప్రెసిడెంట్ టిటో హెచ్చరించారు. నూతన అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థకోసం జరిగేపోరాటం వర్తమాన దేశాల పోరాటంలో ఒక అంతర్భాగమైందనీ, ఎన్ని కష్టాలెదురైనా సరే అలీనదేశాలు యీ విధానానికి అంటి పెట్టుకొని వుంటాయనీ టిటో ఉద్ఘాటించారు.

ప్రపంచ శాంతి మీదా, కోట్లాది పేదలకు

శ్రీ గుజ్జులయల్లమందారెడ్డి

వినియోగపడే నూతన ఆర్థిక వ్యవస్థ ఆవిష్కరణపైనా పనైక్య అలీనదేశాల బృందం ప్రభావం జరపుతుందని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ తన ప్రసంగంలో విస్పష్టంగా పేర్కొంది. వైవిధ్యాన్ని గుర్తిస్తూ సహకారం, ద్రవ్యం, ముడి సరకులకు సంబంధించి శేషలం పాంకేతిక పరిజ్ఞానాన్ని మాత్రమే కాకుండా, పరిస్థితిని అంతకన్న ఎక్కువ దూరదృష్టితో అంచనావేసేసమన్వితి రాజకీయ చోదకశక్తి ఉన్నప్పుడు మాత్రమే నూతన అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థ ఏర్పడగలదని ఆమె అన్నారు. వేగంగా మారిపోతున్న ప్రపంచంలో శాంతి ప్రాంతం అంతకంతకు విస్తరించేందుకు ఓ పెట్టని కోటగా, బాహ్య ఒత్తిళ్ళకు వ్యతిరేకంగా ఒక రక్షణ కవచంగా, సమానత్వ న్యాయాలపై ఆధారపడిన ఒక నూతన ప్రపంచంలో ఆర్థిక వ్యవస్థను త్వరితం చేసే శక్తిగా అలీనోద్యమం ఉంటుందని ఆమె అన్నారు.

జంట కర్తవ్యాలు

ఈనాడు అలీన ఉద్యమాన్ని ఎదుర్కొంటున్న జంట కర్తవ్యాలు. ఒక నూతన ఆర్థిక వ్యవస్థ నిర్మాణమూ. వర్తమాన దేశాల మధ్య సంప్రీతి, సహస్రం సహకారాలను పటిష్టం చెయ్యడమూ. సాధనకు వీలుగా, విస్తృతమైన విధాన పరంపరమైన మార్గదర్శక సూత్రాలను, వ్యూహాత్మక అవసరాలను మహాసభ నిర్దేశించాలని ఇండోనేషియా విదేశాంగమంత్రి ఆదమ్ మాలిక్ విజ్ఞప్తి చేశారు.

ఎటువంటి పరిస్థితి ఎదురైనా సరే, ఆర్థిక సహకార సాధనకు కలిసికట్టుగా ఎదిచెయ్యడానికి తమ ఉమ్మడి కార్యాచరణ పథకాన్ని అమలుజరపడానికి వినియోగపడే మార్గ ఆర్థిక వ్యవస్థ అని ఆవిష్కరణపైనా పనైక్య అలీనదేశాల బృందం ప్రభావం జరపుతుందని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ తన ప్రసంగంలో విస్పష్టంగా పేర్కొంది. వైవిధ్యాన్ని గుర్తిస్తూ సహకారం, ద్రవ్యం, ముడి సరకులకు సంబంధించి శేషలం పాంకేతిక పరిజ్ఞానాన్ని మాత్రమే కాకుండా, పరిస్థితిని అంతకన్న ఎక్కువ దూరదృష్టితో అంచనావేసేసమన్వితి రాజకీయ చోదకశక్తి ఉన్నప్పుడు మాత్రమే నూతన అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థ ఏర్పడగలదని ఆమె అన్నారు. వేగంగా మారిపోతున్న ప్రపంచంలో శాంతి ప్రాంతం అంతకంతకు విస్తరించేందుకు ఓ పెట్టని కోటగా, బాహ్య ఒత్తిళ్ళకు వ్యతిరేకంగా ఒక రక్షణ కవచంగా, సమానత్వ న్యాయాలపై ఆధారపడిన ఒక నూతన ప్రపంచంలో ఆర్థిక వ్యవస్థను త్వరితం చేసే శక్తిగా అలీనోద్యమం ఉంటుందని ఆమె అన్నారు.

తమ ఆర్థిక పత్తాను పెంచుకోవడం ద్వారా, తమ మధ్య వాణిజ్యాన్ని బలపరచుకోవడం ద్వారా పోషిస్తు దేశాలతోను, అభివృద్ధి చెందిన దేశాలతోను విస్తృతం చేసుకోవడం ద్వారా, అలీన దేశాలు నూతన ఆర్థిక వ్యవస్థను ఏర్పాటు చేసుకోగలుగుతాయి. ఇది బాటికి, ఒక నూతన అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థనుసంస్థాపించడానికి తోడ్పడుతుంది ఈ పోరాటం కష్టతరమూ, సుదీర్ఘమూ అయినప్పటికీ, అలీన దేశాలు అందులో విజయవంత మవుతాయని ఆయన అన్నారు ఆర్థికపరమ క్రివిషయాన్ని ప్రధానంగా పరిశీలించిన డాంగ్, పాత పాశ్చాత్య వలసవాదం నానాన్ని మరింత కపటమైన పైకి కనిపించని, అదే సమయంలో మరింత క్రియాశీలమైన నయా వలసవాదం, పాదార్థిక, ఆర్థిక వనరులను మరింతగా నాశనం చేసే, మరింతగా బహిర్గతంచేసే ప్రవర్తనంచే, ఓడించే నయా వలసవాదం అక్రమించిందని డాంగ్ అన్నారు ఆర్థిక స్వాతంత్ర్యం కోసం అలీన రాజ్యాలు చేసే పోరాటానికి నయా వలసవాద రాజ్యాలు ఎన్నడూ లొంగవు తమ ప్రయోజనాలకు భిన్నంగా వున్న ఐక్యరాజ్య సమితి తీర్మానాలను అవి ఎన్నడూ అమలు జరిపవు నయా వలసవాద తో వ్యవహరించే ఒకవైపు ఒకవైపు (నూతన ఎగుమతిచేసే) దేశాల ధ్యానం దృష్టిని పెట్టకోవాల్సిందిగా అడుగు అలీన

(మిగతా III వ పేజీలో)

"స్నీ మీహాం మన్నూ అలాగే అంటే నీ కంటె ఎన్నడి ఎలా బెంచేత్తి పోతుందో చూడు, లే కాస్త తేలుకో. మేనమామకి ఇలాంటి అటూ - పోటూ వస్తుంటాయి గట్టుకోవాలిమరి. ఏదో దానికి కాంతిని వెళ్ళి పో ంది పోయినవాళ్ళతోపాటు మనమూ పోలేంగా." కామేశ్వరరావు అన్నాడు.

ఇంతలో నీలవేణి, జగన్నాథరావు లోపలికి వచ్చారు.

"రండి-కూర్చోండి" అంటూ కామేశ్వరరావు కూర్చొనడానికి జగన్నాథరావుకి చోటు చూపించాడు

నీలవేణివెళ్ళి విజయ భుజంమీద చేయి వేసి పక్కన కూర్చుంది.

"ఈ - ప్రభాకరం : ఏమిటయ్యా మరీ అంత వీరనవడిపోయావు. ఇలాంటివి వచ్చి నప్పుడే కాస్త విస్తారంగా వుండాలిమరి;" జగన్నాథరావుగారు హితవచనాలు చెప్పాడు.

ప్రభాకరం ఏం మాట్లాడలేదు.

"నేనూ అదేనండీ చెప్పింది. తర్వాత వంగతి చూడిరా అంటే ఏముంది చూడటానికి అంటాడు," కామేశ్వరరావు కంఠంలో విస్తుపత్ర ధ్వనించింది.

నీలవేణి ప్రభాకరం వంకచూసింది. ఏం మాట్లాడాడు అని నిస్తబ్ధ వాతావరణంలో ఏం మాట్లాడాడన్నా నీలవేణికిగానీ, విజయకిగానీ వోడు పెగిలిందికాదు.

మళ్ళీ కామేశ్వరరావు అందుకొన్నాడు. "అవలం నీకా పరీక్షలు దగ్గరకొచ్చేస్తున్నాయి. ఇక్కడ పొలం పనులూ, అవీ ఎవరేనా నమ్మకమైనవాళ్ళకి అప్పజెపితే అప్పుడే ఇబ్బంది వుండదు. లీలమరుదా ఇక్కడినుంచి మనింటికి తీసుకెళితే కాస్త వాతావరణమూమారినట్టుంటుంది ఈదిగులు తగ్గిపోతుంది. ఏం, అలా చేద్దామా?" నట్ట చెపుతున్నట్టుగా అన్నాడు.

"అలా చెయ్యవయ్యా ప్రభాకరం. చేసు మాట్లాడితేం లాగ్గాం. రంగయ్యని ఏలిచి చూడమని చెపుతాను. ఎటూ మేమంతా ఉంటాంకదా?" జగన్నాథరావుగారు భరోసా ఇచ్చాడు.

"అవును బాబా నాక్కూడా ఇలాచేస్తేనే మంచిదేమో ననిపిస్తోంది!" అంది విజయ.

ఈ - అవును విజయా! అంత కన్నా ఇప్పుడు చేయగలిగినది మాత్రం ఏముంది. అలాగే: లీలని తీసుకుని రెడో, ఎట్లాంటో వెళదాం" అన్నాడు ప్రభాకరం కిట్టూపస్తూ.

"మరి నే వెళతాను. ఏమ్మా - ఇంకా అలాగే కూచున్నావు. రా వెళదాం" కూర్చొని ఏలిచాడు జగన్నాథరావు.

"నువ్వు పద నాన్నా! నేను కాస్తాగి వస్తాలే" నీలవేణి జవాబిచ్చింది.

"మరీ ఆలస్యం చేయకు" అంటూ జగన్నాథంగారు బయటికి నడిచారు.

5

పరీక్షలింకా రెండు రోజులేవున్నాయి. ప్రభాకరం, విజయ ఇద్దరూ చదువు కోవడంలో మునుగుతూ మునిగిపోయారు. లీలనిత్తల్లి క్షామకాలు వేదనకు గురిచేస్తున్నా దానికి ఆదరణ ఆప్యాయతతో, కొత్త పరిచయాలతో కొంత సంబాళించుకోగలుగు తూంది.

ఆరోజు ఆదివారం.

మధ్యాహ్నం భోజనాలయిన తర్వాత లీల మెట్టిగా విజయ దగ్గరకు చేరింది.

"ఏమిటి లీలా! ఏం తోచడంలేదా?" లీల చేయి పట్టుకుని తన పక్కన కూర్చో బెట్టుకుంటూ అడిగింది విజయ.

"అవును ఒదినా! మధ్యా, అన్నయ్యా - ఇద్దరూ ఎప్పుడూ చదువుకుంటూ వుంటారు. నాతో నేమో మాట్లాడ్డానికి తెరుగు ఉండదు." అంది లీల. ముఖంచిట్లించి.

"ఎప్పుడూ లేకపోవడమేం? అమ్మ ఉందిగా!" విజయ నవ్వుతూ అడిగింది.

"అమ్మ, అత్తయ్యతో ఎప్పుడూ ఏంమాట్లాడతారేంటి? అయినా మధ్యాహ్నంపూట అత్తయ్య నిద్రపోతుంది." ఆమె పూపిదేసు కుని అల్లుకుంటూ అంది లీల.

"పోనీ...ఏవైనా పుస్తకాలు చదూకో, కాస్త కాలక్షేప మవుతుంది."

"ఏం చదవమంటావు. అన్నీ చదివినవే. పైగా చదివి. చదివి విసుగ్గా వుంది.

"అయితే ఏం చేద్దామంటావే?" విజయ లోనే ఆగిపోయాడు.

"ఏమిటే పాపా. ఏదో హడావుడి చేసే స్తున్నట్టున్నావ్?" అన్నదే అక్కడికొచ్చిన ప్రభాకరం చెల్లెలివంక చూస్తూ అడిగాడు

"ఏముందీ. రేపుద్దుట చెల్లెలికి ఇంట్లో ఏం తోచడం లేదట!" విజయ అంది.

లీల విజయ్యద్దగ్గర్నుంచి లేచి ప్రభాకరం కూర్చున్న కుర్చీదివిక్కి చేరి అతని చుట్టూ పట్టుకు జదువుతూ "అవునన్నయా: ఇవ్వాళ సాయంత్రం అందరం ఎటైనా వెళ్ళదాం" అంది గారాబంగా.

లీలచేయి తన చేతుల్లోకి తీసుకుని "అలా గేనమ్మా, ఇవ్వాళ సాయంత్రం తప్పకుండ వెళదాం," ప్రభాకరం హామీ ఇచ్చాడు.

సాయంత్రం కాగానే ముగ్గురూ డ్రస్ చేసుకుని బయలుదేరారు.

"తొందరగా వచ్చెయ్యండి!" అంది దానికి వెళుతున్న వాళ్ళవంక చూస్తూ.

సాయంత్రం కావడంతో వీధులన్నీ సందడిగా వున్నాయి ఆఫీసులకు సెలవు రోజు కావడంతో వీధులు ఎప్పటికన్నా ఎక్కువ రద్దీగా వున్నాయి. రకరకాల వేషధారణల్లో ఎవరి దారిన వాళ్లు మాట్లాడుకుంటూ వెళ్ళి పోతున్నారు.

చెల్లెలికి దారో అనీ, ఇదీ చూపిస్తూ, ఏవో కబుర్లు చెపుతూ నవ్విస్తున్న ప్రభాకరం

వాళ్లు ముగ్గురూ అలా నడుస్తుండగానే వాళ్ళకి దారిలో బుచ్చిబాబు ఎదురయ్యాడు.

"హల్లో బ్రదర్, ఎక్కడ: ఈ మధ్య జనాలు కొత్తగా అడ్రెసులు దొరక్కుండా పోయారేం కద!" నమాంధోరణిలో ప్రభాకరాన్ని ప్రశ్నించాడు బుచ్చిబాబు.

"మా అత్తయ్య చనిపోయింది. అందుకని అందరం ఊరెళ్ళాం." విజయ జవాబిచ్చింది.

"అరే. నాకీ సంగతి తెలీనే తెలీదు. ఊ - అయితే ఎప్పుడొచ్చారు?"

"ఓ వారం రోజుల అయింది."

"మైగాడ్ - వారం రోజు అయినా నాక్కనవకుండా పోయారంటే ఎంత ఎంత అవమాన మిది..." బుచ్చిబాబుకు తర్వాత మాట తట్టక పోవటంతో అర్థోక్తి లోనే ఆగిపోయాడు.

"ఒరేయ్ - కాస్త తన్నగా మాటాడరా" ప్రభాకరం మందలింపుగా అన్నాడు.

"కే బ్రదర్! అయితే మరి ఈ అమ్మాయి ఎవరు?" లీలవైపు చూపి అడిగాడు బుచ్చిబాబు.

"మా చెల్లెలు - లీల!" ప్రభాకరం చెప్పాడు.

"మరి చెప్పవేం అయితే చూడు చెల్లెమ్మా! వీడు నాకు బ్రదర్, అదుపల నువ్వు నాకు సిస్టర్ వే, మనం మొట మొదటి పారి కలుసుకుంటున్న ఈ శుభ సందర్భంలో..."

బుచ్చి చెప్పడం పూర్తి కాకుండానే మధ్యలో అందుకుంది విజయ "హోటల్‌కి వెళ్ళి నాలుగు ప్లేట్లు పానీ పేద్దాం! అంటేనా బుచ్చిబాబూ!" విజయ మాటల్లో వెక్కిరింత ధ్వనించింది.

"విజయా! నా తిండిని మధ్యేం వెక్కిరింత వక్కరలేదు తినకపోయిస్తే నువ్వూ, వీళ్ళూ ఇలా వూసల్లా వున్నారు. ఏమన్నాడు మహాకవి తిండి కలిగితే కండ కలదూ, కండ కలిగితే..."

"తిండి కలదు - అంటేనా?" విజయ మధ్యలోనే అనేసరికి బుచ్చిబాబుకి చిరాకు వేసింది.

"మైగాడ్! నీలాంటోళ్ళతో మాట్లాడ్డం నా వల్లకాదు. కుమారి విజయగారూ! మీకు నా హేట్సాఫ్!" బుచ్చిబాబు మాట ఆకు ప్రభాకరం అడుక్కట్టవేశాడు.

"ఒరేయ్ బుచ్చీ! నడిరోడ్డు మీద ఏమిట్రా ఈ అభినయం. కాస్త తన్నగా నడవు. దారేపోయే వాళ్ళంతా మనవైపే చూడాలా?" అంటూ విజయ కొంటెగా ప్రభాకరం వైపు చూసింది.

"ఆమాటకొస్తే నువ్వే కదా తన్నగా నడవకుండా తప్పుకుంటూ అంటిగిపోయావు" అని బుచ్చిబాబు నాటకీయంగా అన్నాడు.

"అదుగో - అనాడు కాలు జారి లాగులే నా దగ్గర అనవద్దన్నాను. అలా మాట్లాడితే నాకు మహాచెడ్డచిరాకని ఎన్నిసార్లుచెప్పాను!" నసుక్కుంది విజయ

"అలిగితివా, సఖీ ప్రియా. అలుకమానవా! అని ఇలాంటప్పుడే ఎవడో ఆ పాట రాసుంటాడు." బుచ్చిబాబు అన్నాడు.

"నీతో మాట్లాడిమి పోవ!" అంటూ విజయ ముందు నడుస్తున్న ప్రభాకరం దగ్గరికి గబగబ చేరుకుంది.

బుచ్చిబాబుకూడా తొందరగా ముందుకు నడిచాడు.

6

"నమస్కారం అయ్యగారూ!" వీరభద్రానికి నమస్కారం చేస్తున్న రంగయ్యని కళ్ళతోడు సైకెత్తి మరీ చూశాడు వెంకటాచారి. వద్దుపు పుస్తకంమీద పక్కన పడేశాడు.

"అయ్యా! రంగయ్యొచ్చాడండీ!" వీరభద్రాన్ని ఉద్దేశించి అన్నాడు.

వడకకుర్చీలో కూర్చుని, తదేకంగా ఇంటి కప్పువంక చూస్తూ, చుట్టకాలుస్తూ ఆలోచిస్తున్న వీరభద్రం కదలకుండానే వెంకటాచారి చెప్పింది వినవచ్చినట్టు "ఎవరు?" అన్నాడు తల తిప్పకుండానే.

"రంగయ్యాండీ...రంగయ్య: అదే బాకీ విషయం..." వెంకటాచారి నసిగాడు.

"ఆఁ - రంగయ్యా! నువ్వుకోయ్ ఎదో ఆలోచనలో వుండి విన్న చూశేదు ఆఁ! ఎమిటిమరి. చిల్వాన్నాపేం. కూచో!"

"మళ్ళీ రేపు కలుస్తానా?"

"ఊహుఁ! కుదవటంలేదని మా అమ్మ అడగుంది బాబూ! నేనూను. ఇవ్వాళే నా మా లీల పుణ్యమాని ఇలా వచ్చాం." విజయ భయం ప్రకటించింది.

"వేషాలు వేయకు. అన్నీ వట్టిదే"

"ఛ! విజం. అబుని ఈ నాలుగురోజులు కలుసుకోకపోతే ఏం పోయిందేం?" తనకి ఎదురుగ్గా వస్తున్న కుర్రాడికి తగిలి పైకి ఎంతమెత్తగా మాట్లాడినా, తను అసుకుండా ప్రక్కకు తప్పుకుంటూ అంటిగిపోయి.

"నా అబ్బ, వద్దు నీ కర్థమై చావదులే. కానివ్వు" అని బుచ్చిబాబు నాటకీయంగా అన్నాడు.

"అదుగో - అనాడు కాలు జారి లాగులే నా దగ్గర అనవద్దన్నాను. అలా మాట్లాడితే నాకు మహాచెడ్డచిరాకని ఎన్నిసార్లుచెప్పాను!" నసుక్కుంది విజయ

"అలిగితివా, సఖీ ప్రియా. అలుకమానవా! అని ఇలాంటప్పుడే ఎవడో ఆ పాట రాసుంటాడు." బుచ్చిబాబు అన్నాడు.

"నీతో మాట్లాడిమి పోవ!" అంటూ విజయ ముందు నడుస్తున్న ప్రభాకరం దగ్గరికి గబగబ చేరుకుంది.

బుచ్చిబాబుకూడా తొందరగా ముందుకు నడిచాడు.

నమస్కారం అయ్యగారూ!" వీరభద్రానికి నమస్కారం చేస్తున్న రంగయ్యని కళ్ళతోడు సైకెత్తి మరీ చూశాడు వెంకటాచారి. వద్దుపు పుస్తకంమీద పక్కన పడేశాడు.

"అయ్యా! రంగయ్యొచ్చాడండీ!" వీరభద్రాన్ని ఉద్దేశించి అన్నాడు.

వడకకుర్చీలో కూర్చుని, తదేకంగా ఇంటి కప్పువంక చూస్తూ, చుట్టకాలుస్తూ ఆలోచిస్తున్న వీరభద్రం కదలకుండానే వెంకటాచారి చెప్పింది వినవచ్చినట్టు "ఎవరు?" అన్నాడు తల తిప్పకుండానే.

"రంగయ్యాండీ...రంగయ్య: అదే బాకీ విషయం..." వెంకటాచారి నసిగాడు.

"ఆఁ - రంగయ్యా! నువ్వుకోయ్ ఎదో ఆలోచనలో వుండి విన్న చూశేదు ఆఁ! ఎమిటిమరి. చిల్వాన్నాపేం. కూచో!"

"ఈ మధ్య అప్పు లెక్కువై మహా ఇరకాటంలో పడిపోయానయ్యా. ఆ బాకీ డబ్బేదో జమేస్తే ఎవరికీ ఏమీదా లేకుండా పోద్ది," కొడిగట్టిన చుట్టను రాల్చి మళ్ళీ వెలిగించుకున్నాడు వీరభద్రం.

'దేనికో మతిత పేచీ ఏస్తున్నాడు! అనుకున్నాడు రంగయ్య. "వీరన్నమాటా నిజమేనండీ కాపీ పంట సరిగా చేతికి రాలేదు. పగటికి పైగా అలా తప్పాను. పెట్టుబడికే బొటాబొటిగా వచ్చినై" రంగయ్య గుక్క తిప్పుకుని అన్నాడు.

"నిజమే నీ మాట నేను కాదన్నా. కాపీ నా వంగతి చూడరిగా".

"చెప్పాను గదిండీ! ఈ పారికి ఒది లెయ్యండి ఈసారికిదోలా మెత్తంమవేసుకుంటాను." రంగయ్య మాటల్లో అభ్యర్థన వుంది. దానికి అలంబనగా విస్తుపోయాడా వుంది.

"అలాగంటే ఎలాగయ్యా! అవతల నాకు సవాంక్ష అవసరాలు వెత్తిమీదకొచ్చి కూచున్నాయి. ఏదో తెలిసినవాళ్ళు, అవసరంపడి వచ్చాడు కదాని, ఇస్తే - ఇదేం తీరు!" వీరభద్రం గొంతు పెంచాడు.

'అయ్యా! ఆ మాటనే చెప్తే మీ రేమో వినిపించుకోరు, అడిగి సోళ్ళల్లా లేదన కండా, చేతికి ఎముకలేకుండా ఇచ్చేస్తాడు, నీళ్ళ సంగతి మీకు తెలీదండి బాబూ! ఇచ్చిందాక ఇవ్వలేదంటాడు. ఇచ్చిం తర్వాత తీర్చండ్రా నాయనా అంటే ఇదిగో ఎదురు కోలాటం!"

వెంకటాచారి వెటకారానికి రంగయ్యకు కోపం గొంతుదాకా వచ్చింది. కాని తనపని కిందిచెయ్యి. కోపం తెచ్చుకొన్నా, మాటలు పెంచుకొన్నా కష్టపడేది నష్టపడేది తనే. బలవంతంగా తనని తాను నిగ్రహించుకున్నాడు రంగయ్య.

"వెంకటాచారిగారూ! ఏ మనిషిదగ్గర ఆ మనిషిమాట మాట్లాడతారే మండీ! అవ

(సశేషం)

జరిగిన కథ

[విజయ, ప్రభాకరం కాలేజీ వార్షికోత్సవంలో మిత్రులు నీలవేణి, బుచ్చిబాబును కలిశారు.

అమ్మకు అనారోగ్యంగా ఉందని లీల టెలిగ్రాం వచ్చింది. విజయ, ప్రభాకరం వెళ్ళారు సుందరరామయ్యగారి రెండవ భార్య సంతానం లీల. విజయ ప్రభాకరంతో కలిసి పట్నానికొచ్చింది —ఇక చదవండి]

చూడాలా?"

ప్రభాకరం విసుక్కుంటూ అన్న మాట లకి బుచ్చిబాబు తగ్గాడు.

"అలాగే బ్రదర్!" మీరజాలిగలనా నీ అనతి స్నేహ..." అని, తర్వాత ఏమనాలో తోచక 'లలాల లలాల' అని అపేశాడు.

"అన్నయ్యా! ఈయన..." లీల అడిగే నరికి ప్రభాకరం నవ్వాడు.

"ఇవ్వటి దాకా వదిలయం చేయనేలేదు కదూ! బుచ్చిబాబని నాకు మంచి ఫ్రెండు. మా కాలేజీలోనే చదువుతున్నాడు"

ప్రభాకరం చెప్పడం ఆపీ అనగానే బుచ్చిబాబు అందుకున్నాడు.

"అంతేకాదు చెల్లెమ్మా! మనం రంగస్థల మార్తాండులం. దేవదాసులాంటి నీ యస్ వేషంవేసి డైలాగులు చెప్పామంటే జనం డంగైపోవాలి!"

"వేరే వేషం వేయడమెందుకు? నీ అవతారం చూస్తేసరిపోదా!" విజయ నవ్వింది.

ఈ అవమానానికి బుచ్చిబాబులోని నటుడు గాయపడ్డాడు. దాంతో బుచ్చిబాబుకి కోపం వచ్చేసింది. "విజయా నన్ను బాత్తిగా తీసేస్తున్నావు!"

"ఉహుఁ - నాకు తీసివేతలు, కూడికలు రావు బాబూ! అదంతా మీ పని!" విజయ బుచ్చిబాబుని ఇంకా ఆటలు పట్టించింది.

"ఊరికేఅన్నారా-ఆడళ్ళనోరూ, తప్పెటా రెండూ ఒక్కటని..." ఉడుక్కుంటూ అన్నాడు బుచ్చిబాబు

విజయ కోపం తెచ్చుకుని మళ్ళా ఏదో అనబోయింది.

"విజయా! కాస్త వూరుకోండి." ప్రభాకరం చెప్పడంతో విజయ బుచ్చి ఇద్దరు మాట్లాడకుండా వూరుకున్నారు.

ట్రాఫిక్ రద్దీగా వుండటంతో ప్రభాకరం, లీల కొంచెం త్వర త్వరగా ముందుకు నడిచాడు. విజయ, బుచ్చిబాబు కాస్త వెనక ఇద్దాడు.

బుచ్చి, తన ప్రక్కనే నడుస్తున్న విజయ వంకఓరగాచూశాడు. లేతాకు వట్టచీర, దానికి మాచింగ్ బ్లౌజ్టు, మెడిలో సన్నటి గొలుసు కాటుక రేఖలమధ్య మిలమిల లాడుతున్న విశాలమైన నేత్రాలు చూడటానికి ఇంపైన రూపం విజయది.

బుచ్చిబాబు బాలా దగ్గరగా తడుతూ గా అమెను చూసేవాడే అయినా అరోజెందుకో విజయసుందరి బాగుందనిపించిం దతనికి.

అనాపే విజయతో అన్నాడు. "మన్వి వ్వాళ కొత్తగా. అదే బాలా బాగున్నావు విజయా?"

విజయ మభారంగా నవ్వి వూరుకుంది.

"దేవిగారి దర్శనమే లభించటం లేదీ మధ్య!" విషూరంగా అన్నాడు బుచ్చిబాబు.

"పరీక్షలు దగ్గర కొస్తున్నా యి కదా! ఎక్కడికీ పెద్దగా వెళ్ళడం లేదు." విజయ వినీవినవడనట్టు జవాబు చెప్పింది. ప్రభాకరం తను మాటలు ఎంతాదేమోనన్న సందేహం అమెని ఒకవక్క పీడి చుతూనే వుంది.

"మళ్ళీ రేపు కలుస్తానా?"

"ఊహుఁ! కుదవటంలేదని మా అమ్మ అడగుంది బాబూ! నేనూను. ఇవ్వాళే నా మా లీల పుణ్యమాని ఇలా వచ్చాం." విజయ భయం ప్రకటించింది.

"వేషాలు వేయకు. అన్నీ వట్టిదే"

"ఛ! విజం. అబుని ఈ నాలుగురోజులు కలుసుకోకపోతే ఏం పోయిందేం?" తనకి ఎదురుగ్గా వస్తున్న కుర్రాడికి తగిలి పైకి ఎంతమెత్తగా మాట్లాడినా, తను అసుకుండా ప్రక్కకు తప్పుకంటూ అంటిగిపోయి.

"నా అబ్బ, వద్దు నీ కర్థమై చావదులే. కానివ్వు" అని బుచ్చిబాబు నాటకీయంగా అన్నాడు.

"అదుగో - అనాడు కాలు జారి లాగులే నా దగ్గర అనవద్దన్నాను. అలా మాట్లాడితే నాకు మహాచెడ్డచిరాకని ఎన్నిసార్లుచెప్పాను!" నసుక్కుంది విజయ

"అలిగితివా, సఖీ ప్రియా. అలుకమానవా! అని ఇలాంటప్పుడే ఎవడో ఆ పాట రాసుంటాడు." బుచ్చిబాబు అన్నాడు.

"నీతో మాట్లాడిమి పోవ!" అంటూ విజయ ముందు నడుస్తున్న ప్రభాకరం దగ్గరికి గబగబ చేరుకుంది.

బుచ్చిబాబుకూడా తొందరగా ముందుకు నడిచాడు

చిత్ర సమీక్ష

పొగరుబోతు

ముంబయిమీద, మనవిమీద నమ్మకం పోయిన వాళ్ళల్లో - పోగొట్టుకున్న దాని స్థానాన్ని నిలబెట్టుకోవాలనే వాళ్ళల్లోనూ వుండేది అత్మాభిమానంతోపాటు పొగరు కూడా.

ఆ విలక్షణలక్షణానికి అగ్రశ్రేణిధారణ గ్లామర్ తోడు చేసి, అన్ని రకాలవాక్చాతురీస్ హంగులు కలగలిపి, అగ్రశ్రేణి దర్శక నిర్మాత శ్రీ టి. ప్రకాశరావు నిర్మించిన రంగుల చిత్రం అనిల్ ప్రొడక్షన్స్ "పొగరుబోతు"

రాజు పొగరబోతు. అలాంటి టిపాంటి పొగరబోతు కాదు ముందు అమ్మాయిల అల్లరిలో చిక్కి, అందులో కథానాయిక వెంటనే నడి అల్లరి చేసిన పొగరబోతు.

అమ్మాయిల విట్టే తెలివిగా, తెగువగా ఎదుర్కొనే పొగరబోతు. అందులోనూ, ఎమ్మార్జ్ మెంటు పార్టీకు ఆ దగ్గర మండి, వడ్డీ వ్యాపారులనుండి సంపన్నిచో హుందాకా ఎవరినీ వదలిపెట్టని పొగరబోతు. ఇక అగ్గిపుల్ల గీకడంటే - ఎక్కడయినా వెలగాల్సిందే. అంతకన్నా గట్టిగా మండే పొగరున్న పొగరుబోతు.

అడుగుకూడా పొగరులోలేమరి చిన్నాన్న అదరణలో పెరిగి మంచి బుద్ధులతోపాటు కాస్తంత అల్లరికూడా నేర్చుకొంది. ఏకంగా కథానాయకుణ్ణే అల్లరి పెట్టింది. పిన్నమ్మ పినవారి తనాన్ని, చెల్లెళ్ళ కొంపెతనాన్ని, పసిగట్టి, చిన్నాన్న మంచితనం చూడలేక ఏ యింటికి కొడలు కావడానికయినా వెనుకాడని పొగరబోతు.

ఏదేమయినా తన అంతస్తుకుతగ్గ అల్లుణ్ణే తెచ్చి చేస్తానని కోటీశ్వరుడి కోసం వెదుకుతున్నాడు ఆ చిన్నాన్న. "ఏమిటా పొగరంటూ పినవారి పిన్నమ్మ, తంపులు పెట్టే తమ్ముడితో కలిసి రక రకాల మాయాజాలం నడుపుతున్న దుబంగం దగ్గర ప్లానువేశాడు. ఆ మాయాజాలంలో వున్న రాజు పెద్ద జాగీర్దారుగా అడుగు చిన్నాన్నని ఆశపెట్టుకున్నాడు.

పొగరుబోతు విడ్డరికి వెళ్ళి - రాజు నిజరస్తు తన్న విషం తెలిసింది. పెళ్ళి ఏర్పాటు మీదనే అల్లరి. ఆ అవమానంతో రాజులో పొగరు మరింత రెచ్చింది. అడుగు వెంట నడిచింది, మంచిగా ఆ పొగరు అణచింది. కానీ కడ్డ ముగియలేదు. పినవారి పిన్నని దుబంగం చేతిలో కీలుబొమ్మయింది. ఆస్తి శేముప్పొంచ్చింది. రాజు పొగరుకు కారణమైనతన చెలరి మాన ప్రాణాలు కాజేసిన కలుషాత్ముడు బెట కోవాడు పొగరుతో పగడు తెలిసిన హీరోహీరోలయ్యాడుఅంతే.

అన్యాయాన్ని, దుర్మార్గాలను ఎదుర్కొనానికి అంతకుమించి రాటుతేలిన మొనగాళ్ళకు మొనగాళ్ళుగా, రౌడీకు రౌడీలుగా కథానాయకుడు దాలా నివిమా కవల్లో చూస్తున్నాం. కానీ వాటి స్థానంలో పొగరు వగరేమిటో చూసింతట్టం, అందు కను గుణంగా అల్లరి, ఆకర్షణ నన్నివేళలను ఏర్పిమూర్చడం ఈ చిత్రం ప్రత్యేకత.

రాజాలో పొగరు సెగలు రక్కించిన చెల్లెలి విషాద ఉదంతాన్ని గుర్తుగా చేస్తూ చివరిదాకా రకరకాల పొగరున్న నన్నివేళాలతోనే కథనం నడిపాడు.

ముక్తుదగా ఓ మూడు పాటలు కూడా పొగరుగానే అల్లరిచేసి, ఆకట్టుకోవాలని చూస్తాయి.

"లేదాయి మొనగాడు", "పైలానుగాళ్ళ చీర కట్టుకున్న చిన్నదీ, కసిగావుంది - కసి కసిగావుంది" అనుకరణ పాటలు రికార్డింగ్ డాన్స్ ల పేరుతో జనాన్ని ఉర్రిస్తాయి - ప్రేక్షకులను ఆకట్టే నన్నివేళలు పేర్చి కూర్చిన చిత్రీకరణలో దర్శకుడు శ్రీ ప్రకాశరావు పటాకులు, పెంకటరత్నం కెమెరా పెటకులు అక్కడక్కడా తనక్కుమంటాయి.

పొగరబోతుగా శోభన్‌బాబు నటనలో పొగరు, ఆ పొగరణచిన, వదరబోతుగా జాజీశ్రీ అభినయంలో ఆకర్షణ వుంది. సత్యనారాయణ, గుమ్మడి. అల్లు రామలింగయ్యల పాత్రలు- అప్రత్యేకతలు వారికి వుండనే వున్నాయ. కొంచెం కొత్తల్లు- పినవారి పిన్నమ్మ సూర్యకాంతం, తన కొంపెపిల్లల్ని పెద్దదివచ్చిన తమ్మన్నల్లాంటి రాజబాబు, రావూకీ చేతుల్లోకూడా అల్లరి పాలవుతుంది. చిత్రంఅంతటా ఇక ఆ తిమ్మన్నలు విజంగా తిమ్మన్నల జాతే నవినిపించేలాగా చేస్తారు.

భమిడిపాటి రాధాకృష్ణ మాటలు హాస్యం పుట్టించే యీ చిత్రానికి పి.వి.రె, కొన రాజు పాటలు, మహాదేవన్ సంగీతంకూడా రంగురంగుల్లో పొగరుంది పై 'పొగరబోతు' కేం తక్కువ: చెప్పండి?

అలాంటి యీ చిత్రాన్ని ఆంధ్రలో కారకరామ బాబు విడుదల చేశారు.

—వీరా



"ప్రేమా - ధర్మమా" చిత్రంలో ఎం. జి. రామచంద్రన్

సినిమా

అన్నపూర్ణలో "చక్రధారి"

కృష్ణవేణి సమర్పించు అశ్వీ ఫిలింస్ కంబైన్స్ వారి భక్తిరస చిత్రం "చక్రధారి" ఆగస్టు 19 వ తేదీ హైదరాబాదులోని అన్నపూర్ణ స్టూడియోలో ప్రారంభమైంది. శ్రీపతి అన్నపూర్ణా, నాగేశ్వరరావు కెమెరా స్విచ్ ఆన్, ఆడిటర్ వెంకటేశ్ క్లాప్‌తో ప్రారంభమైన ఈ మొదటి షెడ్యూలు షూటింగ్ దాదాపు 20 రోజులు జరిగింది ఈ షెడ్యూలులో నాలుగు పాటలు చిత్రీకరింప బడ్డాయి. ప్రధాన తారాగణమంతా ఈ షెడ్యూలులో పనిచేశారు.

నటసామ్రాట్ అక్కినేని నాగేశ్వరరావు, కళాభినేత్రి వాణిశ్రీ, జయప్రద, రామకృష్ణ, సత్యనారాయణ, రాజబాబు అల్లు రామలింగయ్య, రమాప్రభ, పెర్నాతైలెక్కల, ముఖ్యపాత్రధారులైన, ఈచిత్రానికి శ్రీమతి అనురాధా దేవీ నిర్మాత,

వి. మధుసూదనరావు దర్శకత్వంలో తయారవుతున్న ఈ చిత్రానికి అజేయ రచన, కెల్వరాజు కెమెరా, జి కె. వెంకటేష్ సంగీతం, వాలి, కళ. కోదండపాణి గోపాలరావు కూర్పు సమకూడుతున్నారు.

ప్రతినెల 15 రోజుల షూటింగ్ జరిపి అక్టోబర్ నాటికి చిత్రాన్ని పూర్తి చేయాలని నిర్ణయించారు. సమర్పణ శ్రీమతికృష్ణవేణి, నిర్మాత శ్రీమతి అనురాధాదేవి.

అశ్వీ ఫిలిం కంబైన్స్

"మా దైవం" చిత్రంలో రాజనాల, ఎన్.టి. రామారావు

అతి త్వరలో "నీలాకిక్షి"

శ్రీ ఇమ్మడి శేషగిరిరావు సమర్పించు శ్రీ హనన్ ఎన్ ఎంటర్ ప్రైజెస్ వారి "నీలాకిక్ష" చిత్రం విడుదల తేదీ కోసం ఎదురు చూస్తోంది.

తొలిసారిగా జఈర్ష్వ కారద, రామకృష్ణ జంటగా నిండినచిత్రం 'నీలాకిక్ష'.

సత్యనారాయణ, అల్లు రామలింగయ్య రూపిసాళ, శ్యామసుందర్, సాక్షిరంగారావు, మోదుకూరిసత్యం, కె కె. శర్మ, కె విజయ, జయమాలిని, పుష్పకుమారి, విజయరాణి. ప్రధాన పాత్రలను పోషించిన ఈ చిత్రానికి గొల్ల పూడి మాటలను, మహాదేవన్ స్వరాలను, అక్షణగోరె చాయను, భాస్కరరాజు కళను, వీరప్ప కూర్పును సమకూర్చారు. శ్రీ ఎ. ఆర్. యస్. శర్మ నిర్మించిన యీ చిత్రానికి నిర్వహణ రాధాకృష్ణమూర్తి శ్రీఎలిన్స్ విడుదల.

శ్రీ ఎం. బాలయ్య తాజా చిత్రం

అమృతా ఏలింప్‌వారి నాలుగవ చిత్రం త్వరలో తొలి షూటింగు ఆగస్టు 17 వ తేదీన వాహినీ స్టూడియోలో రెండవ ఫ్లోరులో సహజంగా రూపొందింపబడిన "కోళ్ళ వెంకయ్య వివాహప్రహసనం" పై బి మీద ప్రారంభమైంది.

ఆరోజున తొలిషాట్‌లో తల్లి రాజమ్మగా రాధాకుమారి, కూతురు సీతగా జయప్రద పాల్గొన్నారు. ప్రముఖ చిత్ర నిర్మాత, కథా రచయిత, నటుడు శ్రీ ఎం. బాలయ్య, సుపుత్రుడు చిరంజీవి తుంపీరాం ప్రసాద్ కెమెరా స్విచ్ ఆన్ చేయగా కారదా ఎడిటర్ ప్రైజెస్ శ్రీ ఏ ఆనందరావు క్లాప్ కొట్టగా శ్రీ కె ఎస్. ఆర్. దాసు దర్శకత్వంలో తొలి షూటింగు ప్రారంభమైంది. 17వ తేదీ నుండి 18వ తేదీ వరకు జరిగిన ఈరెండు రోజుల షూటింగులో జయప్రద, రాధాకుమారిలతోపాటూ, కోళ్ళ వెంకయ్యగా అల్లు రామలింగయ్య, పి. నాగభూషణం, రావి కొండలరావు, మరియు ఇమిందారు నోకరు పాత్రలలో ఓ అయిదుగురు పాల్గొని నటించారు. ఇన్‌డోర్‌లో శరవేగంగా సాగిన ఈ రెండురోజుల షూటింగు తదుపరి అవుట్ డోర్‌కు సంబంధించిన నన్నివేళలను కూడా చిత్రీకరించటం జరిగింది.

కృష్ణ ప్రధాన పాత్ర ధరిస్తోన్న ఈ చిత్రంలో బాలయ్య, పద్మేంద్రకుమారి, జయలక్ష్మి, పండరీబాయి మున్నగు నటీనటులందరూకూడా నటిస్తున్నారు.

'ఎవరు నేర్పేరమ్మ ఈ కొమ్మకు
పువ్వు నిమ్మని రెమ్మ రెమ్మకు....'

శ్రీ దేవులపల్లి కృష్ణశాస్త్రి కలం నుండి కమనీయంగా అలికిన ఈ పాటను ఆగస్టు 6వ తేదీన విజయాగార్డెన్స్‌లో రికార్డు చేయటం జరిగింది.

ఈ చిత్రాన్ని అతి త్వరలో నే పూర్తి చేసి శ్రీఎలిన్స్ వారి ద్వారా అందజేయాలని ఈచిత్ర నిర్మాతలు శ్రీఆలపాటి నూర్యనారాయణ, శ్రీ మన్నవ వెంకటరావు సంకల్పించారు. శ్రీ ఎం. బాలయ్య, సమర్పించు ఈ చిత్రానికి మాటలు అప్పలాచార్య, సంగీతం: ఎస్. రాజేశ్వరరావు కెమేరా: ఎస్, ఎస్. లాల్, కూర్పు: వీరప్ప, సహకార దర్శకత్వం: కె. రంగారావు, నిర్వహిస్తున్నారు.

"ఒకే రక్తం" చిత్రంలో కృష్ణంరాజు

చరస్

ఈనెల 10 న విడుదల

హైదరాబాదులో. అరుణా ఇరానీ, ధర్మేంద్ర, అజిత్, అంజాదిఖాన్, సుజిత్ కుమార్ మున్నగు వారితో దర్శక నిర్మాత, రవమత రామానంద్ సాగర్ ఈస్ట్‌మన్ కలర్‌లో హిందీలో నిర్మించిన స్వర్గింగ్ విరోధగాథ. సంగీతం లక్ష్మీకాంత్ ప్యారేలాల్, హెచ్. ఆర్. ఎలింప్‌ద్వారా ఆంధ్రలో ఈనెల 10 న విడుదల.



"ఆడవాళ్ళు - అపనిందలు" చిత్రంలో కృష్ణంరాజు, శుభ

విజయవాడలో రిథమ్ వాయిద్య పోటీ ప్రదర్శన

ప్రోత్సాహక కళాకారులను ప్రోత్సహించడానికి గత 3 సంవత్సరాలుగా విజయవాడలో జరుగుచున్న అనేక కార్యక్రమాలలో భాగంగా, రిథమ్ వాద్య పోటీలు 22.8.76వ తేదీ సాయంత్రం 6 గంటలకు విజయవాడ మొగల్‌రాజపురంలోని మధుకళా మంటపంనందు జరిగింది. మొట్టమొదటి సారిగా ప్రేక్షకులు హాజరైన యీ కార్యక్రమానికి శ్రీ ముప్పనేని శేషగిరిరావు (సినీ నిర్మాత) అధ్యక్షత వహించారు. విజయవాణి ఆకాశవాణి కేంద్రం ప్రోగ్రామ్ ఎగ్జిక్యూటివ్ మరియు సినీ దర్శకులు శ్రీ శ్రీరామ్ న్యాయ పరోక్షంగా పాల్గొన్నారు. జాజ్ కాంగ్రెస్, తబలా, డోలక్, మృదంగం మొదలయిన వాయిద్యాలలో మొత్తం 20 మంది యువ కళాకారులు యీ పోటీలో పాల్గొన్నారు.

అనిల్ ప్రసాద్ ఎంటర్ ప్రైజెస్ వారు ప్రేమాయణం చిత్ర నిర్మాత శ్రీ ముప్పనేని శేషగిరిరావు గారిని, దర్శకులు శ్రీ నాగాంజనేయులు గారిని, రిథమ్ పోటీలను న్యాయ నిర్ణేతగా వ్యవహరించిన శ్రీ శ్రీరామ్ గారిని సన్మానించారు. పై పోటీలో గెలుపొందిన విజేతలను శ్రీ నాగాంజనేయులు బహుమతుల నందజేశారు. న్యాయ నిర్ణేత శ్రీ శ్రీరామ్ మాట్లాడుతూ, పోటీలో పాల్గొన్న కళాకారులందరూ సంతృప్తికరంగా తమ నమర్థతను ప్రదర్శించారని, వీరిలో కొందరు సినీకళాకారుల స్థాయిలో నాణ్యతకూడా వున్నారని, అటువంటి యువకులకు అవకాశం వచ్చినపుడు ఆకాశవాణి నుండికూడా ప్రోత్సాహం తప్పక లభించగలదని అన్నారు. శ్రీ కె. నరసయ్య వందన సమర్పణ గావిస్తూ, యీలాంటి పోటీలు నిర్వహించడం ద్వారా యువ కళాకారులు వారి వారి సామర్థ్యాన్ని ప్రదర్శించుకొనడానికి అవకాశం లభిస్తున్నదని అన్నారు.

బహుమతి వివరం

ప్రథమ బహుమతి: శ్రీ రత్నాకరన్ (కాకినాడ) జాజ్ సెట్, ద్వితీయ బహుమతి: శ్రీ యల్. కరుణాకరన్ దాస్ (విజయవాడ) ట్రిపుల్ కాంగోడ్రమ్స్, ద్వితీయ బహుమతి శ్రీ యం. యస్. యస్. సాగర్ (కాకినాడ) కాంగో డ్రమ్స్. కన్సోలేషన్ బహుమతులు శ్రీ యల్. నిరంజన్, (విజయవాడ) తబలా, శ్రీ వి బోములు (కాకినాడ), డోలక్, శ్రీ నిహెచ్. హనుమన్ కాన్ (విజయవాడ) మృదంగం, శ్రీ యం. బాస్కరరావు (విజయవాడ) జాజ్ బహుమతులుగా యివ్వబడ్డాయి.

మోబ్ సర్టిఫికెట్లు అందజేయబడ్డాయి.

"దేవుడు చేసిన బొమ్మలు" నిర్మాత, దర్శకుడు శ్రీ ప్రసాద్ ప్రభృతులకు సన్మానం

శ్రీసదనాల కళామండలి, విజయవాడ వారు ఆగస్టు 29 న తమ మండలిసభ్యులు, వర్తమాన యువ సినీ దర్శకులు శ్రీ హనుమాన్ ప్రసాద్‌కు, యువ సినీ రచయిత శ్రీ జంధ్యాలకు, ఆంధ్ర యూనివర్సిటీ థియేటర్ ఆర్ట్స్, బోర్డు ఆఫ్ స్టడీస్ సభ్యులు శ్రీ ఆకుపల్లిరావుకు అభినందన సభ ఏర్పాటు చేశారు.

శ్రీ హనుమాన్ ప్రసాద్ ని మండలి ఉపాధ్యక్షులు శ్రీ దివ్వెల సిద్ధయ్య సభకు పరిచయం చేస్తూ శ్రీ ప్రసాద్ ప్రతిభంగా దర్శకత్వం వహించిన "దేవుడు చేసిన బొమ్మలు" చిత్రాన్ని పూర్తిగా విజయవాడలో సహజవాతావరణంలో తానే నిర్మించి, బాలామంది స్థానిక నటీనటులకు అవకాశాలిచ్చారని, చిత్రాన్ని ఎంతో దక్కగా తయారు చేశారని అభినందించారు.

శ్రీ హనుమాన్ ప్రసాద్, సమాధానం చెబుతూ తన స్వస్థలంలో తన మిత్రుల మధ్య తనని అభినందించడం తన బాధ్యతల్ని పెంచిందని, ఈ అభినందన్ని పోత్సాహంగా భావిస్తానని అన్నారు.

ప్రముఖ నటులు శ్రీ రావన్నపంతులు సినీ రచయితగా మారిన జంధ్యాలను నాటక రంగాన్ని మర్చిపోవద్దని కోరారు.

తర్వాత శ్రీ అక్కిరాజు పద్మరావుని పరిచయం చేస్తూ శ్రీ రామచంద్ర కాళ్ళప, శ్రీ రావు మంచి సమర్థకులకీ, నాటక రంగానికి కృషి చేసిన వారిలో ప్రముఖులని అన్నారు.

సభకు మండలి అధ్యక్షులు శ్రీ కాకి వెంకటసుబ్బారావు అధ్యక్షతవహించారు.

మండలి కార్యదర్శి శ్రీ పి. వి. డి. వి. ప్రసాదరావు వక్తలను, అతిథులను వేదికపైకి ఆహ్వానించారు.

మండలి సంయుక్తకార్యదర్శి శ్రీ ఎస్. కబీర్‌దాస్ వందన సమర్పణతో సభ ముగిసింది.

సభా నంతరం "బ్రతుకుదాహం" నాటక ప్రదర్శన జరిగింది.



ఈ నెల 10 న విడుదల కానున్న 'వదూవరులు' చిత్రంలో గిరిబాబు



ప్రథమ, ద్వితీయ బహుమతులందుకుంటున్న రత్నాకరన్ (కాకినాడ. జాజ్ సెట్). శ్రీ ఎల్. కరుణాకరన్ (విజయవాడ, ట్రిపుల్ కాంగోడ్రమ్స్)

కొలంబో సమావేశ నిర్ణయాల సమీక్ష

[1 వ పేజీ తరువాయి]

దేశాలకు సలహా యిచ్చారు

నూతన సమ ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు పిలుపు

అలీన రాజ్యాల శిఖరాగ్రసభ ఒక నూతన సమప్రపంచ ఆర్థికవ్యవస్థ ఏర్పాటుకు పిలుపునిచ్చింది. ఆర్థిక సామరస్యం కోసం జరిగే పోరాటంతో రాజకీయ స్వాతంత్ర్యంకోసం జరిగే పోరాటాన్ని విడదీయడం సాధ్యం కాదని శిఖరాగ్రసభ ప్రకటన అభిప్రాయపడింది. వర్తమాన దేశాలు తమ రాజకీయ సార్వభౌమత్వాన్నీ, స్వాతంత్ర్యాన్నీ, తమ ఆర్థిక సార్వభౌమత్వాన్నీ, స్వాతంత్ర్యాన్నీ సాధించుకోవడాని కొక సాధనంగా సమిష్టిగా గుర్తించుకోవడం ముఖ్యం. అంతర్జాతీయ రాజకీయాల్లో ఆర్థిక సమస్యలకే ప్రధానస్థానముంటుంది

మహాసభ ఆర్థిక సార్వభౌమత్వానికి సంబంధించిన మహా తీర్మానాన్ని ఆమోదించింది.

1973 లో జరిగిన అల్జియర్స్ శిఖరాగ్ర మహాసభ దరిమిలా, అలీన రాజ్యాలు తదితర వర్తమాన దేశాలూ ఓ కొత్త అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థకోసం మహత్తరమైన కృషి జరిపాయి. అలీన దేశాలూ, ఇతర వర్తమాన దేశాలూ నూతన ఆర్థిక వ్యవస్థకోసం జరిపిన పోరాటంలో 1974; 1975 నాటి ఐ.రా.స. ఆరవ, ఏడవ ప్రత్యేక సమావేశాలూ 1976 ఏప్రిల్‌నాటి అలీన రాజ్యాల విదేశాంగ మంత్రుల మహాసభ, అన్నిటికన్న ముఖ్యంగా 1976 మేలో జరిగిన అంక్టాడ (ఐ. రా. స వాణిజ్యాభివృద్ధి మహాసభా - ప్రధాన పట్టాలు,అలీన రాజ్యాలూ, తదితర వర్తమానదేశాలూ సమైక్యంగా పోరాడి, అభివృద్ధి చెందిన దేశాలను ఏకాకులను చెయ్యడంలో వ్యూహద్విజయాలు సాధించాయి. అభివృద్ధి చెందిన దేశాలు కృత నిశ్చయంతో, నిచ్చిన కరమైన ఎన్ని ఎత్తుగడలను ఎత్తినప్పటికీ, ఎన్ని వత్తిళ్ళు తెచ్చినప్పటికీ వర్తమాన దేశాలు సమైక్యంగా నిలబడ గలిగాయి. ప్రపంచసంస్థలో అత్యధిక మెజారిటీతో ఎన్ని తీర్మానాలు చేసినప్పటికీ అభివృద్ధి చెందిన దేశాలు వాటిని అమలు జరపడానికి సంసిద్ధంగాలేవు. వర్తమాన దేశాల ఆర్థిక పరిస్థితిలో ఎమంత ఎక్కువ మెరుగుదల కనిపించలేదు. పైగా, కొన్ని అంశాల్లో పరిస్థితి వేగంగా దిగజారిపోతోంది.

వర్తమాన దేశాల విదేశ వాణిజ్య వ్యత్యాసాలు నానాటికీ మరింత అధ్వాన్నమవుతున్నాయి. 1973 లో 12 బిలియన్ డాలర్లు 1200 కోట్ల డాలర్లు - 10800 కోట్ల రూపాయలు)న్న విదేశ వాణిజ్య లోటు,1975కల్లా 40 బిలియన్‌డాలర్ల (40000కోట్ల డాలర్లు.దా 36000కోట్ల రూపాయలకు) పెరిగింది. ఈ మొత్తం 1980 నాటికి 112 బిలియన్ల డాలర్ల (11200 కోట్ల డాలర్లకు అంటే 100800 కోట్ల రూపాయలకు) పెరిగే అవకాశముంది.

వర్ధమాన దేశాలకు ఎడా పెడా నష్టాలు!

వర్ధమానదేశాలు దిగుమతి చేసుకునే వస్తువుల్లో తయారైన వస్తువుల శాతం ఎక్కువ. అటువంటి తయారైన వస్తువుల ధరలు, గత 20 ఏళ్ళ కాలంలో 200,300 శాతం పెరిగాయి. పోతే, అదే కాలంలో వర్ధమాన దేశాలు ఎగుమతి చేసే వస్తువుల ధరలు సుమారు 50 శాతం దాకా పడిపోయాయి. ఈవిధంగా ఎగుమతి దిగుమతి వ్యాపారాలు రెండింటిలోనూ కూడా, అభివృద్ధి చెందిన పెట్టుబడిదారీ దేశాలు వర్ధమాన దేశాలను తీవ్ర నష్టాలకు గురి చేస్తున్నాయి.

అభివృద్ధి చెందిన పెట్టుబడిదారీ దేశాల నుండి సాంకేతిక పరిజ్ఞానాన్ని కొనే సందర్భాల్లో కూడా వర్ధమాన దేశాలకు పెద్దభారంగా తయారై, వాటి వాణిజ్య వ్యత్యాసాలను తలక్రిందులు చేస్తున్నాయి అంచాలే లెక్కల ప్రకారం, సాంకేతిక పరిజ్ఞానాన్ని కొనుక్కోవడానికి అయ్యే వ్యయం పరోక్ష బడ్జెటు 1980 నాటికి 2 000 కోట్ల డాలర్లు 18 000 కోట్ల రూపాయలు) అవుతాయి. అభివృద్ధి చెందిన దేశాలనుండి వర్ధమాన దేశాలు ఉదితంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని కొనుక్కున్నాయి. కానైతే యింతవరకు అటువంటిదేమీ జరగలేదు. ప్రపంచ పైనిక వ్యయం ఏటా 300 బిలియన్ డాలర్ల (రు. 2700000కోట్ల) చొప్పున పెరుగుతోందని అంచనాలు తెలియచేస్తున్నాయి. మొత్తం సైనిక బడ్జెట్లు - అయుధాల ఉత్పత్తికి, నిల్వలు పేర్చడానికి, అయుధాల మేయింటినెన్సుకు, సైనిక బడ్జెట్ల కోసం ప్రయోగాలకు - 1000 బిలియన్ డాలర్లు (సుమారు 9 అక్షర కోట్ల రూపాయలు) అవుతుంది. మొత్తం సైనిక వ్యయంలో 20 శాతం తగ్గించి నట్లయితే, ఆ మొత్తం వర్ధమాన దేశాలయొక్క, అభివృద్ధి చెందిన దేశాలయొక్క లక్షణాన్ని రాబట్టి తీర్చడానికి సరిపోతుందని ఐ. రా. స. నివేదికలు పేర్కొన్నాయి. కానైతే వర్ధమాన దేశాలకు అభివృద్ధి చెందిన దేశాలనుండి చేరే ద్రవ్య వనరులు, 1975 లో, కేవలం 20 బిలియన్ డాలర్లు (1800 కోట్ల రూపాయలు) మాత్రమే:

అభివృద్ధిచెందిన దేశాలచేత, వేగంగా పెడుగుతున్న దుబారాల్వారా, వర్ధమాన దేశాలు అణచిపెట్టబడుతున్నాయి, దోచుకోబడుతున్నాయి. ప్రపంచ బ్యాంకు లెక్కల ప్రకారం, 83 వర్ధమాన దేశాల రుణాలు 1973 అంతానికి 1.19,000 మిలియన్ డాలర్లకు, 1975 నాటికి 1.60 000 మంది 1,70,000 మిలియన్ డాలర్లదాకా (ఒకటి న్నర అక్షరకోట్లరూపాయలదాక) పెరిగింది.

వర్ధమాన దేశాల్లో ప్రస్తుత పరిస్థితి దృష్టిలో పెట్టుకొని, శిఖరాగ్ర మహాసభ మారిన ఆర్థికవ్యవస్థ సంస్థానకోసం, ఒక ఆర్థిక కార్యాచరణ పథకాన్నీ, మిగిలిన అటితోటాటు సప్తాంగాల పథకాన్నీ అమోదించింది.

నూతన ఆర్థిక వ్యవస్థలో, మిగిలిన వాటితో పాటు యీ క్రింది ముఖ్యాంశాలుండాలని శిఖరాగ్ర మహాసభ దిక్సూచిని పేర్కొంది. వర్తమాన దేశాల వాణిజ్య పరతులను మెరుగుపర్చేందుకు, వాటి ప్రాథమిక ఎగుమతి ఉత్పత్తులకు సరిపడ్డిన, గిట్టుబాటైన నిలకడైన ధరలు వచ్చేందుకు గాను యీనష్టపోతున్న వర్ధమాన దేశాలు అంతర్జాతీయ వ్యాపార యంత్రాంగాన్ని పునర్నిర్మించడం; ఒకవొక మానవ అంతర్జాతీయ క్రమ నిర్మాణ ప్రాతిపదికపై ప్రపంచ ఉత్పత్తి మౌలికంగా పునర్నిర్మించడం, ప్రస్తుత అంతర్జాతీయ ద్రవ్య విధానాన్ని తీవ్రంగా మరమ్మతు చెయ్యడం, దాని స్థానంలో, అంతర్జాతీయ కరెన్సీల ప్రముఖ పాత్రను తొలగించి, నిర్ణయాలు తీసుకునే విషయంలో అభివృద్ధి చెందిన దేశాలకూ వర్ధమాన దేశాలకూ మధ్య సమానత్వాన్ని స్థిరం చేసి, విధాన రూపకల్పనలో ఏదో ఒక దేశపు పెత్తనాన్ని నిరాకరించే ఒక కొత్త వ్యవస్థను ఏర్పాటు చెయ్యడం; వర్ధమాన దేశాల స్వాతంత్ర్యాన్ని గౌరవిస్తూ, వాటి మధ్య విభేదాలను తగ్గించి వర్ధమాన దేశాల్లో ఆహార, వ్యవసాయోత్పత్తి సరికరాల ఉత్పత్తిని పెంచేందుకు గాను, అనుకూలమైన షరతులపై తగు మార్పు వనరులను, తగిన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందచెయ్యడం, 1975 లో డాకారులో జరిగిన అలీన రాజ్యాల డిక్లరేషన్ మేరకు చర్చా ఎటుకూసినా నెలకొనే అవరంపడిన దేశాలకు స్వేచ్ఛగా సముద్రాన్ని చేరుకునే హక్కు కల్పించడం.

[సశేషం]

రేడియో

సోమవారం - సెప్టెంబరు 6.
శక 1898 శోభకృత్ భాద్ర 15

హైదరాబాద్ (ఎ)

405.4 మీ. (740 కి. హె.)

6.00 వందేమాతరం; 6.10 భక్తిరంజని; 6.40 సుప్రభాతాలు, 6.45 పొంగం పనులు, 6.55 కవితాంజలి, 7.15 చైతన్యరథం; 7.30 చిత్రసీమ - భక్తతుకారాం, అభిమాన వంతులు, వేములవాడ భీమకవి, పెళ్ళికూతురు, అందాలరాముడు, ఉండిమ్మా బొట్టుపెడతా, సందంటి కాపురం, దేవదాసు; 8.25 జిల్లా సమాచార లేఖ; 8.30 వి. సువ్వతి - వీణ; 12.05 సంగీత సుధ: ఎస్. ఎల్. గాన సరస్వతి - వీణ; 12.20 హిందీపాఠం; 12.40 కార్మికుల కార్యక్రమం; 1.00 చిత్రసీమ - మీనా, కులగౌరవం, గౌరి, పెద్దలు మారాలి, మురళీకృష్ణ, ప్రేమలు-పెళ్ళిళ్ళు; 1.20 పాడి పంట, 5.30 సంస్కృత పరిచయం; 5.45 వి. సరస్వతి - వీణ; 6 05 స్థానిక వార్తలు 6.35 గ్రామలక్ష్మి; 6.55 మాటా మంచీ. 7.15 ఇల్లు-వాకిలి, 7 45 ఈనాటి విషయం, 8 00 మళ్ళీ చిందాం; 8.45 నయనిన్యాసం, 9.30 సంగీత సభ (విజయవాడ నుండి), 10.20 ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీ. (843 కి. హె.)

6.00 వందేమాతరం, 6.10 భక్తిరంజని, 6.45 సూక్తిముక్తావళి, 6.50 పొంగం పనులు, 7.15 చైతన్యరథం, 7.30 సంగీత శిక్షణ (జూనియర్లకు); 7.45 సద్వచనం. 8.25 జిల్లా సమాచారలేఖ, 8.30 మొక్కపాటి అతిథిదేవి - గానం, 11.45 చిత్రతరంగిణి, 12.05వాద్యబృందం, 12.40 కార్మికుల కార్యక్రమం, 1.00 పొన్నా-పొగడ, 1.05 చిత్రతరంగిణి; 1.20 పనిపాటలు, 1.30 మొక్కపాటి అతిథిదేవి - గానం, 2.10 చిత్రతరంగిణి; 5.30 సంస్కృత పరిచయం. 5.45 బిస్మిల్లాఖాన్ బృందం: షహనాయ్, 6.05 కబుర్లు, 6.25 స్థానిక వార్తలు, 6.30 జాతర కథ, భక్తవాణి, 7.00 మార్కెట్ ధరలు, 7.15 వందనీయులు, 7.45 హైదరాబాదు పలే, 8.15 శ్రీధరంగం మ్యాసరీర్, 8.30 వాద్యబృందం, 9.30 భావరి కృష్ణమూర్తి గానం, 10.30 ప్రసార సమాప్తి.

విశాఖపట్టణం

ప్రసారము - I

6.00 వందే మాతరం, సుప్రభాతం: 6.05 భక్తిరంజని. 6.40 ప్రసార విశేషాలు, 6.45 సూక్తిముక్తావళి.

ప్రసారం-II

12.05 మధుమంజరి, 1.05 చిగురులు, 1.30 వెల్లూరి విశ్వనాథ వేణువు

(I, II, ప్రసారాలలో మిగతా కార్యక్రమాలు విజయవాడ వలె).

పనిలోగాని తీరికలోగాని ఆహ్లాదప్రదాయిని!

మజా

MAZA CIGARETTES

ఎప్పుడైనా సరే, ఎక్కడైనా సరే సందర్భోచితమైనది- మజా సిగరెట్టే. ఆనందంలో అనుభూతుల్ని కల్గించేది మజా ఒక్కటే.

ఆంధ్రప్రదేశ్‌లోని ముఖ్య పట్టణాలలో లభిస్తున్నాయి.

QUALITY PRODUCT BY NAVA BHARAT TOBACCO

నవభారత్ టొబాకో కంపెనీ లిమిటెడ్

భారతీయ సిగరెట్లను విరివిగా విదేశాలలో అమ్మేవారిచే తయారి

ASP/NBT/7610

STATUTORY WARNING: CIGARETTE SMOKING IS INJURIOUS TO HEALTH

తాగితాలఫోటో
(ఎలక్ట్రోస్టాటిక్ ఫోటో)
మీ దస్తావేజులు, ప్రాపర్టీలు, జన్మపత్రాలు, డిగ్రీలు, బర్త్ సర్టిఫికెట్లు, పాస్ సర్టిఫికెట్లు, మార్కులిస్టులు, నాన్ లోకలైనవి, పాస్‌పోర్టులు, పార్టిసిపేషన్ డీడ్స్, అసైన్‌మెంట్ ఆర్డర్లు, లిఖిత పూర్వకమైనా ముద్రణ రూపమైనా అప్పటికప్పుడే నిమిషములలో అప్లికేషన్ అవసరంలేని "టూ" కాపీలు తియబడును.
వివరములకు:
కుమార్ ఎలక్ట్రోస్టాట్ : ఫోన్ నెం. 62025
లక్ష్మీజనరల్ స్టోర్సువద్ద, బీ సెంట్‌రోడ్డు, విజయవాడ-2.



ఆదర్శ దంపతుల అనురాగబంధం
నవయువకుల ప్రేమకు ప్రతిరూపం,
ఆంధ్రప్రేక్షకులకు అపురూపకానుక
చిత్రభాను ప్రొడక్షన్స్
వధూవరులు
కథ-మాటలు-పాటలు-కథనం
డి.వేణుగోపాల్
దర్శకత్వం-నిర్మాత
వి.ఎన్.డి.విజయబాబు
సంగీతం: మాస్టర్ వేణు
సెప్టెంబరు 10 వతేది
ఉదయం ఆటతో విడుదల!



ఆంధ్ర: మోకింగ్ ఫిలిమ్స్
కడప: జయశ్రీ ఫిలిమ్స్
నైజాం: శిల్పశ్రీ ఫిలిమ్స్

LATEST SOVIET BOOKS
FOR CHILDREN

S. No.	Title	Amount Rs.Ps.
1.	The Sun Sat Down to sea a Shirt	0–60
2.	The Little Straw Bill	0–70
3.	Clever Masha	0–70
4.	Stork School	0–80
5.	Who is the Strongest	0–80
6.	Good Manners	0–60
7.	The Tale of the Dead Princess and Her Deliverer	1–20
8.	Masha and the Bear	0–40
9.	Friends	0–80
10.	Left in Charge	0–70
11.	Bacho and Gocha	1–20
12.	The Tigers Nephew	0–80
13.	The Elephant	1–00
14.	The Wolf who Song Songs	0–75
15.	Nine White Swans	0–60
16.	Mergen and his Friends	0–90
17.	The Rainbow Book	2–50
18.	The Frog Queen	5–00
19.	Tales of Amber Sea	5–00
20.	The Yellow Hippo	0–40
21.	The Little Clay Hut	4–50
22.	Two Chanti Clears	2–00
23.	The Fisherman and the Gold Fish	0–60
24.	The Lion and the Dog	0–70
25.	The Blue Cup	2–00
26.	The Adventures of Tolya	4–00
27.	A Boy by the Sea	2–20
28.	Ukranian Folk Tales	3–50
29.	When Daddy was a Little Boy	1–20
30.	Kids and Cubs	2–40
31.	The Ant and Astronaut	0–70
32.	Whose is the Sun	0–75
33.	The Fire Bird	3–75
34.	Rainbow Flower	1–00
35.	Dancing Perch ?	0–80
36.	The Sun Princess and her Deliverer	1–00
37	The Fox and the Hare	0–90
38.	The Circus	0–60
39	Magpie – Magpie	0–70
40.	Mousie goes for Water	0–60

Postage Extra
Available with all Leading Booksellers
For Further Particulars
VISALAANDHRA PUBLISHING HOUSE,
VIJAYAWADA - 4.
VISALAANDHRA BOOK HOUSE,
VIJAYAWADA * HYDERABAD
VISAKHAPATNAM & ANANTAPUR

కేన్సరు-3

[సి] ఎక్సరే : 1901లో వాన్ కొనార్డు రాంట్జన్ ఎక్సరేను కనుగొన్న అరు సంవత్సరములలో ఎక్సరే రీయ వారిలో కాన్సరు కలుగుచున్నటు కనుగొనబడినది. ఎక్సరే వలన ప్రమాదములేని ఎముకలోని కంతులు కాన్సరుగ మారును. ఎక్సరేతో పనిచేయు వారిలో ఎముక మూలుగు రక్తసంబంధమైన కాన్సరు, చర్మగతమైన కాన్సరు హెచ్చుగనుండును. అక్షీమియాన్యాధి ఎక్సరే దీపాలమింటు వారిలో మిగిలిన వారికంటె 10 రెట్లు హెచ్చుగనున్నది. అణుధార్మికధూళి యున్న గనులలో పనిచేయు వారిలో ఊపిరితిత్తుల కాన్సరు హెచ్చు. నాగసాకి హిరోషిమాలపై 1945లో ప్రయోగించిన అణుబాంబు వలన లక్షీమియా వ్యాధి విపరీతముగ పెరిగినది. పదిహేనుమంది సంవత్సరములకు యీ రోగము అయిపోయినది. ఒక దశాబ్దము అరువాతగాని యీరోగ వ్యాప్తి తగ్గలేదు. ఎక్సరే చికిత్సపొందిన పిల్లలలో థైరాయిడ్ కాన్సర్లు హెచ్చు

[డి] బొగ్గు : 1775లో బ్రిటిష్ శస్త్రవైద్యుడు పెర్సివల్ పాట్ బొగ్గు మసివలన కాన్సరు కలుగుచున్నదని చిమ్నీలలో మసిని తుడుచువారి (వృషణములపై) ముష్కకోశ చర్మముపై కాన్సరు కలుగుచున్నదని తెలియజేసెను. కాన్సర్ వ్యాధికి అనేక కారక పదార్థము లున్నవని అందులో బొగ్గు మసి ఒకటని విరూపించినాడు. తరువాత 140 సంవత్సరములకు 1915, 918 లలో యామాగత ఇదికవ అను ఇరువురు జపాన్ శాస్త్రజ్ఞులు కుందేటి చెవిపై అరుదు పూసి కాన్సర్ వ్యాధిని కలుగజేసినారు.

[ఇ] కాంగ్రి కాన్సరు :

కాశ్మీరు మిషన్ హాస్పటల్ వైద్యులు 1881 నుండి పొట్ట పై చర్మము మీద, తొడలపై చర్మములను కాన్సరు హెచ్చుగ నున్నట్లు కనుగొనిరి.

ఈ రోగులు చలిదారినుండి తటుకొనుటకు కాంగ్రి (బొగ్గు కుంపటితో నింపిన కుండను వస్త్రలో ఉంచి ఆ వస్త్రను పొట్ట దగ్గర పెట్టుకొందురు)ని ఎల్లవేళల పొట్ట దగ్గర పెట్టుకొందురు. ఇది చర్మములో

నిర్వహణ:
డా॥ బి. వి. ఎల్. ఎన్. రాజు
డా॥ జి. సోమరాజు

కాన్సరు వ్యాధిని కలుగ చేయుచున్నది. అద్దపుబట్ట కాల్చువారి అంగుడులో కాన్సరు కలుగునట్లు, కాంగ్రి ఉపయోగించువారిలో చర్మగతమైన కాన్సరు కలుగుచున్నది. కాంగ్రి కాన్సరు పొడ్డు చుట్టును, తొడలపైన, స్త్రీ స్తనములపైన అనగా కాంగ్రి పేకి తగులుచోటులో కాన్సరు కలుగుచున్నది.

2. మెలనోమ :

పల్లటి పుట్టుమచ్చలు అందరి చర్మముమీదా కనుపించును. ఈపుట్టుమచ్చలు మెలనోమ కాన్సరుగ మారిన అతి ప్రమాదకరమైనదగును, పైకిలేచియుండి వెంట్రుకలతో కూడియున్న పుట్టుమచ్చలు కంటే, వెంట్రుకలులేని నల్లటి పుట్టుమచ్చలలోనే కాన్సరు బయలుదేరును. అరికాలిలోను, అరిచేతియందు, జననేంద్రియములమీద చర్మములోను ఉండే పుట్టుమచ్చలు ప్రమాదకరములు. వీటియందు కాన్సరు బయలుదేరుట హెచ్చు. ఈ పుట్టుమచ్చలలోగాని, ఆ కాలలోని చిరుదురకాయలలోగాని ఏ మార్పు కనిపించినను వెంటనే వైద్య సలహా పొందవలయును ఆలస్యము హాని కలిగించును ప్రమాదమునకు దారితీయును.

3. నోరు :

నోటి భాగములయందు కాన్సరు పాశ్చాత్యులలో కంటె భారతదేశంలో హెచ్చు. పొగాకు, తంబాకు, జరద కిళ్ళీలు నములుట, అద్దపుబట్ట (నిప్పులోనికి ఉంచి చుట్టకాల్చుట) దీనికి కారణములై యుండవచ్చును.

ఇది అలవాట్లకు చెందిన విషయము. ఈ అలవాట్లు మానుట వలన యీ విధమగు కాన్సరు వ్యాధిని నివారింపవచ్చును విరిగిన పంటి కొనవలన నిరంతరము కలుగురాపిడి శ్వేత వలకము వలనాయి రోగము వలనగాని, మరి యితర కారణములవలనగాని ఏర్పడు శ్వేత వలకము కాన్సరు వ్యాధికి

నాందిగ యున్నవి నోటిలో వుండు నిది అయినను జాగరూకులై ఎరకు మానకుండిన కాన్సరేమోనని తగిన పరీక్షలు చేయవలసి యుండును నోటియందు అనేక రోగముల పుండ్లు ఏడుచుండుట సామాన్య విషయ మగుట వలన అశ్రద్ధ అరుగుట కవకాశమున్నది. కాన్సరు దృష్టిలో నిడుకొని చికిత్స జరుపవలసి యున్నది. ముక్కలీని పరీక్ష చేయించవలసి యుండును నోటి యందలి భాగములలో ఇగళ్ళు లోదవడ, పెదిమలలో కాన్సరు త్వరలో హెచ్చు మిగిలిన భాగములలో అంగుడు, గళము, గొంతు మున్నగు వాటియందు కాన్సరు పుండులలో హెచ్చు తాంబూలములో తమల పాకు, వక్కపొడి, సున్నము సుగంధ ద్రవ్యములుపుండును. కొందరు పొగాకుకూడ కలుపుదురు. తమల పాకులను, పొగాకులను కాన్సరును కలుగచేయు పదార్థము లున్నవి. అద్దపుబట్ట (నిప్పు లోపల నుంచి పొగ (బొగ్గుల) వలన అంగుడిలోను.

వైద్యవిజ్ఞానం

పొగాకు బొగ్గును పెట్టి యుంచుట వలన దవడలపై భాగమునందు. చుట్టను ఎల్లప్పుడు పెదవుల నివరలందు అదిమినట్టి యుండుట వలన పెదవి నివరలందుకాన్సరు బయలుదేరును

(1) పెదిమలు : పై పెదవిలో కాన్సరు చాల అరుదు. పెదవి కాన్సరు నూటికి 99 క్రింది పెదవిలోనే బయలు దేరును పెదవి చివరి భాగము వగులుట, పొడిగాయుండి తెల్లటి రంగు కలిగియుండుట మునుముందు కనుపించుట, క్రమముగ పుండు ఏర్పడును. ఈ కాన్సరు చాల నెమ్మదిగ పెరుగును, నొప్పియుండదు ఎండ్ల తరబడి ఇతర అవయవములకు ప్రాకకుండి కాన్సరు స్థానికముగ అల్పజనే యుండును ప్రథమ దశలో శస్త్రచికిత్సవలన, కరెంటువలన తగ్గిపోవును. కండ్లకుదురుగ కనిపించు ఈ కాన్సరును నిర్వాణ చేయుట సులువు. అశ్రద్ధ వలన ముదరబెట్టుట హానికరము.

2. ఇగురు : ఇగుళ్ళలో కాన్సరు అరుదైనప్పటికిజ్ఞాపకముంచుకొనవలయును. ఇగుళ్ళలో కలుగు పుండు అని భావించుట వలన ప్రథమ దశలో రోగ నిర్ధారణ సరిగా జరుగదు ఆ పదటిని పెరికివేయుటవలన పుండు మానుటకు బదులు అల్పరీతులని పెరుగును అశ్రద్ధ చేసిన చికిత్స దుస్సాధ్యమగును.

3 నోటిలో క్రింది భాగము: నొప్పి ఏమియులేని కారణమువలన రోగ నిర్ధారణలో జాప్యము జరుగును. ప్రమాదముగ నోటి అడుగు భాగమునందు గట్టిపడి కడుపు కట్టును. క్రమముగ పుండుపడి దుర్వాసనము పెరుగును.

4. దవడ లోపలి భాగము :

ఈ కాన్సరు చాల హెచ్చుగ కనుపించు అకు పొగాకు వేసిన తాంబూలమును హెచ్చుగా వేసి చుదుపే కారణము మనదేశములో యీ కాన్సరు హెచ్చుగ యున్నది ముందు శ్వేతపొరయొకటి బయలుదేరును. దవడలలో కడుపు కట్టుట వగులుట శ్వేతపొరలేర్పడుట, జరిగిన వెంటనే శ్రద్ధ తీసుకొనవలయును, కాన్సరు కాదని నిర్ధారణ జరిగిన కాని అశ్రద్ధ ప్రమాదము తెచ్చును.

5 తాలువు : కఠిన తాలువు మృదుతాలువు అని తాలువు రెండు భాగములుగ యున్నది కఠినతాలువులో కాన్సరు అరుదు. పగులును, వల్ల పుండుగను బయలుదేరును. వాటిక వరకు తగులుచుండుట వలన త్వరగా తెలుసుకొందురు. చాల అరుదుగుగ వృద్ధి చెందును. అంత ప్రమాదమైనదికాదు మృదు తాలువులో కచ్చు కాన్సరు త్వరితముగ మిగిలిన అవయవములకు ప్రాకును, చాల తరచు వచ్చు కాన్సరిది. చాల ప్రమాదకరమైనది. (సశేషం)

అద్వితీయ భారతీయ వస్తాదులు

బుట్టాసింగ్, గంగా పహిల్వాన్, గులాం మొహియుద్దీన్

భారత దేశానికి ప్రపంచములో మల్లయుద్ధ రంగానికి అంతర్జాతీయ ఖ్యాతి వచ్చినది గులాం పహిల్వాన్ మరియు కరీం పహిల్వాన్‌లతో. దీనిని పటిష్టం చేసినవారు పై ముగ్గురూను.

1907 లో బుట్టాసింగ్, గంగా పహిల్వాను ఇంగ్లండు పర్యటించారు. వీరిద్దరూ తమ ప్రజ్ఞా పాటవాలను ప్రదర్శించి మల్లయుద్ధ రంగంలో భారతీయులది అగ్రస్థానం అని పాశ్చాత్యులచేత అనిపించారు. బుట్టాసింగ్ తనకు 44 సంవత్సరాల వయసు వచ్చిన తరువాత గూడ తన బలమును, చతురతను అభివృద్ధి పరచుకున్నాడే గాని ఏమాత్రము తగ్గనివ్వలేదు ఈ వయసులో గూడ అనేక మందిని ఓడించాడు.

1908లో తిరిగి బుట్టాసింగ్, గంగాలు అట్టేటి లియా, పిడ్రిలు పర్యటించారు. అప్పటి ప్రపంచ ఛాంపియన్ అయిన క్లారెన్స్ వెబ్‌ర్ కొత్త కొత్త వాడు వచ్చాడు. వారిలో అగ్రగణ్యుడుగనూ, పాత రోషాన్ని, శక్తిని పదలలేక యువతనాన్ని ఎదిరించిన ఏకైక వ్యక్తి వస్తాద్ గులాంమొహియుద్దీన్. ఇతనిది స్వస్థలం లాహోర్. యువకులతో గామాకి పరిచయ జోడి ఇండియాలోనే కాదు ఆ ప్రపంచంలోనే లేకపోయారు. ఆ సమయంలో మొహియుద్దీన్ ఛాలెంజ్ చేశాడు. అనేక వ్యాయామాలు వీరిద్దరూ తలపడ్డారు గామాయే అన్నిటియందూ విజయం సాధించాడు వీరిద్దరికి చివరబోటి 1909 డిసెంబరు 23న జరిగింది. దీనియందు గామా మొహియుద్దీన్‌ని ఓడించటానికి తన ప్రాణం తోక కొచ్చింది.

గామా అసలు రంగంలో ప్రవేశించకముందు మొహియుద్దీన్ అనేకమంది హేమాహేమీలను చిత్తు చేశాడు. ఒకరే ఎల్లకాలం ఉండలేరు గదా.

వెంపటి ఉమామహేశ్వరం

3 వ,వారం
హరిప్రసాద్ కంబైన్స్
పారుగింటి పుల్లకూర
మాటలు: బొల్లిముంత శివరామకృష్ణ
సంగీతం: చక్రవర్తి
కెమెరా పి.భాస్కరరావు
కూర్పు: అంకిరెడ్డి
కళ: మోహన
నిర్వహణ: డి ప్రసాదరావు
దర్శకత్వం: వి.మధుసూదనరావు
నిర్మాత: అట్లూరి హనుమంతరావు
అన్నపూర్ణా ఫిల్మ్స్ ANNAPURNA PUBS

మీరు చవిచూసే ప్రతి హనీ బీ బ్రాంది
గుటకలోనూ ఫ్రాన్సు యొక్క చిన్న భాగం ఉంది



హనీబీ బ్రాంది చవిచూడండి. ఒక్కసారి
ఫ్రాన్సుకి వెళ్ళిన అనుభవాన్ని పొందండి
హనీ బీ బ్రాంది
మార్కెట్ చేయువారు హెచ్.బర్జెస్ లిమిటెడ్
CP/HBB/2 Tel.

విశాలాంధ్ర పత్రికా సంస్థ నిర్వహణలో ప్రింటర్స్ అండ్ పబ్లిషర్స్ టి వెంకటేశ్వరరావు ఎడిటర్ : పి రాఘవాచారి. ముద్రణ : విశాలాంధ్ర ప్రెస్, విజయవాడ-520004 R. No. 1138/57

ప్రకటన

కామర్స్, పాలిటిక్స్‌లో జూనియర్ లెక్చరర్స్ మరియు సివిక్స్, కెమిస్ట్రీ బోటనీ, జువాలజీ, జియాలజీలో డిమాన్‌స్ట్రేటర్స్ పోస్టులకు అర్హులైన అభ్యర్థుల నుండి (50% కంటే ఎక్కువకాకుండా రావాలి) దరఖాస్తులు కోరబడుచున్నవి దరఖాస్తులు ప్రిన్సిపాల్‌గారికి 15.9.1976 నగాని ఆ లోపుగాని చేరునట్లు పంపాలి దరఖాస్తు కాపీని డి. ఇ. ఓ. గుంటూరు మరియు రిజిస్ట్రార్, ఆంధ్ర యూనివర్శిటీ, వాల్తేరు వారికి రిజిస్టర్‌పోస్టులో పంపాలి అభ్యర్థులు యి.ఎస్. ఆర్. కాలేజి, తెనాలిలో 19.9.76 న ఉదయం 10.00 గంటలకు ఇంటర్‌వ్యూకు హాజరు కావాలి. టి. ఎ మరియు డి. ఎ. లు చెల్లింపబడవు

ప్రిన్సిపాల్
వి. ఎస్. ఆర్. కాలేజి
తెనాలి (గుంటూరుజిల్లా.)

మ॥ విశాఖపట్నం 1st Addl
డి॥ మున్సఫుకోర్టులో
O. S. 731/76

Between :
Sri Duri Kamamma Choultary represented by its Executive officer — వాది
And:
M/S Goldcup iceoream represented by its manager Sri K. Viswanadham — ప్రతివాది

మీరు యివ్వవలసిన యింటిఅద్దె రాబట్టే నిమిత్తం వాది మీపైని కోర్టులో దావాతెచ్చియున్నారు. వదరుదావాలో ప్రత్యుత్తరము చెప్పగలందులకు తేది. 25.9.76 నగల 11 గంటలకు వ్యక్తిగతంగా లేక వకీలుద్వారా లేక వ్రాతపూర్వకముగా వకీలుద్వారా లేక పరీక్షకు ఏజంటు మూలముగా ఈ కోర్టులో హాజరయ్యేదట్లు యిందువల్ల నీకుఆజ్ఞాపించడమైనది. పై తేదీన నీవు హాజరుకాకుండా తప్పిపోయే యెడల నీ వరోక్షముందు ఆ వ్యాజ్యమును విమర్శచేసి తీర్మానింపడమవునని నీవు తెలుసుకోవలసినది.

B. Gouri Sankara Raju
Advocate for Plaintiff.

ఫారెస్టు కన్సర్వేటరు ఆఫీసు
ఖమ్మం
ఆర్. సి. నెం M4/6322/76
తేది, 20.8 1976

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము,
అటవీ శాఖ

వేలపు ప్రకటన

ఇందు మూలముగా తెలియ జేయునదేమనగా, ఖమ్మం ఫారెస్టు వర్కిల్ నందలి వెదురు కూపులు, 4.9.1976న తేది ఉదయం 11 గం॥ నుండి కొత్తగూడెం లోని ఫారెస్టు ఆఫీసు హాలులో తప్పకుండ ముందస్తు డివిజనల్ ఫారెస్టు ఆఫీసర్ చే బహిరంగ వేలము. చేయబడును. ఇందుకు వివరములు కావలసినవారు డివిజనల్ ఫారెస్టు ఆఫీసర్ల నుండి పొందవచ్చును

ఫారెస్టు కన్సర్వేటరు
ఖమ్మం సర్కిలు
తేది, 20.8.1976

DIPR 1045/76

రేపల్లె మునిసిపాలిటీ

టెండరు నోటీసు

Roc .No. 4509/76 c 3
తేది 2-9-76

రు 1,81 100/- లు విలువగల 305రోడ్లు మొదలగు పనులు చేయుటకుగాను ముని సిపల్ రిజిష్టరు కంట్రాక్టర్ల నుండి నిర్ణీత ఫారములో సీలు వేసిన టెండర్లు మున్సిపల్ కమిషనరు మరియు స్పెషల్ ఆఫీసరుగారికి గాని లేక వారి అనుమతి పొందిన వారికి గాని ది. 25.9.76 న తేదీ సా॥ 4.00 గంటల వరకు స్వీకరింపబడి అదేరోజు సా॥ 4.30 గంటలకు అప్పటికి హాజరుగా నున్న కంట్రాక్టర్ల సమక్షమున తెరవబడును. టెండరు షెడ్యూల్సు ది 24.9.76 న తేదీ సా॥ 4.00 గంటలలోగా నిర్ణీత బోదు మున్సిపల్ ఆఫీసులో చెల్లించి పొందవచ్చును టెండరు ధరావతులు ది 24.9.76 సా॥ 4.00 గంటలలోగా మున్సిపల్ ఆఫీసులో చెల్లించి సవరణ రశీదులను టెండరు ఫారములకు జతచేసి దాఖలు చేయవలెను ఏ కారణములుచూపకయే టెండర్లు అంగీకరించుటకు లేదా నిరాకరించుటకు హక్కులు కంట్రాక్టు కమిటీ వారికి పూర్తి అధికారము కలదు చెక్కులుగాని డ్రాఫ్టులు గాని స్వీకరింపబడవు. ఇతర వివరములు ఆఫీసు ఎని చేయు వేళలో తెలుసుకొనవచ్చును.

(సం) ఎస్ రామమోహనరావు
కమిషనరు ఇన్‌ఛార్జి

సెప్టెంబర్ 8 న రాష్ట్ర రాజధానిలో స్కౌట్స్, గైడ్సు ప్రదర్శన

హైదరాబాద్, సెప్టెంబరు 3

రాష్ట్రపతి శ్రీ ఫక్రుద్దీన్ అలీఅహ్మద్, ఆయన సతీమణి శ్రీమతి అబిదా అహ్మదల గౌరవార్థం రాష్ట్ర రాజధానిలో భారత్ స్కౌట్స్ అండ్ గైడ్సు ప్రదర్శన సెప్టెంబరి 8 వ తేదిన జరుగుతుంది.

భారత్ స్కౌట్స్ అండ్ గైడ్సు జాతీయ అసోసియేషనకు రాష్ట్రపతి చీఫ్ పాట్రన్.

ప్రదర్శనలో అందనగార్లైన విద్యాసంస్థలకు చెందిన దాదాపు రెండు వేలమంది స్కౌట్సు, గైడ్సు పాల్గొంటారు.

ఈ సందర్భంలో జరిగే సభకు ఆంధ్రప్రదేశ్ భారత్ స్కౌట్సు అండ్ గైడ్సు పాట్రన్, అధ్యక్షులు గవర్నరు శ్రీ ఆర్. డి. భండారే, అధ్యక్షత వహిస్తారు

స్కౌట్సు అండ్ గైడ్సు సర్టిఫికెట్లను యీ సందర్భంలో రాష్ట్రపతి పంపిణీ చేస్తారు.



సన్మానానికి సమాధానం చెబుతున్న మంత్రి శ్రీ హనుమయ్య: వేదికపై కుడినుండి ముందువరుసలో శ్రీయుతులు కొల్లి పావన వీరరాఘవరావు, నారాయణస్వామి నర్సింగరావు, శేషావతారం, రమూహనుమయ్య, వెంగళరావు మునయ్య, శేషగిరిరావు

రాష్ట్రాభివృద్ధికి యథాశక్తికృషి

విజయవాడ సన్మాన సభలో నూతన మంత్రులు, పి. సి. సి. నాయకుల అభిభాషణ

విజయవాడ, సెప్టెంబరు 4

20 అంశాల ఆర్థిక కార్యక్రమం అమలు ద్వారా సమాజంలోని వెనుకబడిన ప్రజలకు న్యాయం చేకూర్చడానికి, రాష్ట్రాన్ని సర్వతోముఖంగా అభివృద్ధి చేయడానికి ప్రయత్నిస్తామని నూతన మంత్రులు శ్రీయుతులు చేబ్రోలు హనుమయ్య, పరకాల శేషావతారం, యర్రా నారాయణస్వామి నేడిక్కడి చెప్పారు.

విజయవాడ అజిత్‌సింగ్ నగరం అధ్వర్యాన నూతన మంత్రులకు, రాష్ట్ర కాంగ్రెసు అధిష్ఠాన కమిటీ అధ్యక్షులు శ్రీ తాడేపల్లి మునయ్య, ప్రధాన కార్యదర్శి శ్రీ కొల్లి పావన వీరరాఘవరావు, రాష్ట్ర యువజన కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ కొమ్మినేని శేషగిరిరావుకు నేడిక్కడ జరిగిన సన్మానానికి కృతజ్ఞతలు తెల్పుతూ వారు పై హామీ ఇచ్చారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు ప్రసంగిస్తూ రాష్ట్ర అభివృద్ధికి ప్రజల సంక్షేమానికి కాంగ్రెసుపార్టీ, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయన్నారు.

ప్రత్యేకంగా ఒక హరిజనుడు ముఖ్యమంత్రి అయిన మనత మన రాష్ట్రానికే దక్కిందని, ప్రస్తుతం రాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షులుగా హరిజనుని నియమించిన మనత మనకే దక్కిందని ఆయన అన్నారు.

సన్మాన సభకు కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాలమంత్రి శ్రీకొత్తరఘురామయ్య అధ్యక్షత వహించారు.

పి. సి. సి. అధ్యక్షులు శ్రీ తాడేపల్లి మునయ్య ప్రసంగిస్తూ ప్రజలందరికీ 20 అంశాల ఆర్థిక కార్యక్రమం అమలు ద్వారా కలిగే ఫలితాలను అందించేందుకు కాంగ్రెసు కార్యకర్తలు కృషి చేయాలని కోరారు.

రవాణా మంత్రి శ్రీ చేబ్రోలు హనుమయ్య మాట్లాడుతూ యీ మంత్రి పదవి తనకు "పరిప్రసాదంగా" వచ్చిందని, రాష్ట్రంలో రవాణా సౌకర్యాలను అభివృద్ధి చేయడానికి సాధ్యమయినంత మేరకు కృషి చేస్తానన్నారు.

ఆహార పరిశ్రమల మంత్రి శ్రీ నారాయణస్వామి మాట్లాడుతూ రాష్ట్రాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చెయడానికి ఎన్నో అవకాశాలు వున్నాయని, ఆహార పరిశ్రమల స్థాపనకు పెట్టుబడులున్న పారిశ్రామికవేత్తలు ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు.

గ్రామీణాభివృద్ధి శాఖమంత్రి శ్రీ శేషావతారం మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రాంతీయ అసమానతలను తొలగించి అందరినీ సమానంగా అభివృద్ధి చేయాలని, గ్రామాలలో సన్నకారు రైతుల ఆర్థిక స్థితిగతులు, జీవన ప్రమాణాలు మెరుగుపరుచుట కృషి చేయాలని అన్నారు.

రాష్ట్ర యువజన కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ కొమ్మినేని శేషగిరిరావు, పి. సి. సి ప్రధాన కార్యదర్శి శ్రీ కొల్లిపావన వీరరాఘవరావులు ప్రసంగించారు

శ్రీ రమూహనుమయ్య ప్రసంగిస్తూ ప్రధాని 20 అంశాల కార్యక్రమాన్ని పక్కాగా అమలు జరుపుతున్న రాష్ట్రాలలో ఆంధ్రప్రదేశ్ ప్రథమ స్థానాన్ని ఆక్రమిస్తోందన్నారు.

చేర్పాటు ఉద్యమాలవల్ల రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధికి ఆటంకం కల్గిందని ప్రస్తుతం రాష్ట్ర ప్రజలు అన్ని విషయాలలో ఐక్యంగా మసలుతుండడంవల్ల ఆయన సంతోషాన్ని వ్యక్తం చేశారు.

నూతన మంత్రులు, పి. సి సి అధ్యక్ష కార్యదర్శులను అభినందిస్తూ రాష్ట్ర పి. సి. కార్యదర్శి శ్రీ వై. ఎర్రపరెడ్డి కృతజ్ఞతాభినందనలు తెలిపారు.

రు. 25 కోట్ల వ్యయంతో రుతుపవనాల అధ్యయనం

కాకినాడ, సెప్టెంబరు 4

రుతుపవనాల గతులకు సంబంధించిన అందనాలను మెరుగుపరచి అనావృష్టి, వరదలవల్ల జరిగే నష్టాన్ని తగ్గించేందుకు వచ్చే సంవత్సరం మే నెలనుండి రుతుపవనాల అధ్యయనాన్ని చేపట్టనున్నారు.

జాతీయ రక్షణసంస్థ, దేశంలోని కొన్ని విశ్వవిద్యాలయాలు భారత వాతావరణ పరిశోధనశాఖ ఈ కార్యక్రమాన్ని చేపడితాయని ఆంధ్ర విశ్వవిద్యాలయం వాతావరణ సముద్ర శాస్త్రాల శాఖ ద్వారా తెలుస్తూవున్నది.

రుతు పవనాలు - రుతు పవనాల పరిశోధన మానెక్స్ 79" అను పేరుతో ప్రారంభిస్తున్న ఈ ప్రాజెక్టుకు మూడు సంవత్సరాలలో రు. 25 కోట్లు వ్యయమవుతుంది అంతర్జాతీయ వాతావరణ పరిశోధనా కార్యక్రమంలో భాగంగా ఈ ప్రాజెక్టును చేపట్టనున్నారు కేంద్ర పౌర విమానయాన శాఖ ఈ పథకానికి అమోదం తెలియజేసింది.

భారత వాతావరణ పరిశోధన విభాగంతో పాటు, రక్షణ శాఖ హైదరాబాదులోని సెమినర్ రిమోట్ సెన్సింగ్ ఏజన్సీతో సహా శాస్త్రీయ, సాంకేతిక శాఖ, భారత అంతరిక్ష పరిశోధన సంస్థ, ఐ ఐ టి, భారత సముద్ర శాస్త్ర సంస్థ శాఖ పరిశోధన సంస్థ, ఐ ఐ టి, ఢిల్లి, ఆంధ్ర విశ్వవిద్యాలయాలు, బెనారస్ హిందూ యూనివర్శిటీలు ఈకార్యక్రమంలో పాల్గొంటాయి.

హిందూపురంలో పుస్తక ప్రదర్శన

హిందూపురం, సెప్టెంబరు 4

అనంతపురం విశాలాంధ్ర బుక్ హౌస్ వారిచే హిందూపురంలో టూరిస్టు లాడ్జి నందు ఏర్పాటుచేయబడిన పుస్తక ప్రదర్శనను స్థానిక కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ కె. సుబ్రహ్మణ్యం ప్రారంభోత్సవం చేశారు.

ఈ పుస్తక ప్రదర్శన నెటివరకు కొనసాగింది 10 శాతం ప్రత్యేక తగ్గింపు యివ్వబడుతుంది

డా॥ రామమనోహర్ ముఖ్య అతిథిగా విచ్చేసి, ఈ పుస్తక ప్రదర్శన ప్రాముఖ్యతనువివరించి విద్యార్థులకు అభినందనలు తెలిపారు. శాలూకాకమ్యూనిస్టునమిక కార్యదర్శి శ్రీ వై. ఎర్రపరెడ్డి కృతజ్ఞతాభినందనలు తెలిపారు.

భారత్‌కు స్వాధీనం అధ్యక్షునికృతజ్ఞతలు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 4

నాంబియా విముక్తి పోరాటానికి పాటుపడిన సహాయాన్ని అందచేస్తున్నందుకు భారత దేశానికి నైజీరియా ఆధ్వర్యం ప్రజల సంఘటన [స్వాపో] అధ్యక్షులు కామ్రేడ్ సామ్ నుజోమా కృతజ్ఞతలు తెలియజేశారు.

నాంబియాలో జరిగిన ఒక సభలో ఆయన మాట్లాడుతూ పై విధంగా తెలియచేశారు

నాంబియాలోని విదేశాల హైకమిషనర్ శ్రీ కె. శ్రీనివాసన్ ఈ సభలో 40 పైచిలుకు వాద రక్షణను ఆయనకు అందజేశారు

స్వేచ్ఛా స్వాతంత్ర్యాల కోసం పోరాడుతున్న నాంబియా ప్రజలకు విస్మరించలేని ఆదర్శాత్మక సంఘీభావంగా వాస్తవిక సహాయాన్ని అందచేస్తున్నందుకు ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరా గాంధీకి భారత దేశ ప్రజలకు స్వాపో తరుపున కృతజ్ఞతలు తెలియచేస్తున్నామని నుజోమా అన్నారు.

దక్షిణాఫ్రికా జాతీయ కాంగ్రెస్ పాపను ప్రభుత్వానికి వ్యతిరేకంగా జాతి జరుపుతున్న పోరాటానికి భారత దేశం తన దౌత్యపరమైన కొనసాగింపు గురించన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

ప్రత్యేక తపాలా బిళ్ళ

న్యూఢిల్లి, సెప్టెంబరు 4

ప్రముఖ హిందీ రచయిత భారతేందు హరిశ్చంద్ర గౌరవార్థం సెప్టెంబరు 9 వ తేదీన తంతి తపాలా శాఖ ప్రత్యేక తపాలా బిళ్ళను విడుదల చేయనుంది.

25 పైసల విలువగల ఆ తపాలాబిళ్ళపై హరిశ్చంద్ర బొమ్మ వుంటుంది.

అడ్వొకేట్ల బిల్లు పార్లమెంటు ఆమోదం

న్యూఢిలి, సెప్టెంబరు 4

బొంబాయి, కలకత్తా హైకోర్టుల్లో కలకాలంనాటి అడ్వొకేట్లు సొలిసిటర్ల ద్వంద్వ పద్ధతిని రద్దుచేస్తూ తద్వారా లిటిగేషను ఖర్చులు తగ్గించే బిలును పార్లమెంటు నిన్న ఆమోదించింది.

బిల్లుకు నిన్న లోక్‌సభలోనూ, నిన్న రాజ్యసభలోనూ ఆమోదంలభించింది. 1977 నుండి దేశంలో న్యాయవృత్తి చేపట్టే వారి తరగతి - అడ్వొకేట్లు - ఒకటే ఉంటుంది.

బార్ కౌన్సిల్‌లో ప్రస్తుతం ఉన్న ఎన్నికల పద్ధతికి బదులు అధ్యక్షుని, ఉపాధ్యక్షుని నామినేషన్‌కు అవకాశం ఇచ్చిన అంశాన్ని వర్సలో శ్రీ ఆర్. డి. భండారీ వ్యతిరేకించారు.

బార్ కౌన్సిల్ ఎన్నికలు జరిగినపుడు డబ్బు పంచుట రంగంలోకి దిగుతున్నాయనీ మొత్తం బార్ కౌన్సిల్ విలువగానూ, ఆర్థంగానూ దిగజారిపోతోందని న్యాయశాఖ స్టేట్ మంత్రి డాక్టర్ సయీద్ మహమ్మద్ చెప్పారు.

మార్కెట్ ధరలు

విజయవాడ, సెప్టెంబరు 3

విజయవాడ అవిడెంట్ మార్కెటింగ్ డైరెక్టర్ నేడు అందజేసిన 3-9-76 నాటి లోపు వరలు క్వింటాల్ నకు పంచి కర్చులు, పన్నులు మినహా)

ధాన్యం

	మహారి.	అక్కుమ్
విజయవాడ	100.00	84.00

బియ్యం

విజయవాడ	165.00	153.00

అపరాలు

	కందులు	మినుములు
విజయవాడ	145.00	30.00
రాజమండ్రి	140.00	290.00
గుంటూరు	140.00	280.00

	పెసలు	శనగలు
విజయవాడ	120.00	140.00
రాజమండ్రి	150.00	—
గుంటూరు	125.00	120.00

వేరుశనగ

	పప్పు	మానె
విజయవాడ	—	120.00
నంద్యాల	—	—

బెల్లం

	1వ రకం	2వ రకం
అనకాపల్లి	255.50	234.50

కాదేపల్లి గూడెం — —

ధనియాలు

విజయవాడ	600.00

బొంబాయి

బంగారాంపాండి 10 గ్రాముల	635.0
వెండి ప్యాటి (కిలో)	1194.00

విద్య

పోస్టలుకోర్సులు-ప్రయివేటుగా పాసవండి. '77 నం॥ P U.C. : 8 వ తరగతిచదివిన వారు మరియుS.S.C. పైబడి నవారు అర్హులు

B. A. B. com : P. U. C. లేదా Inter పైబడి నవారు అర్హులు. B.Ed., M Ed., M. A., M. com, M. Sc. (Maths) Direct Final డిగ్రీ పాసయినవారు అర్హులు.

కోర్సులన్నియు ప్రభుత్వము వారిచే గుర్తింపబడినవి. ప్రాస్పెక్టస్: రు. 3/- (M. O. ద్వారా).

బాంచి మేనేజరు, ఉషా ఈవెనింగ్ కాలేజి, కనకదుర్గా రెసిడెన్సీ, తట్టి వర్తి బంగాలా పెనుక ప్రకాశంరోడ్డు, విజయవాడ.2

హెడ్డాఫీసు: బాంబరు, మద్రాసు-45. మా బ్రాంచీలు: టూటీనీర్కు పాలం బెంగుళూరు.28, బకారంరోడ్, హైదరాబాదు.48.

బీర్ధ వ్యాధులకు, ఉత్తమ బీర్ధ వైద్యం!

హస్త ప్రయోగం, అంగము బిగ్గపై అవసర కలిమంకు అసంతృప్తి, నుక్లీప్రస్థము, నపుంసకత్వము, హెర్నియా, చర్మవ్యాధులు, పోస్టుబ్రోకూడా పైద్యం చేయబడును. వలిలజము (బుట్టు), మూత్ర వ్యాధులు ఆపరేషన్ లేకుండ. రండి.

డా॥ దేవర, బోర్ 551, మూలాడి, గుడివాడ, తెనాలి. బ్రాంచ: 9-పి, శివాలీ స్ట్రీట్, మద్రాసు-17.

కొనుగోలుదారుల భద్రతే మాలక్ష్యం!

లక్ష్మీజనరల్‌స్టోర్స్
బిసెంట్‌రోడ్, విజయవాడ.



నమ్మకం, నాణ్యత, గ్యారంటీ!
వెండిజరీ పట్టు చీరెల
సప్లయి మా ప్రత్యేకత!

పాక్ నుండి వచ్చిన భారత జాతీయులకు పరిహారం చెలించే పథకం పునః పరిశీలన

రాజ్యసభలో వాణిజ్యశాఖమంత్రి శ్రీడి.పి. ఛటోపాధ్యాయ ప్రకటన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 4

1965 భారత్ పాకిస్తాన్ యుద్ధం సందర్భంగా పాకిస్తాన్ నుండి వచ్చిన భారతీయులకు నష్టపరిహారం చెల్లించే పథకాన్ని కేంద్ర ప్రభుత్వం పునః పరిశీలిస్తున్నట్లు వాణిజ్య మంత్రి శ్రీ డి. పి. చటోపాధ్యాయ నిన్న రాజ్యసభలో ఒక ప్రకటన చేశారు. వారి ఆస్తులను పాకిస్తాన్ ప్రభుత్వం స్వాధీనం చేసుకుంది.

ఈ కేసులలో పేదవర్గాలకు సమానమైన చెల్లింపుకు విలకల్పించే పథకాన్ని పరిశీలనలో వున్నట్లు ఆయన చెప్పారు.

1966 జూలై చివరి వరకు 2480 కేసులను పరిష్కరించి 1711 కేసులకు రు. 12,42,37,010 చెల్లించడం జరిగిందని ఆయన వెల్లడించారు.

పాకిస్తాన్ స్వాధీనం చేసుకున్న ఆస్తుల విలువ రు 4.9 కోట్లు వుంది. ప్రతి ఎర్పగా పాకిస్తాన్ జాతీయుల, కంపెనీల ఆస్తులను స్వాధీనం చేసుకునే స్థితికి కేంద్ర ప్రభుత్వము నెట్టబడింది వీటిపిలువ సు. 18.40 కోట్లు వుండగలదని అంచనా.

1971 లో భారత ప్రభుత్వము సమీకృత విధానంనుండి రు. 25 లక్షల గరిష్ట పరిమితికి లోబడి పరిశీలించిన కేసులకు సంబంధించిన ఆస్తి విలువలో 25 శాతాన్ని ఎక్స్‌గ్రేషియా రూపంలో కాక్కాలిక సహాయాన్ని చెల్లించే పథకాన్ని భారత ప్రభుత్వం ప్రకటించింది.

ఉత్పాదకశక్తిలో బిలాయ్ రికార్డ్

న్యూఢిల్లి సెప్టెంబరు 4

గత జూలై, ఆగస్టు నెలలలో బిలాయ్ ఉక్కు కర్మాగారం ఇంతకు మునుపెన్నడూ లేని విధంగా ఉత్పాదక శక్తి వినియోగం జరుపడ్వారా ఉత్పత్తిని పెంచి రికార్డు స్థాపించింది.

1975 76లో మొత్తంగా ఉత్పాదకశక్తి వినియోగం 94.1 శాతంకాగా గత జూలైలో ఈ వినియోగం 146.3 శాతం జరిగింది. పలితంగా అమ్మకానికి వినియోగించే ఉక్కు వుత్పత్తి 175 వేల టన్నులకు చేరుకొంది. ఆగస్టులో ఉత్పాదకశక్తిని 107 శాతాన్ని వినియోగించి ఈకర్మాగారంరికార్డును సృష్టించింది

1976లో ఉత్పత్తిని ప్రారంభించినప్పటినుండి ఈ ఏడాది మార్చి నాటికి ఈ కర్మాగారం 250 లక్షల టన్నుల ఉక్కు దిమ్మలను ఉత్పత్తి చేసింది.

ఉత్పత్తి పెంపుదలతో దాదాపు 40 లక్షల టన్నుల ఉక్కు దిమ్మలను ఉత్పత్తి చేయడానికాను ఈ కర్మాగారం ఉత్పాదకశక్తిని విస్తరించే ప్రయత్నాలు వనరుల లభ్యాన్ని బట్టి చురుకుగా కొనసాగుతున్నట్లు భారత్ ఉక్కు సంస్థ వర్గాలు వెల్లడించాయి.

బిలాయ్ ఉక్కు దిమ్మల ఉత్పాదకశక్తి 25 లక్షల టన్నులు కాగా 1975 76 లో వీటి ఉత్పత్తి 22 లక్షల టన్నులు జరిగింది 1976 77 కు సంబంధించిన మిగిలిన కాలంలో ఇదే రీతిలో కొనసాగినట్లయితే 26 లక్షల 20 వేల టన్నుల ఉక్కు దిమ్మలు 19 లక్షల 60 వేల టన్నుల విక్రయానికి వినియోగించే ఉక్కును ఉత్పత్తిచేసే అవకాశముంది.

బీహారులో లక్ష టన్నుల గోధుమ సేకరణ

పాట్నా, సెప్టెంబరు 3

బీహారులో మొదటిసారిగా ప్రస్తుత రాబీ సీజనులో లక్ష టన్నుల గోధుమ సేకరించడం జరిగిందని రాష్ట్ర ఆహారశాఖమంత్రి శ్రీరాం ఆశ్రయ ప్రసాద్ సింగ్ తెలియచేశారు.

ఈరోజు వరకు 100143 టన్నుల గోధుమ సేకరింపబడిందని అయన పత్రికా విలేకరులకు తెలిపారు.

భారత్ నుండి వినిమయ వస్తువుల దిగుమతికి పాక్ ట్రేడర్ల ఆసక్తి

న్యూఢిల్లి, సెప్టెంబరు 4

మోటారు విడిభాగాలు, రసాయనాలు, నూనెలు, యితర వినిమయ వస్తువులను భారతదేశం నుండి దిగుమతి చేసుకోవడం అనేక మంది పాక్ వాణిజ్యవేత్తలు ఆసక్తిని ప్రదర్శిస్తున్నారని పంజాబ్, హరియానా, ఢిల్లి వాణిజ్య మండలాల ప్రతినిధి తెలియచేశారు.

పాక్ వాణిజ్యవేత్తలు, భారతదేశంలోని విశిష్ట వాణిజ్య మండలాలకు, ప్రముఖ పారిశ్రామిక సంస్థలకు ఈ విషయంపై ఉత్తరాలు వ్రాసి పరిశీలించవలసిందిగా కోరారని చెప్పారు. కాన్వాస్, నూనెలు, తదితర వస్తువులను భారతదేశానికి ఎగుమతి చేయాలని కూడా వారు భావిస్తున్నారని అన్నారు.

రెండుదేశాల వాణిజ్యవేత్తలమధ్య కొన్ని రకాల పరస్పర రవాణా ఇప్పటికే జరిగిందని, అయితే ఇంకా చర్చలు కొనసాగుతున్నాయని చెప్పారు.

ఎయిర్ కండిషనర్లు, రిఫ్రిజిరేటర్లు విద్యుత్ బల్బులు, ట్యూబులు, పెట్రోకెమికల్స్, అల్యూమినియం, డ్రై బ్యాటరీలు, ఎలక్ట్రానిక్ పరికరాలు, తదితర వినిమయ వస్తువులకు సంబంధించి సహకారాన్ని వారు కోరుతున్నారని అన్నారు.

ఇటువంటి వస్తువుల దిగుమతికి అవకాశం కల్పిస్తూ పాక్ ప్రభుత్వం ఇటీవల వాణిజ్య విధానాన్ని సవరించింది ఈ వస్తువుల స్మగ్లింగ్‌ను నిరోధించేందుకు పాక్ ప్రభుత్వం యీ చర్యను తీసుకొన్నది.

కాబూల్‌కు భారత్ వాణిజ్య బృందం

న్యూఢిల్లి, సెప్టెంబరు 4

భారత్ అఫ్ఘనిస్తాన్ వాణిజ్యం వార్షిక సమీక్షకై వాణిజ్య శాఖ సహాయ కార్యదర్శి శ్రీ ఎ. ఎస్. వర్మ నాయకత్వాన ఆరుగురు సభ్యుల అధికార బృందం నేడు కాబూల్ వెళ్ళింది.

ఉత్తరభారతంలో పశ్చిమ భారతంలో రుజువయిన విజయాన్ని

ఆంధ్ర ప్రదేశ్‌కు
బాధా నివారిణి అదనపు శక్తిగలది
ఎక్కువ చురుకయినది
చాల సురక్షితమయినది
ప్లస్‌ప్రిన్

PLUSPRIN

చాల చురుగ్గా పనిచేస్తుంది!

నొప్పిని నివారించే మామూలు వాటిన్నా ప్లస్‌ప్రిన్ కలుపుంటే బాధ త్వరగా నివారణ అవుతుంది
ఎదురుంటే బాధను త్వరితగతిన్నా నుంచి మరియిన గట్టి మాత్రలు ప్లస్‌ప్రిన్‌లో మాత్రమే దొరుకుతాయి

పైగా
ప్లస్‌ప్రిన్ సురక్షితము,
దీనివలన మత్తుగాడుచుట, చెమట పట్టుట, రక్తస్రావంకాదు, అజీర్ణంకాదు చూసినట్లే రాదు. అలవాటుగామారదు.
ఎంతయినా
ప్లస్‌ప్రిన్ అనేది ఆస్ప్రిన్ కాదుగా

తలనొప్పి, వీపునొప్పి, శరీరపునొప్పులు, పంటిన కండరాలనొప్పి, జలుబు, జ్వరము నుంచి నివారణకు ఒక బిళ్ళచాలు సురక్షితంగా మంచి నివారణ
ప్లస్‌ప్రిన్ త్వర నివారణకు
'ప్లస్' శక్తిగలది

LM
లామెడికా వారి ఉత్పత్తి



తన నవ్వుల పువ్వులతో మనకు వినోదాన్ని విషాదాన్ని పంచగలిగిన నటుడు
మన "చలం"కు
చిన్నవారైన పెద్దలు చేయలేని సాహసం చేసి మనకు సరికొత్త దనంతో
స్వర్గం-నరకం అందించిన M.K.మాధవ్లయ్య, B.రామతారకం, P.భాస్కరరావులకు
ఈనాడు నటీనట బృందం కాకినాడ వారు జరుపుతున్న సత్కారం-
అనిర్వచనీయం, అభినందనీయం-
ఆ సంతోషంలో పాలు పంచుకొంటూన్న మా యూనిట్- అందించు

బి.రామతారకం సమర్పణ
లక్ష్మీఫిలిమ్ ఆర్ట్స్

విజయదశమికానుక



జగపతి రిలీజ్